జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | సోమవారం 16 మార్చి 2026 | సంపుటి: 19 | 01 | పేజీలు: 17 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , మాఘ మాసము , ఫల్గుణం, తిథి: ద్వాదశి - 20:45:45 వరకు నక్షత్రం: పునర్వసు - 09:35:50 వరకు కరణం: బవ - 09:38:55 వరకు, బాల: వ - 20:45:45 వరకు పక్షం: శుక్ల యోగం: సౌభాగ్య - 17:01:49 వరకు వారం

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


## ఎల్‌పీజీకి ప్రత్యామ్నాయంగా కిరోసిన్

**రేషన్ షాపుల్లో పంపిణీకి యోచన!**

ఇరాన్, అమెరికా – ఇజ్రాయెల్ యుద్ధం ప్రభావం భారత ఇంధన రంగంపై స్పష్టంగా కనిపిస్తోంది. వాణిజ్య ఎల్‌పీజీ సిలిండర్ల సప్లైలో సవాళ్లు ఎదురవుతున్నాయని స్వయంగా కేంద్ర

మిగతా1 2లో..

## నేటి నుంచి ఒంటిపూట బడులు

- ఏప్రిల్ 23 వరకు ఒంటిపూట బడులు
- అంగన్వాడీ కేంద్రాల్లోనూ అమలు
- తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం

తెలుగు రాష్ట్రాల్లో వేసవికాలం మొదలైపోయింది. ఎండలు ఇప్పటినుంచే దంచికొడుతున్నాయి. పగటిపూట ఉష్ణోగ్రతలు తారాస్థాయికి

మిగతా 2లో..

# ఈ నెల 22న రైతు భరోసా

తెలంగాణ రైతులకు ప్రభుత్వం మరో శుభవార్త అందించింది. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు భరోసా పథకం కింద తొలి విడత నిధులను ఈ నెల 22న విడుదల చేయాలని నిర్ణయించింది. సిద్దిపేట జిల్లా నర్మెట్టలో నిర్వహించే కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బటన్ నొక్కి రైతుల ఖాతాల్లో నిధులను జమ చేయనున్నారు. రైతు భరోసా నిధుల విడుదలపై ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఉన్నతాధికారులతో సీఎం సమీక్ష నిర్వహించారు. రైతులకు ఆర్థిక సహాయం త్వరగా అందేలా విడతల వారీగా నిధులు విడుదల చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.

- మొదటి విడత నిధుల విడుదల
- 70 లక్షల మంది రైతులకు లబ్ది
- రూ.3,590 కోట్లు నేరుగా ఖాతాల్లోకి..
- మూడు విడతల్లో నిధుల జమ
- ఏప్రిల్ నెలాఖరుకల్లా బదిలీ పూర్తి
- సిద్దిపేట జిల్లాలో సీఎం ప్రారంభం

తెలంగాణ రైతులకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త అందించింది. ఈ నెల 22వ తేదీ నుంచి రైతుల ఖాతాల్లో 'రైతు భరోసా' నిధులు విడుదల చేయాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిర్ణయించింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఈ నిధుల విడుదలపై చర్చించి కీలక నిర్ణయం తీసుకున్నారు. రైతు భరోసా పథకం అమలులో భాగంగా, మొదటి విడతగా మిగతా 12లో..






# పశ్చిమాసియాలో భీకర యుద్ధం

- పరస్పర దాడులతో ఉద్రిక్తత పరిస్థితులు
- చమురు క్షేత్రాలే లక్ష్యంగా దాడిప్రతిదాడులు
- ఇరాన్‌లోని ఇస్ఫహాన్‌పై అమెరికా దాడులు
- అణు కేంద్రం ఉన్న ఇస్ఫహాన్ నగరంపై దాడి
- నగరంలోని పలు ప్రాంతాల్లో భారీ పేలుళ్లు
- ఇరాన్ దాడులు మరింత ఉద్ధృతం
- ప్రిన్స్ సుల్తాన్ ఎయిర్ బేస్ పై దాడి
- ఏడు బాలిస్టిక్ క్షిపణుల ప్రయోగం
- అడ్డుకున్న సౌదీ రక్షణ వ్యవస్థలు
- ఇజ్రాయెల్ ఉత్తర ప్రాంతాలపై దాడి

అమెరికా, ఇజ్రాయిల్ సంయుక్తంగా కలిసి తమ దేశంపై దాడి చేస్తోన్న ఇరాన్ .. అమెరికా,ఇజ్రాయిల్ ను ఇరుకుపెడుతూ యుద్ధాన్ని సుదీర్ఘంగా కొనసాగేలా తన వ్యూహాలను పదును పెట్టింది. ముఖ్యంగా హర్మూజ్ జలసంధిని దిగ్బంధనం చేసి ప్రపంచ ఇంధన సరఫరాకు ఆటంకాలు కలిగిస్తోంది. మరోవైపు హర్మూజ్ లో నౌకలను అడ్డుకుంటే చమురు క్షేత్రాలపైనా దాడులు చేస్తామని అమెరికా స్పష్టం చేసింది. అమెరికా దాడులవల్ల ఖర్గ్‌లోని చమురు క్షేత్రాలకు ఎటువంటి నష్టం జరగలేదని ఇరాన్‌కు చెందిన అధికారులు వెల్లడించారు. ఇరాన్ చమురుకు ఆయువు పట్టైన ఖర్గ్ ద్వీపంలోని సైనిక స్థావరాలను లక్ష్యంగా చేసుకుని అమెరికా దాడులు చేసింది. ఇరాన్ ఓటమిని అంగీకరించకుంటే అక్కడి చమురు క్షేత్రాలపై దాడులు చేస్తామని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ హెచ్చరించారు. ఇటు హర్మూజ్ జల సంధిలో చమురు రవాణాకు మిగతా 2లో..



# ఈ ప్రభుత్వం మీది.. నేను మీ సోదరుడ్ని

- దేశాభివృద్ధికి అందరం కలిసి పనిచేద్దాం
- తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి సూచన
- ఎల్బీ స్టేడియంలో ఇఫ్తార్ వేడుకలు

ఈ ప్రభుత్వం మీది, నేను మీ సోదరుడ్ని అని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. రంజాన్ పవిత్ర మాసంలో హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో ఆదివారం నిర్వహించిన దావత్–ఎ–ఇఫ్తార్ కార్యక్రమంలో రేవంత్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు. తన ప్రసంగంలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. 'ఈ ప్రభుత్వం మీదే. నేను మీ అందరికీ సోదరుడిని. మనమందరం కలిసి తెలంగాణ రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్లడానికి ప్రయత్నిద్దాం. ఈ ప్రభుత్వానికి మీ ప్రార్థనలు చాలా అవసరం' అని అన్నారు. సీఎం మాటలు అక్కడున్న వారిలో భావోద్వేగాలను రేకెత్తించాయి. రేవంత్ మాటలకు చప్పట్లతో మొత్తం స్టేడియం మారుమోగింది. ప్రపంచ అశాంతి దేశంలో మత సామరస్యాన్ని మిగతా 12లో..

# రోహిత్ రెడ్డి ఫామ్‌హౌస్‌లో డ్రగ్స్ పార్టీ

- సమాచారంతో ఈగల్ టీం దాడులు
- పార్టీలో ఏలూరు ఎంపీ పుట్టా మహేష్
- మరో 10 మంది పార్టీకి హాజరు.. అరెస్టు
- డ్రగ్స్ టెస్టుల్లో పలువురికి పాజిటివ్
- ఈగల్ టీంపై కారు డ్రైవర్ కాల్పులు



తాండూరు మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నేత పైలెట్ రోహిత్ రెడ్డికి చెందిన మొయినాబాద్ అజీజ్‌నగర్‌లోని ఫాంహౌస్ మరోసారి వార్తల్లో నిలిచింది. శనివారం రాత్రి ఇక్కడ డ్రగ్స్ పార్టీ జరుగుతుందన్న సమాచారంతో తెలంగాణ పోలీసుల ఈగల్ టీం మెరుపు దాడులు నిర్వహించగా, తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుంది. ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ యాదవ్ సహా 10 మంది ఈ పార్టీకి హాజరయ్యారని, వారిని అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు. అయితే పోలీసుల రాకను గమనించిన పార్టీలోని వ్యక్తుల్లో ఒకరు వారిని భయపెట్టేందుకు తొలుత గాలిలోకి, అనంతరం పోలీసుల్ని లక్ష్యంగా చేసుకుని 3 రౌండ్లు (మొత్తం 4 రౌండ్లు) కాల్పులు జరిపినట్లు సమాచారం. ఈ కాల్పులకు వాడింది రోహిత్ రెడ్డి సోదరుడు రితేష్ రెడ్డికి చెందిన లైసెన్స్ గన్ అని పోలీసులు ప్రాథమికంగా భావిస్తున్నారు. మిగతా 2లో..

## కేటీఆర్ డ్రగ్స్ టెస్టులకు సిద్ధం కావాలి.!

**పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ డిమాండ్**

దీనిపై తెలంగాణ పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. తెలంగాణను కాంగ్రెస్ డ్రగ్స్ రహిత రాష్ట్రంగా మారుద్దామని చూస్తే బీఆర్ఎస్ మాత్రం డ్రగ్స్ కల్చర్ ను ప్రోత్సహిస్తుందన్నారు. అంతే కాకుండా కేటీఆర్ కూడా అవసరం ఉంటే డ్రగ్స్ టెస్టులకు రెడీగా ఉండాలన్నారు. అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో అన్ని పార్టీల ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు డ్రగ్స్ టెస్టులు చేసుకుని హౌస్ లోకి వెళ్దామని పిలుపునిచ్చారు. డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తెలంగాణను మారుస్తున్న తరుణంలో తమపోరాటంను నిర్వీర్యం చేయొద్దని పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ బీఆర్ఎస్ పార్టీ నేతల్ని ఏకీపారేశారు.

## మహేష్ గౌడ్ సూచన స్వీకరిస్తా..

- డ్రగ్స్ కేసులోకి లాగితే మాత్రం నోటీసులు
- టీపీసీసీ చీఫ్ వ్యాఖ్యలపై కేటీఆర్ ఆగ్రహం

హైదరాబాద్ శివార్లలోని మొయినాబాద్ అజీజ్‌నగర్ ఫామ్‌హౌస్‌లో జరిగిన డ్రగ్స్ పార్టీ రెండు తెలుగు రాష్ట్రాల్లో ఇప్పుడు రాజకీయ రంగు పులుముకుంది. ఈ కేసులో టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ తీవ్రంగా స్పందించారు. కేటీఆర్, ఆయన అనుచరులు డ్రగ్స్ తీసుకుంటున్నట్లు అనుమానాలు ఉన్నాయని, కేటీఆర్ డ్రగ్స్ పరీక్షలకు సిద్ధం కావాలని మిగతా 12లో..

## 5 రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలకు సర్వం సిద్ధం..

**తమిళనాడు, కేరళ, పశ్చిమ బెంగాల్, అసోం, పుదుచ్చేరిలో ఎన్నికలు**

దేశంలోని నాలుగు రాష్ట్రాలు, ఒక కేంద్ర పాలిత ప్రాంతానికి అసెంబ్లీ ఎన్నికల నగారా మోగింది. తమిళనాడు, కేరళ, పశ్చిమ బెంగాల్, అసోంతో పాటు కేంద్ర పాలిత ప్రాంతమైన పుదుచ్చేరి అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్‌ను కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీ) ఆదివారం విడుదల చేసింది. ఈ మేరకు కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ మీడియా సమావేశంలో వివరాలను

మిగతా 12లో..

## కొండెక్కిన చికెన్ ధర

**350 దాటిన స్కిన్‌లెస్ చికెన్ ధర గుడ్డు ధరలు భారీగా తగ్గుముఖం**

ఆంధ్ర ప్రదేశ్ పలు ప్రాంతాల్లో కిలో స్కిన్‌లెస్ చికెన్ ధర 315 రూపాయల నుంచి 320 రూపాయలుగా ఉంది. ఇవాళ ఆదివారం కావడంతో రేట్లు మరింత పెరిగే అవకాశముంది. మరోవైపు గుడ్డు ధరలు మాత్రం భారీగా తగ్గుముఖం పట్టాయి. మార్కెట్‌లో నెలకొన్న విభిన్న పరిస్థితులు, అంతర్జాతీయ పరిణామాలు పౌల్ట్రీ రంగంపై

మిగతా 12లో..

# నేటి నుంచి తెలంగాణ బడ్జెట్ సమావేశాలు

- ఈ నెలాఖరు వరకు కొనసాగనున్న అసెంబ్లీ!
- సమావేశాలు సజావుగా జరిగేందుకు ఏర్పాట్లు
- ఈ నెల 20న సభ ముందుకు వార్షిక పద్దు!
- ప్రవేశపెట్టనున్న ఆర్థిక శాఖ మంత్రి భట్టి
- విజన్-2047 లక్ష్యంగా బడ్జెట్ రూపకల్పన
- అవసరమైన శాఖలకే నిధుల కేటాయింపు!!



నేటి నుంచి రాష్ట్ర బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. నేడు ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా ప్రసంగించనున్నారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఇప్పటికే గవర్నర్ శివప్రతాప్ శుక్లాను కలిసి అసెంబ్లీ ఉభయసభల్లో ప్రసంగించేందుకు అవసరమైన సమాచారం అందించడం సహా సభలకు ఆహ్వానించారు. గవర్నర్ ప్రసంగం అనంతరం స్పీకర్, మండలి ఛైర్మన్ విడివిడిగా బీఏసీ సమావేశాలు నిర్వహిస్తారు. అందులో బడ్జెట్ సమావేశాలు ఎన్ని పని దినాలు నిర్వహించాలి? ఏ అంశాలు చర్చించాలన్న అంశంపై నిర్ణయం తీసుకోనున్నారు.

ఈ నెల 20న ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క రాష్ట్ర వార్షిక పద్దు ప్రవేశపెడతారు. విజన్–2047 లక్ష్యాలను దృష్టిలో ఉంచుకొని బడ్జెట్ ప్రవేశపెడతామని ఇప్పటికే భట్టి స్పష్టం చేశారు. రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న నేపథ్యంలోవాస్తవిక పద్దు ప్రవేశపెట్టే దిశగా ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తూ, వృథా వ్యయాన్ని తగ్గించేందుకు మిగతా 12లో..

# సంపాదకీయం

## ప్రపంచం నెత్తిన చమురు సంక్షోభం !

చమురు ధరలు దారుణంగా పెరిగే ప్రమాదం కనిపిస్తోంది. ఇరాన్‌పై యుద్ధం కారణంగా భారత్ సహా అనేక దేశాలు ఇంధన సమస్యలు ఎదుర్కోబోతున్నాయి. ఇప్పటికే గ్యాస్ ధరలు పెంచేశారు. సిలిండర్‌పై 80 రూపాయాలు పెరిగింది. ఇప్పుడున్న పరిస్థితుల్లో కేవలం గృహవినయోగ సిలిండర్లనే సరఫరా చేయాలని నిర్ణయించారు. కమర్షియల్ సిలిండర్లపై ఆంక్షలు విధించారు. కేవలం గృహావసరాలకే సరఫరా చేయాలని దేశాలు ఇచ్చారు. ఇకపోతే విదేశాల్లో సైతం కార్ల ఇంధన ధరలు పెరిగాయి. అమెరికాలోనూ గ్యాస్ ధరలతో అక్కడి వారు గగ్గోలు పెడుతున్నారు. ఇరాన్‌పై అమెరికా-ఇజ్రాయెల్ యుద్ధం కొనసాగుతున్నది. పది రోజులుగా వరుస దాడులు జరుగుతున్నాయి. ఇది ఇంకెంత కాలం సాగుతుందో చెప్పలేం. మర్మూజ్ జలసంధి మూసివేత కారణంగా చమురు నౌకలు కదిలే పరిస్థితి లేదు. అందుకే యుద్ధంతో భారత్ చమురు దిగుమతులకు ముప్పు ఏర్పడే ప్రమాదం కనిపిస్తున్నది. యూరప్‌లో చమురు ధరలు బ్యారెల్‌కు 20 డాలర్లు పెరిగి 80 డాలర్లకు చేరింది. హోర్మోజ్ జలసంధి కూడా మూతపడితే 100 డాలర్లకు కూడా చేరే ప్రమాదం పొంచి ఉన్నదని మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. సూయిజ్ కాలువ, ఎర్ర సముద్రం నౌకాయానా నికి తీవ్ర అంతరాయం కలుగుతున్నది. దీంతో ప్రపంచ వాణిజ్యంపై ప్రభావం పడుతున్నది. ఈ మార్గాల్లో భారత్ రోజుకు 26 లక్షల బ్యారెళ్ల చమురును దిగుమతి చేసుకుంటుంది. ఒకవేళ బ్యారెల్‌కు 10 డాలర్ల చొప్పున పెరిగితే, మొత్తం 15 బిలియన్ డాలర్ల అధిక వ్యయం అవుతుంది. పెట్రోలియం ఎగుమతి దేశాల సంస్థ ఒపెక్ ఉత్పత్తిని పెంచవచ్చు. కానీ దీర్ఘకాలిక యుద్ధంతో ప్రపంచ ఆర్థిక వ్యవస్థ మందగించే ప్రమాదం ఉన్నది. అంతేకాకుండా గల్ఫ్ దేశాలకు ఆర్థిక నష్టాలు, అమెరికా ప్రతిష్ఠకు విఘాతం కలిగే పరిస్థితులు నెలకొన్నాయి. యుద్ధ వాతావరణంతో అమెరికా, ఇజ్రాయెల్, ఇరాన్‌తోపాటు పశ్చిమాసియాలోని ఆర్థిక వ్యవస్థలు, ప్రజల రోజువారీ జీవితాలను సంక్షోభం లోకి నెట్టేలా కనిపిస్తున్నది. ట్రంప్ మూర్ఖపు నిర్ణయం కారణంగా ప్రపంచం మొత్తం ఆర్థిక చక్రబంధంలో ఇరుక్కోవాలసి వస్తోంది. చమురు సరఫరా మార్గాల్లో అంతరాయల వల్ల వాటి ధరలు విపరీతంగా పెరిగి, దీర్ఘకాలికంగా ప్రతికూల ప్రభావం పడుతుంది. చమురు ధరలు పెరగడంతో వాల్‌స్ట్రీట్ 800 పాయింట్లు పడిపోయింది. పెట్రోల్, ఆహారం సహా అన్నింటి ధరలు పెరిగే సూచనలు కనిపిస్తున్నాయి. ప్రస్తుత పరిస్థితులు చమురు కంపెనీలకు లాభాలు తెచ్చిపెట్టవచ్చు. కానీ ప్రజలకు ఇబ్బందులు తప్పవు. అమెరికాకు దేశీయంగా చమురు ఉత్పత్తి ఎక్కువగా ఉండటం కొంత ఉపశమనం కావొచ్చు. కానీ ఇరాన్ బలాన్ని పట్టించుకోకపోతే ఇది ఇరాక్ యుద్ధంలా పెద్ద తప్పుగా మారే ప్రమాదం ఉన్నదనే అభిప్రాయం కూడా వ్యక్తమవుతున్నది. ఈ యుద్ధంలో అణ్వాయుధాల వినియోగం జరిగినా, రష్యా, చైనా ప్రత్యక్షంగా యుద్ధంలోకి దిగినా అత్యంత ప్రమాదకర పరిస్థితి ఏర్పడుతుంది. ఈ యుద్ధం వల్ల జపాన్ వంటి ఆసియా దేశాలు అమెరికాపై నమ్మకం కోల్పోయి డాలర్‌కు దూరమయ్యే ప్రమాదం కూడా ఉంటుందనే అభిప్రాయాలు ఉన్నాయి. అమెరికా- ఇజ్రాయెల్ జరుపుతున్న దాడులను తిప్పి కొట్టేందుకు ఇరాన్ చేస్తున్న ప్రతిదాడుల కారణంగానే ఉద్రిక్తతలు ఇప్పట్లో తగ్గేలా లేవు. ఇరాన్ తలొగ్గేది లేదని, లొంగిపోయేది లేదని తేల్చి చెప్పింది. ఇరాన్‌ను ధ్వంసం చేసే వరకు ట్రంప్ నిద్రపోయేలా కనిపించడం లేదు. ఇప్పటికే టర్కీ నుంచి దుబాయి వరకు అమెరికాకు చెందిన సైనిక స్థావరాలు, పోర్టులు, చమురు శుద్ధి కేంద్రాలు, విమానాశ్రయాలు ఇలా 27 ప్రాంతాలపై ఇరాను విరుచుకుపడింది. ఇవన్నీ కూడా తక్కువ ఖర్చుతో కూడిన డ్రోన్‌ల ద్వారానే జరిపినట్టు తెలిసింది. రవాణా మార్గాలపై ఈ దాడులు తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. దుబాయి, సౌదీ అరేబియా కూడా తీవ్రమైన కష్టాల్లో కూరుకుపోయాయి. ఇరాన్ వినియోగిస్తున్న ఆధునిక ఆయుధాలను దుబాయి, సౌదీ అరేబియా బలహీనమైన రక్షణ వ్యవస్థలు దీటుగా ఎదుర్కోలేకపోతున్నాయి. పెద్ద కంపెనీలు కార్యకలాపాలు నిలిపివేశాయి. దుబాయిలోని 50 లక్షల మంది భారతీయులపైనా ప్రభావం పడుతున్నది. ప్రస్తుత యుద్ధం కారణంగా బ్రిటన్, ఫ్రాన్స్ కాలంలో రూపొందిం చిన పాత సరిహద్దులు కూడా మారిపోయే అవకాశం ఉన్నది. సంక్షోభంగా కారణంగా గల్ఫ్ రాజ్యాల్లో నిరుద్యోగం పెరిగితే ప్రజల్లో అసంతృప్తి వెల్లువెత్తుతుంది. అమెరికా సైన్యం వెనక్కి వెళ్లిపోవాలని ఇరాక్‌లో డిమాండ్‌లు వినిపిస్తున్నాయి. అమెరికా సైనిక స్థావరాలపై జరిగిన దాడుల పట్ల టర్కీ సంతోషం గానే ఉన్నదని కొందరు భావిస్తున్నారు. యుద్ధ వాతావరణంలో యూరప్ మాటలకే పరిమితమైందని విమర్శలు ఎదుర్కొంటున్నది. భారత్ చౌకైన రష్యా చమురుపై ఆధారపడుతున్నది. చైనా తన వాణిజ్య మార్గాలను, నౌకాశ్రయాలను రక్షించుకునేందుకు ప్రయత్నిస్తున్నది. దాడుల కారణంగా ఇరాన్ ప్రజలు తమ అత్యున్నత నాయకుడిని కోల్పోయారు. ఇరాన్ సైనిక కేంద్రాలపై అమెరికా 1,700 దాడులు చేసింది. ఇరాన్ వ్యూహాత్మకంగా ప్రతిస్పందిస్తున్నది. పర్షియన్ నాగరికతకు చెందిన దీర్ఘ చరిత్ర కారణంగా ప్రజలు ఐక్యంగా నిలుస్తున్నారని విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తంచేస్తున్నారు. ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలను దృష్టిలో పెట్టుకొని ఆ దేశంలో పెద్దగా కల్లోలం కనిపించడంలేదు. రష్యా, చైనా మద్దతుతో యుద్ధం నిలువగలిగితే ప్రపంచానికి అది విజయం అవుతుంది.

## ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు గుడ్ న్యూస్

ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు తెలంగాణ ప్రభుత్వం శుభవార్త అందించింది. ఇళ్లు మంజూరై నిర్మించుకుంటున్న లబ్దిదారులకు తాజాగా నిధులు విడుదల చేస్తూ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు పెండింగ్ బిల్లులను చెల్లించింది. వీటిని నేరుగా లబ్ధిదారుల అకౌంట్లో జమ చేసింది. ఈ దశలో మొత్తం 2,764 మంది లబ్ధిదారులకు రూ.28.50 కోట్లు మంజూరు చేసింది. 99 రోజుల కార్యక్రమాన్ని ఇటీవల తెలంగాణ ప్రభుత్వం ప్రారంభించింది. ఈ కార్యక్రమం ప్రారంభించిన వారం రోజుల్లో లబ్ధిదారులకు నిధులు విడుదల చేసింది. లబ్ధిదారులకు సకాలంలో బిల్లులు చెల్లించినట్లు హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ గౌతం ప్రకటించారు. అకౌంట్లలోకి డబ్బులు విడుదల కావడంతో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు ఫుల్ ఖుషీ అవుతున్నారు. పెండింగ్ బిల్లులపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టింది. వాటిని ఎప్పటికప్పుడు క్లియర్ చేసేందుకు చర్యలు చేపడుతోంది. దీని వల్ల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు వేగవంతం అవుతాయని భావిస్తోంది. సాంకేతిక సమస్యల వల్ల డబ్బులు జమ కాని లబ్ధిదారులకు కూడా అందించేందకు ప్రయత్నాలు చేస్తోంది. ఇందుకోసం ప్రత్యేక డ్రైవ్ చేపడుతోంది. గత వారం రోజుల్లో ఎల్-3 జాబితాలో ఉన్న 1200 మందికి రూ.12.06 కోట్లు విడుదల చేశారు. ఇక బ్యాంక్ వద్ద పెండింగ్‌లో ఉన్న 653 మందికి కూడా రూ.7 కోట్లు విడుదల చేశారు. ఇక అభ్యంతరాల తర్వాత పెండింగ్‌లో పడ్డ 911 మంది లబ్ధిదారులకు కూడా రూ.9.40 కోట్లు విడుదల చేస్తూ నిర్ణయం తీసుకుంది. తొలి విడతలో 4 లక్షల ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేశారు. ఇక రెండో విడత జాబితాను త్వరలో ప్రభుత్వం విడుదల చేసింది. ఏప్రిల్‌లో రెండో విడత జాబితా కింద మరికొంతమందిని ఇళ్లను మంజూరు చేయనున్నట్లు ఇటీవల ప్రభుత్వం ప్రకటించింది. కాగా ఈ పథకం కింద స్థలం ఉంది ఇల్లు నిర్మించుకోవాలనుకునేవారికి ప్రభుత్వం రూ.5 లక్షల ఆర్థిక సాయం అందిస్తోంది. నాలుగు విడతలుగా లబ్ధిదారుల అకౌంట్లలో వీటిని జమ చేస్తోంది. కాగా తొలి విడత జాబితాలో నియోజకవర్గానికి 3500 ఇళ్ల చొప్పున మంజూరు చేశారు.

# పశ్చిమాసియాలో భీకర యుద్ధం



మొదటిపేజీ తరువాయి..

ఇరాన్ మరిన్ని అడ్డంకులు సృష్టిస్తోంది. దీనిని అడ్డుకోవడానికి పలు దేశాలు యుద్ధ నౌకలను పంపనున్నాయని ట్రంప్ తెలిపారు. అదే జరిగితే ఆయా దేశాల్లోకి చొరబడతామని ఇరాన్ హెచ్చరించింది. మరోవైపు అమెరికా దాడులు చేయడానికి ఉపయోగించు కుంటున్న యూఏఈ నగరాలపై దాడులు చేస్తామని ఇరాన్ పేర్కొంది. భారత్ చమురు క్షేత్రాలను లక్ష్యంగా చేసుకుంటే గల్ఫ్‌లోని చమురు కేంద్రాలపై దాడులు చేస్తామని ఇరాన్ సంయుక్త మిలిటరీ కమాండ్ హెచ్చరించింది. ఆ దేశాల చమురు, ఆర్థిక, ఇంధన మౌలిక వసతులను లక్ష్యంగా చేసుకుంటామని స్పష్టం చేసింది. యూఏఈలోని పోర్టులు, డాక్‌యార్డులు, రహస్య కేంద్రాల నుంచి ఖర్గ్ ద్వీపంపై అమెరికా దాడులు చేసిందని, తాము యూఏఈలోని నగరాలను లక్ష్యంగా చేసుకుని దాడులు చేస్తామని హెచ్చరించింది. ఇరాన్‌లోని మౌలిక వసతులను లక్ష్యంగా చేసుకుని 24 గంటల్లో ఇజ్రాయెల్ 200 దాడులు చేసింది. ఇందులో క్షిపణి ప్రయోగ కేంద్రాలు, రక్షణ వ్యవస్థలు, ఆయుధ ఉత్పత్తి కేంద్రాలున్నాయి. ఇజ్రాయెల్, గల్ఫ్ దేశాలపై శనివారం ఇరాన్ క్షిపణులు, డ్రోన్ల దాడులను కొనసాగించింది. హర్మూజ్ జల సంధిని మరింతగా మూసివేసింది. ఇరాక్‌లోని బాగ్దాద్‌లో ఉన్న అమెరికా ఎంబసీపై క్షిపణి దాడి జరిగింది. హెలిప్యాడ్ ధ్వంసమైంది. ఆ ప్రాంతమంతా దట్టమైన పొగ అలముకుంది. ఇది ప్రపంచంలోనే అతి పెద్ద అమెరికా ఎంబసీల్లో ఒకటి. దీనిపై ఇరాన్ అనుకూల మిలిటెంట్లు పదే పదే దాడులు చేస్తున్నారు.

మరోవైపు ఇరాన్ , ఇజ్రాయెల్ మధ్య ఘర్షణలు అమెరికా ప్రత్యక్ష జోక్యంతో పూర్తి స్థాయి యుద్ధంగా మారాయి. గత 24 గంటల్లో ఇరాన్ తన క్షిపణులు, డ్రోన్లతో ఇజ్రాయెల్ లక్ష్యాలపై విరుచుకుపడింది. అదే సమయంలో గల్ఫ్ లోని ఇతర దేశాలనూ టారట్గట చేస్తోంది. అమెరికా-ఇజ్రాయెల్ దళాలు ఇరాన్ లోని కీలక సైనిక స్థావరాలపై దాడులు చేశాయి. యుద్ధం కేవలం ఇరాన్-ఇజ్రాయెల్ సరిహద్దులకే పరిమితం కాకుండా పొరుగు దేశాలకు కూడా పాకింది. సౌదీ అరేబియాలోని ప్రిన్స్ సుల్తాన్ ఎయిర్ బేస్ వైపు ఇరాన్ ప్రయోగించిన ఏడు బాలిస్టిక్ క్షిపణులను సౌదీ రక్షణ వ్యవస్థలు అడ్డుకున్నాయి. అలాగే, దుబాయ్ ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ ,దోహాలో కూడా భారీ పేలుళ్లు సంభవించినట్లు సమాచారం. ఇరాన్ మద్దతు ఉన్న హిజ్బుల్లా గ్రూప్ లెబనాన్ నుంచి ఇజ్రాయెల్ ఉత్తర ప్రాంతాలపై డ్రోన్ దాడులు చేస్తోంది. యుద్ధం కారణంగా గల్ఫ్ దేశాల మీదుగా విమాన ప్రయాణాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. దుబాయ్, ఖతార్, టెహ్రాన్ విమానాశ్రయాల నుంచి నడిచే అనేక అంతర్జాతీయ విమానాలు రద్దు చేశాయి. వ్యూహాత్మకంగా కీలకమైన హోర్ముజ్ జలసంధిని ఇరాన్ మూసివేయడంతో ప్రపంచ చమురు సరఫరాకు ఆటంకం కలిగింది. అయితే, భారత్‌తో ఉన్న సంబంధాల దృష్ట్యా కొన్ని భారతీయ నౌకలకు మాత్రం ఈ జలసంధి గుండా వెళ్లేందుకు ఇరాన్ అనుమతి నిచ్చినట్లు తెలుస్తోంది. ఇరాన్ మాజీ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ మరణం తర్వాత, ఆయన కుమారుడు మొజ్తబా ఖమేనీ ఇరాన్ కొత్త సుప్రీం లీడర్‌గా బాధ్యతలు చేపట్టారు. అయితే ఆయన కోమాలో ఉన్నారని అమెరికా, ఇజ్రాయెల్ చెబుతున్నాయి. కానీ ఇరాన్ ఎలాంటి ప్రకటన లు చేయలేదు. ఆయన పేరుతో ఇరాన్ మీడియా ప్రకటన ఇచ్చింది. ఆ ప్రకటనలో తండ్రి ఆశయాలకు అనుగుణంగా అమెరికా ప్రభావాన్ని మధ్యప్రాచ్యం నుంచి తరిమికొట్టడమే తమ లక్ష్యమని ఆయన ప్రకటించారు. ఇరాన్ రక్షణ మంత్రిత్వ శాఖ కూడా స్పందిస్తూ, రాబోయే రోజుల్లో మరింత ఖచ్చితత్వంతో కూడిన, విధ్వంసకర బాలిస్టిక్ క్షిపణులను ప్రయోగిస్తామని హెచ్చరించింది.

# రోహిత్ రెడ్డి ఫామ్‌హౌస్‌లో డ్రగ్స్ పార్టీ



మొదటిపేజీ తరువాయి..

ఈగల్ టీంపై కాల్పులతో పరిస్థితి అదుపు తప్పడంతో స్పెషల్ ఆపరేషన్ టీమ్ (ఎస్ఓటీ) రంగంలోకి దిగి ఫామ్‌హౌస్‌ను చుట్టుముట్టింది. ఈ సోదాల్లో 2 గ్రాముల కోకైన్, ఇతర మత్తు పదార్థాలతో పాటు రివాల్వర్, ఖరీదైన లిక్కర్ బాటిళ్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఆ సమయంలో ఫామ్‌హౌస్‌లో ఏపీకి చెందిన ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ యాదవ్, రాజస్థాన్‌కు చెందిన ఒక మాజీ ఎమ్మెల్యే సహా మొత్తం 10 మంది ఉన్నట్లు సమాచారం. అదుపులోకి తీసుకున్న వారిలో ఒక మహిళ కూడా ఉన్నట్లు తెలుస్తోంది. వీరంతా మూడు రాష్ట్రాలకు చెందిన కీలక



రాజకీయ, వ్యాపార ప్రముఖులు కావడంతో ఈ కేసు రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోంది. చేవెళ్ల డీసీపీ యోగేష్ గౌతమ్ మీడియాతో మాట్లాడుతూ.. శనివారం రాత్రి 9 గంటలకు అజీజ్ నగర్ ఫాంహౌస్‌లో డ్రగ్స్ పార్టీ జరుగుతుందని సమాచారం వచ్చింది. ఈగల్ టీం, స్థానికులు పోలీసులు వెళ్లి రైడ్ చేశారు. పోలీసులపై ఫాంహౌస్ లో ఉన్నఢిల్లీకి చెందిన వ్యాపారి నమీద్ మిశ్రా కాల్పులు జరిపాడు. ఆ గన్ రితేష్ రెడ్డిది. మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డితో పాటు ఏపీలోని ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ యాదవ్, నమీద్ మిశ్రా, శ్రవణ్ కుమార్, విజయ్ కృష్ణ, రితేష్ రెడ్డి, అర్జున్ రెడ్డి, కాసిక్ రవి, ఓ మహిళ మొత్తం 10 మంది ఉన్నారు. పోలీసులు అదుపులోకి తీసుకున్న వారందరికీ తక్షణమే డ్రగ్ పరీక్షలు నిర్వహించారు. ఈ పరీక్షా ఫలితాల్లో కొందరికి కొకైన్ తీసుకున్నట్లు పాజిటివ్ రిపోర్ట్ వచ్చినట్లు సమాచారం. అయితే, ఎంపీకి మాత్రం డ్రగ్స్ పరీక్షలో నెగిటివ్ వచ్చినట్లు పోలీసులు వెల్లడించారు. డ్రగ్స్ టెస్ట్ చేయగా రోహిత్ రెడ్డితో పాటు నమీద్ మిశ్రా, అర్జున్ రెడ్డి, కాసిక్ రవి, రితేష్ రెడ్డిలకు పాజిటివ్ వచ్చింది. నిర్ధారణ కోసం బ్లడ్ శాంపిల్స్ ను ఎఫ్ఎస్ఎల్‌కు, హాస్పిటల్‌కు పంపించాం.' అని తెలిపారు. పోలీసులపై కాల్పులు జరిపినందుకు గాను ఢిల్లీకి చెందిన వ్యాపారి నమిత్ శర్మపై ఆర్మ్స్ యాక్ట్ కింద కేసులు నమోదు చేశారు. ఈ డ్రగ్స్ ఎక్కడి నుండి సరఫరా అయ్యాయి? దీని వెనుక ఉన్న నెట్‌వర్క్ ఏమిటి అనే కోణంలో పోలీసులు విచారణను ముమ్మరం చేశారు. వీకెండ్ వచ్చిందంటే చాలు ఫాం హౌస్‌లలో పార్టీలు చేసుకుంటున్నారు. ముఖ్యంగా హైదరాబాద్ చుట్టుపక్కల ఉన్న ఫాంహౌస్‌లలో పార్టీ కల్చర్ బాగా పెరిగింది. కొందరు సెలబ్రిటీలు, నేతలు ఏకంగా డ్రగ్స్ పార్టీలు నిర్వహించి వివాదాల్లో చిక్కుకుంటున్న ఘటనలు చూస్తూనే ఉన్నాం. అయితే వీటిలో పర్మిషన్ ఉన్న లిక్కర్ పార్టీలా, లేక అక్కడ డ్రగ్స్ పార్టీలు జరుగుతున్నాయా అని స్పెషల్ టీమ్స్ ఎప్పుడూ ఫోకస్ చేస్తుంటాయి. ఇదివరకే పలువురు నేతలు, సెలబ్రిటీల బర్త్ డే పార్టీల్లో పర్మిషన్ లేకుండా లిక్కర్ తో పాటు డ్రగ్స్ పార్టీలు నిర్వహించి కేసుల్లో ఇరుక్కున్నవారు ఉన్నారు. ఈ క్రమంలో మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డికి చెందిన ఫాంహౌస్‌లో పలువురు ప్రజా ప్రతినిధులు, వ్యాపారవేత్తలతో డ్రగ్స్ పార్టీ నిర్వహించారని సమాచారం అందుకున్న ఈగల్ టీం ఆకస్మిక తనిఖీలకు వెళ్లగా వారిపై కాల్పులు జరపడం సంచలనంగా మారింది.

## ఎల్‌పీజీకి ప్రత్యామ్నాయంగా కిరోసిన్

మొదటిపేజీ తరువాయి..

ప్రభుత్వమే ఒప్పుకుంటోంది. ఇక ఇళ్లకు సప్లై అయ్యే ఎల్‌పీజీ వంటగ్యాస్ ధర పెరిగింది. ఈ సిలిండర్ల డెలివరీలో జాప్యం జరుగుతోందని ప్రజలు అంటున్నారు. పశ్చిమాసియా యుద్ధం ఇప్పటికిప్పుడు ముగిసే పరిస్థితి కనిపించడం లేదు. ఈ నేపథ్యంలో కేంద్ర సర్కారు ఎల్‌పీజీకి ప్రత్యామ్నాయంగా మళ్లీ కిరోసిన్‌ను రంగంలోకి దించుతోంది. కిరోసిన్‌పై ఇచ్చే సబ్సిడీని 2021 ఏప్రిల్ 1 నుంచి పూర్తిగా ఎత్తివేసిన కేంద్రం, ప్రస్తుత ఇంధన సంక్షోభాన్ని ఎదుర్కొనేందుకు యూటర్న్ తీసుకుంది. రాష్ట్రాలకు రెగ్యులర్‌గా ఇచ్చే 1 లక్ష కిలోలీటర్లకు అదనంగా మరో



40వేల కిలోలీటర్ల కిరోసిన్‌ను కేటాయిస్తున్నట్లు శనివారం కేంద్ర చమురుశాఖ వెల్లడించింది. రాష్ట్రాలకు కిరోసిన్ కోటాను పెంచడం దాదాపు 8 ఏళ్ల తర్వాత ఇదే తొలిసారి. రిటైల్ దుకాణాలు, రేషన్ షాపుల ద్వారా కిరోసిన్ పంపిణీకి యోచిస్తున్నట్లు తెలుస్తోంది. గతంలో మనదేశంలోని రేషన్ షాపులలో కిరోసిన్‌ను రాయితీ ధరపై విక్రయించేవారు. అప్పట్లో ఇది ఇంటింటి ఇంధనంగా ఉండేది. ఆనాడు రాష్ట్రాలకు సప్లై చేసే కిరోసిన్‌పై కేంద్ర ప్రభుత్వం భారీ రాయతీలను ఇచ్చేది. ఈక్రమంలో 2012లో దేశ రాజధాని ఢిల్లీని కిరోసిన్ రహితంగా మార్చే లక్ష్యంతో 'ఢిల్లీ: ఏ కిరోసిన్ ఫ్రీ సిటీ స్కీమ్'ను ప్రారంభించారు. 2014 జూన్ 17 నాటికి భారతదేశంలోనే మొదటి కిరోసిన్ రహిత నగరంగా ఢిల్లీ మారింది. 2016 ఏప్రిల్ నాటికి ఈ లిస్టులోకి చండీగఢ్ చేరింది. 2017 ఏప్రిల్ 1 నాటికి దేశంలోనే మొదటి కిరోసిన్ రహిత రాష్ట్రంగా హరియాణా అవతరించింది. ఈ నేపథ్యంలో కేంద్రంలోని మోదీ సర్కారు దేశంలో ఎల్‌పీజీ వినియోగాన్ని ప్రోత్సహించేందుకు 2016 మేలో ప్రధానమంత్రి ఉజ్వల యోజన స్కీంకు శ్రీకారం చుట్టింది. దీని ద్వారా 2023-24 నాటికి దేశంలోని 13 రాష్ట్రాలు కిరోసిన్ రహితంగా మారాయి. మరోవైపు 2016 నుంచి ప్రతి 15 రోజులకు ఒకసారి కిరోసిన్ ధరను కేంద్ర సర్కారు స్వల్పంగా (లీటరుకు 25 పైసలు) పెంచుతూ వచ్చింది. దీంతోపాటు కిరోసిన్‌పై రాష్ట్రాలకు ఇచ్చే రాయితీని 2020 ఫిబ్రవరి నాటికి దాదాపు సున్నాకు చేర్చింది. 2021 ఏప్రిల్ 1 నుంచి కిరోసిన్‌పై ఇచ్చే సబ్సిడీని పూర్తిగా ఎత్తివేసింది. హైదరాబాద్ వంటి మెట్రో నగరాల్లో 2017 జూన్ 1 నుంచే కిరోసిన్ సరఫరాను ఆపేశారు. ఎల్‌పీజీ గ్యాస్ కొరత నేపథ్యంలో మళ్లీ పాత రోజులు రాబోతున్నాయి. రేషన్ షాపుల ద్వారా కిరోసిన్‌ను పంపిణీ చేసేందుకు కేంద్ర సర్కారు రంగం సిద్ధం చేస్తోంది. రేషన్ కార్డుదారులకు నెలకు సుమారు అర లీటర్ నుంచి ఒక లీటర్ వరకు కిరోసిన్ ఇచ్చే అవకాశం ఉందనే అంచనాలు వెలువడుతున్నాయి. ఇది అత్యవసర సమయాల్లో వాడుకోవడానికే సరిపోతుంది. ప్రస్తుతం చాలామంది ఇళ్లలో కిరోసిస్ స్టవ్‌లే లేవు. అలాంటప్పుడు కిరోసిన్‌ను ఎందుకు తీసుకుంటారు? అంటే, ఒకవేళ వంటగ్యాస్ సప్లైలో జాప్యం జరిగితే వినియోగించడానికి! రేషన్ షాపుల ద్వారా కిరోసిన్‌ను పంపిణీ చేయబోయేది, ప్రజల అత్యవసర ఇంధన అవసరాలను తీర్చేందుకు మాత్రమే. కేవలం కొన్నివారాల కోసం కొత్త కిరోసిన్ స్టవ్‌ను కొనడం అనేది పేద, దిగువ మధ్యతరగతి వర్గాల ప్రజలకు ఆర్థిక భారంగా మారుతుంది. ప్రస్తుత పరిస్థితిని అదునుగా చేసుకొని మార్కెట్‌లో ఆ స్టవ్‌లను అధిక ధరలకు విక్రయించే ప్రయత్నాలు జరగొచ్చు. ఒకవేళ ఇంట్లో పాత స్టవ్ ఉంటే, తాత్కాలికంగా దాన్నే రిపేర్ చేయించుకొని వాడుకోవడం బెటర్.

## నేటి నుంచి ఒంటిపూట బడులు

మొదటిపేజీ తరువాయి..

చేరుకుంటున్నాయి. ఒకవైపు ఎండ తీవ్రత.. మరోవైపు ఉక్కబోతతో ప్రజలు అల్లాడిపోతున్నారు. ఎండ ప్రభావం క్రమంలో తెలుగు రాష్ట్రాల్లోని స్కూళ్లకు ఒంటి పూట బడులను నిర్వహిస్తున్నారు. మార్చి 16వ తేదీ నుంచి ప్రభుత్వ, ప్రైవేట్ స్కూళ్లల్లో ఒంటిపూట బడులు మొదలవ్వగా.. తెలంగాణ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. అంగన్వాడీ కేంద్రాల్లో కూడా ఒంటిపూట విధానం అమలు చేయాలని నిర్ణయించింది. ఎండల కారణంగా చిన్నారుల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని ఈ నిర్ణయం తీసుకుంది. నేటి నుంచి అంగన్వాడీ కేంద్రాల్లో కూడా ఒంటిపూట విధానం అమలు చేయనున్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో ఏప్రిల్ 23వ తేదీ వరకు ఒంటిపూట బడులు నిర్వహించాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు అంగన్వాడీ కేంద్రాలు ఉంటాయి. ఏప్రిల్ 23 తర్వాతే సమ్మర్ హాలీడేస్ ప్రకటించనున్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో ఇప్పటివరకు ఒంటిపూట, వేసవి సెలవుల విధానం అమల్లో లేదు. తొలిసారిగా తెలంగాణ ప్రభుత్వం ఈ విధానం ప్రవేశపెట్టింది. అయితే వేసవి సెలవులు ప్రకటించినా.. చిన్నారులు, గర్భిణులు అందించే పౌష్టికాహారం విషయంలో ఎలాంటి మార్పుల ఉండవు. వాటి సరఫరా నిరంతరం కొనసాగుతూనే ఉంటుందని ప్రభుత్వం స్పష్టం



చేసింది. టేక్ హోం రేషన్ విధానంలో ఆహారం సరఫరా కొనసాగుతోందని స్పష్టం చేసింది. ఇక తెలంగాణలోని 5 వేలకుపైగా అంగన్వాడీలను సక్షమ్ అంగన్వాడీలుగా అప్‌గ్రేడ్ చేయాలని కేంద్ర ప్రభుత్వం ఇటీవల నిర్ణయించింది. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఇటీవల ఈ విషయాన్ని వెల్లడించారు. ఇందుకోసం రూ.30 కోట్లను ఇప్పటికే కేంద్రం ప్రకటించింది. ఈ సక్షమ్ అంగన్వాడీ కేంద్రాల్లో మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పిస్తారు. వాటర్ ఫిల్టర్, ఎల్ఈడీ స్క్రీన్‌లు, పోషక భవనాలు, బల్య దశ విద్యాసామాగ్రి వంటివి అందుబాటులో ఉంటాయి. కేంద్రం మహిళా శిశు అభివృద్ధి మంత్రిత్వశాఖ మిషన్ సక్షమ్ అంగన్వాడీ, పోషణ్ 2.0 పథకాలను అమలు చేస్తోంది. ఇందులో భాగంగా దేశవ్యాప్తంగా ప్రభుత్వ భవనాల్లో ఉన్న రెండు లక్షల అంగన్వాడీ కేంద్రాలను అప్‌గ్రేడ్ చేస్తోంది. అటు ఏపీలో అంగన్వాడీ కేంద్రాలకు ఒంటిపూట విధానం ఇంకా ప్రకటించలేదు. ఏపీలో కూడా మార్చి 16వ తేదీ నుంచి ప్రభుత్వ, ప్రైవేట్ స్కూళ్లకు ఒంటిపూట బడులు ప్రభుత్వం ప్రకటించింది. దీంతో నేటి నుంచి మధ్యాహ్నం వరకే స్కూళ్లు ఉండనున్నాయి. ఆ తర్వాత వేసవి సెలవులు త్వరలో ప్రకటించనున్నారని తెలుస్తోంది.

## బాధిత కుటుంబాన్ని నిత్యవసర వస్తువులతో ఆదుకున్న 12వార్డు కాంగ్రెస్ నాయకులు లావుడ్యా లాలూ నాయక్

**- ఎమ్మెల్యే వ్యక్తిగత సహాయం - 5 వేలు నగదు అందజేత**



**ఖానాపూర్ మార్చి 15 (ప్రజా జ్యోతి) :** ఖానాపూర్ పట్టణంలోని సుభాష్‌నగర్ కాలనికి చెందిన ఆకుల ఉమ నివాసంలో ఇటీవల విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా అగ్ని ప్రమాదం సంభవించి ఇంట్లో ఉన్న సామాగ్రి పూర్తిగా దగ్ధమైంది. ఆకుల ఉమ కు ఇటీవల ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడంతో కొత్త ఇంటి నిర్మాణ పనులు జరుగుతున్న నేపథ్యంలో పక్కనే ఉన్న పెంకుటింట్లో తాత్కాలికంగా నివాసం ఉంటున్నారు. ఈ విషయాన్ని తెలుసుకున్న ఎమ్మెల్యే బొజ్జు పటేల్ అదే రోజు ఆకుల ఉమ కుటుంబానికి తక్షణ సహాయం కోసం 5వెల రూపాయల నగదు అందించారు. ఆదివారం 12వ వార్డు కాంగ్రెస్ పార్టీ నాయకులు లావుడ్యా లాలూ నాయక్ వెంటనే స్పందించి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం వారికి బియ్యం, దుప్పట్లు ఇతర నిత్యావసర వస్తువులను అందజేసి ఆర్థికంగా నైతికంగా అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి, 12వ వార్డు ఇందిరమ్మ కమిటీ అధ్యక్షులు షబ్బీర్ పాషా, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు అల్లేపు రవి, శ్రీకాంత్, దాసరి నర్సయ్య, కాలనీ వాసులు సాయి కుమార్, దారంగుల శేఖర్, రైస్ ఖాన్ మునవర్ తదితరులు పాల్గొన్నారు.

## మల్టీ వర్కర్లను సన్మానించిన సర్పంచులు





**నేరడిగొండ మార్చి 15 (ప్రజా జ్యోతి) :** నేరడిగొండ మండలం లోని వడూర్, లకంపూర్ గ్రామాల్లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక, 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఆదివారం ఎంపి డబ్ల్యూ మల్టీ వర్కర్లను వడూర్ సర్పంచ్ ఆడెపు శ్రీకాంత్, లకంపూర్ సర్పంచ్ సెడమకి సుజాత గంగాధర్, మల్టీ వర్కర్లు గ్రామాల్లో చేస్తున్నటువంటి సేవలను గుర్తించి శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచులు మాట్లాడుతూ మల్టీ వర్కర్లు గ్రామాల్లో చేస్తున్నటువంటి సేవలను గుర్తు చేస్తూ గ్రామంలో గల పాఠశాలల్లో అంగన్వాడి సెంటర్లలో గ్రామ వీధుల్లో ఉన్నటువంటి చెత్తను తొలగిస్తూ,డ్రైనేజీల పూడికలను తీయడం వల్ల కలిగే ప్రయోజనాలను గుర్తు చేస్తూ మల్టీ వర్కర్ల సేవ చాలా గొప్పదని అభినందించారు.ఇందులో వడూర్ ఉప సర్పంచ్ ఎరడ్ల మమత, పంచాయతీ సెక్రటరీ సద్దాం వార్డు సభ్యులు ఉషన్న,సురేష్, నాయకులు చంద్రశేఖర్, రాములు ప్రశాంత్ లింగన్న, లకంపూర్ అంగన్వాడి మాడవి గోదావరి గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

## పెళ్లి వేడుకలో బోథ్ ఎమ్మెల్యే - అనిల్ జాదవ్





**నేరడిగొండ మార్చి 15(ప్రజాజ్యోతి):** నేరడిగొండ మండలంలోని దర్భ గ్రామానికి చెందిన బదుకు అశోక్ వివాహానికి హాజరై నూతన వదు వరులని ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ వీరితో పాటు మండల నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు ఉన్నారు.

## లాలీపాప్ స్టిక్ మింగిన చిన్నారి





**మంచిర్యాలరూరల్ మార్చి 15 (ప్రజాజ్యోతి) :** మంచిర్యాల జిల్లాలోని లక్షెట్టిపేట మండలం వెంకట్రావుపేట గ్రామానికి చెందిన మూడు సంవత్సరాల బాలుడు శివాన్స్ లాలీపాప్ తింటూ ఉండగా పొరపాటున లాలీ పాప్‌తో పాటు దానికి ఉన్న ప్లాస్టిక్ స్టిక్‌ను కూడా మింగేశాడు. దీంతో బాలుడు అస్వస్థతకు గురయ్యాడు. విషయం గమనించిన తల్లిదండ్రులు వెంటనే మంచిర్యాల పట్టణంలోని కాకతీయ గ్యాస్ట్రో అండ్ లివర్ హాస్పిటల్‌కు బాలుడిని తరలించారు. ఆసుపత్రి వైద్యుడు డా.నవీన్ ఆడెపు తక్షణమే స్పందించి ఎండోస్కోపీ ప్రక్రియ ద్వారా 'రాక్ టూత్' పరికరాన్ని ఉపయోగించి బాలుడి కడుపులో ఉన్న లాలీపాప్ స్టిక్‌ను సురక్షితంగా బయటికి తీశారు.అనంతరం బాలుడిని కొంతసేపు అబ్జర్వేషన్‌లో ఉంచి,పూర్తిగా కోలుకున్న తర్వాత డిశ్చార్జ్ చేసి ఇంటికి పంపించారు.బాలుడు క్షేమంగా బయటపడటంతో తల్లిదండ్రులు ఊపిరి పీల్చుకుని వైద్యుడు డా. నవీన్ ఆడెపుకు రుణపడి ఉంటామని తెలిపారు.ఈ సందర్భంగా డాక్టర్ నవీన్ మాట్లాడుతూ చిన్నపిల్లలను ఎప్పుడూ పెద్దలు జాగ్రత్తగా గమనిస్తూ ఉండాలని,చిన్న వస్తువులు తింటున్నప్పుడు మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## శ్రీహర్ష కళాశాల విద్యార్థుల వీడ్కోల కార్యక్రమం





**మంచిర్యాలరూరల్ మార్చి15(ప్రజాజ్యోతి) :** మంచిర్యాల పట్టణంలోని కృతిక ఫంక్షన్ హాల్‌లో శ్రీ హర్ష జూనియర్ కళాశాల ద్వితీయ సంవత్సరం పూర్తి చేసుకున్న విద్యార్థులకు ఫస్ట్ ఇయర్ విద్యార్థులు వీడ్కోల కార్యక్రమం నిర్వహించారు. ఆనందోత్సాహాల మధ్య ఈకార్యక్రమం విద్యార్థులు, అధ్యాపకులతో కళకళలాడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కళాశాల చైర్మన్ పల్లె భూమేష్ మాట్లాడుతూ విద్యార్థులు తమ పరీక్షలను విజయవంతంగా పూర్తి చేసిన సందర్భంలో వీడ్కోలు కార్యక్రమం నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. కళాశాలలో చదువుకున్న ప్రతి విద్యార్థి ఉన్నత ఫలితాలు సాధించి మంచి భవిష్యత్తు వైపు అడుగులు వేయాలని ఆకాంక్షించారు.లక్ష్యంతో చదివి సమాజానికి ఆదర్శంగా నిలవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు పోటు మనోహర్ రెడ్డి,తనుగుల శ్రావణ్, కళాశాల ప్రిన్సిపాల్ లావణ్య, అధ్యాపక బృందంతో పాటుగా విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అధ్యాపకులను అలరించాయి. వీడ్కోల సందర్భంగా ఇంటర్మీడియట్ పూర్తి చేసుకున్న విద్యార్థులు తమ జ్ఞాపకాలను పంచుకుని కళాశాలలో గడిపిన మధురక్షణాలను గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమం స్నేహం సంతోషం, జ్ఞాపకాలతో నిండిన వేడుకగా నిలిచింది.

# అక్రమానికి గుర్రై కొలిక్కి వచ్చిన ప్రభుత్వ భూములు స్వాధీనపరచుకోర?







**స్థానిక నాయకత్వ లోపం అధికారుల నిర్లక్ష్యం అంటున్నా ప్రజావిమర్శ**

**ఖానాపూర్ మార్చి 15 (ప్రజా జ్యోతి) :** ఖానాపూర్ పట్టణంలో కోట్లాది రూపాయల విలువచేసే ప్రభుత్వ భూములు కొందరు అక్రమ దారులు స్వాధీనం చేసుకున్న వాటి ని వివిధ కోర్టుల పరిధిలో ప్రభుత్వ పరం అయినా స్వాధీనం చేసుకోవడంలో స్థానిక రెవెన్యూ, మున్సిపల్ అధికారులు పట్టించుకోవడం లేదన్న విమర్శ ఉంది పట్టణంలోని శాంతినగర్ (తిమ్మాపూర్ )లో గల విలువైన పాత దావఖాన భూమి గత దశాబ్ద కాలంగా అక్రమ దారు కోర్టులో నడిచి గత 5ఏళ్ళ క్రితమేకోర్టు తీర్పు ప్రభుత్వానికి వచ్చి దాని స్థానిక విడిసి సభ్యులు పలుమార్లు రెవెన్యూ మున్సిపల్ కార్యాలయాల్లో పత్రాలు సమర్పించడం మేరకు ఇది ఖానాపూర్ మున్సిపల్ ప్రభుత్వ భూమిని కొన్నాళ్లు బోర్డు పెట్టి. తిరిగి చూడకపోవడంతో ఆ బోర్డు కాస్త మాయమైంది ప్రస్తుతం ఆ భూమి ప్రభుత్వాన్నిదా ప్రైవేట్ వ్యక్తులదా? కోర్టు చిక్కుల్లో ఉందా అన్న మీ మాంసం నెలకొంది అదేవిధంగా గత ఐదు శతాబ్దాల క్రితం కడం కు చెందిన ప్రముఖ నేత కీర్తిశేషులు గడ్డం(కడెం) నారాయణరెడ్డి పెద్దగిరిని పేరుగల ప్రభుత్వ భూమి సుమారు మూడు ఎకరాల వరకు ఇది ప్రభుత్వ భూమి అని రెవెన్యూ అధికారులు గోడకు రాయించి పెట్టిన స్వాధీనం చేసుకోకపోవడంతో అది పెచ్చులూడి ప్రస్తుతం ఆ భూమి ఎవరిది ప్రభుత్వాన్నిదా లేక ప్రైవేట్ వ్యక్తులు ఇంకా కోర్టులో కోట్లాడుతున్నారా? అన్నది తెలియటం లేదు అదేవిధంగా విద్యానగర్లో మెయిన్ రోడ్ లో కూడా గత వందల సంవత్సరాల క్రితం నుంచి సదర్ మాట్ కార్యాలయంగా పేరున్న కోట్లాది రూపాయల స్థలం మధ్య శిథిలమై కూల్చివేసిన పిదప కార్యాలయం నిర్మించేందుకు ప్రభుత్వప రంగా టెండర్లు పూర్తయి పనులు ప్రారంభించే సమయంలో కొందరు అక్రమ దారులు ఈ భూమి తనది అంటూ కోర్టుకెళ్లి స్టే తేవడంతో అర్ధాంతరంగా పని నిలిచిపోయి వెక్కిరిస్తోంది అదేవిధంగా గతంలో ఫారెస్ట్ అసోసియేషన్ కాంట్రాక్టర్లు వీడిసికి ఇచ్చిన రెండు ఎకరాల భూమి సైతం కోర్టు కేసుల్లో ఉండిపోయి ఒకసారి ప్రభుత్వ భూమి అంటూ ఒకసారి తమదేనంటూ సదరు ఓ కాంట్రాక్టర్ తన పేరు మీద రిజిస్ట్రేషన్ చేసుకొని ఉన్న ఆ భూమిని కూడా రెవెన్యూ శాఖ అధికారులు గానీ మున్సిపల్ శాఖ అధికారులు గానీ పట్టించుకోకుండా పెండింగ్లో ఉంచారు అన్న విమర్శ ఉంది స్థానిక ప్రజాప్రతినిధుల వివిధ పార్టీల నాయకుల, మండల రెవెన్యూ మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యాల వల్ల ఎటు తేలక వృధాగా ఆ భూములు ఉండిపోయాయని పట్టణవాసులు విమర్శిస్తున్నారు.

**ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇప్పటికి పట్టణంలో లేదు స్థలం లేదన్న సాకు మరి అక్రమ స్థలాలు సక్రమయ్యేది ఎన్నడు?**

నాలుగు దశాబ్దాలుగా ఖానాపూర్ నియోజకవర్గ ప్రధాన మండల కేంద్రమైన ఖానాపూర్‌లో ఇప్పటికీ డిగ్రీ కళాశాల లేకపోవడం సిగ్గుచేటు ఎందరో ప్రజా ప్రతినిధులు ఎమ్మెల్యేలు ఈ ప్రాంతం పై పట్టున్న ఎంపీలు ప్రాతినిధ్యం వహించిన, ఖానాపూర్ మండలానికి చెందిన అతిరథ మహారథ పలు పార్టీల నాయకులు ఉన్నత పదవులు పొందిన కనీసం డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయని దుస్థితి ఈ మండలానికి ఉంది, ప్రతి ఎమ్మెల్యే ఎన్నికల్లో డిగ్రీ కళాశాల ఫైర్ స్టేషన్ పేరు ఎత్తడం గెలిచాక స్థానిక నాయకులు ఊసే త్తకపోవడంతో ప్రజా ప్రతినిధులు పట్టింపు లేకపోవడం ఈ దుర్భర పరిస్థితికి కారణమైంది ఇటీవల స్థానిక ఎమ్మెల్యే డిగ్రీ కళాశాల సాంక్షన్ చేశామని ప్రకటించిన స్థలం లేక ఆగిపోయింది అన్న కారణం చూపుతున్నారు డిగ్రీ కళాశాలకు కావాల్సింది ఒక ఎకరం భూమి గతంలోనే సుభాష్ నగర్ గాంధీనగర్ తర్లపాడు రోడ్డు కు చెందిన పెద్దగిరిని ప్రభుత్వ స్థలం అని బోర్డు తొలగించిన దాన్ని స్వాధీనం చేసు కోవడంలో స్థానిక నాయకత్వ అధికారులగ నిర్లక్ష్యం వల్ల డిగ్రీ కళాశాల అక్కడ నిర్మించలేకపోయారని పట్టణవాసులు ఆరోపిస్తున్నారు ఇప్పటికైనా శాంతినగర్ నడిబొడ్డులో పాత దావఖాన స్థలం విద్యానగర్ ముఖ్య రహదారిలో సదర్ మార్ట్ ఇరిగేషన్ కార్యాలయ స్థలం కడెం నారాయణరెడ్డి ప్రభుత్వ పెద్దగిరిని స్థలాన్ని అధికారులు పూర్తిస్థాయిలో స్వాధీనం చేసుకొని గుడికో బడికో కేటాయించాలని పట్టణవాసులు కోరుతున్నారు దీనికి స్థానిక నాయకులు పార్టీల కతితంగా కట్టుదిట్టంగా నిస్వార్థంగా లాలూచీ పడకుండా సాధించుకోవడానికి ముందుకు రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని పట్టణవాసులు కోరుతున్నారు. కానీ పోని వాటికి కమి టీలు ధర్నాలు రాస్తారోకోలు చేయడం పరిపాటైన శాశ్వత పనిని పట్టిం చుకోవడంలో స్థానిక నాయకత్వం విఫలమైందని ప్రజలు విమర్శిస్తున్నారు.

### మనలోని అహంకారం, ద్వేషం, లోభం వంటి ప్రతికూల

## భావనలు అంతమయ్యే కాలమే పరాభవ నామ సంవత్సరం

**శ్రీ సరస్వతి శిశు మందిర్ ఉన్నత పాఠశాలలో జిల్లా సాహితీ సంరక్షణ సమితి ఆధ్వర్యంలో కవి సమ్మేళనం**





**మంచిర్యాల, 15, మార్చి (ప్రజా జ్యోతి) :** శ్రీ పరాభవ నామ ఉగాదికి స్వాగతం పలుకుతూ మంచిర్యాల జిల్లా సాహితీ సంరక్షణ సమితి ఆధ్వర్యంలో ఆదివారం కవి సమ్మేళనంను నిర్వహించారు. మంచిర్యాల పట్టణంలోని గర్మిల్ల ఓవర్ బ్రిడ్జి సమీపంలో ఉన్న శ్రీ సరస్వతి శిశు మందిర్ ఇంగ్లీష్ ఉన్నత పాఠశాలలో జరిగిన ఈ కార్యక్రమానికి మంచిర్యాల జిల్లా సాహితీ సమితి సంస్థ అధ్యక్షులు శ్రీ దండనాయకుల రామన్ రావు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ వ్యాపారవేత్త, సమాజ సేవకులు శ్రీ చందూరి మహేందర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సమావేశంలో స్థానిక, స్థానికేతర కవులు పాల్గొని పద్యాలు, వచనాలు, గేయాల ద్వారా శ్రీ పరాభవ నామ సంవత్స రానికి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి చందూరి మహేందర్ మాట్లా డుతూ "పరాభవం" అనే పదానికి ప్రత్యేకమైన అర్థం ఉందన్నారు. "పర" అంటే బయట, "అభవ" అంటే లయం లేదా అంతం అని తెలిపారు. మనలోని అహంకారం, ద్వేషం, లోభం వంటి ప్రతికూల భావనలు అంత మయ్యే కాలమే పరాభవ నామ సంవత్సరం అని వివరించారు. ఇది ఓటమి సంవత్సరం కాదని, స్వీయ మార్పు, ఆత్మపరిశీలన చేసుకునే కాలమని తెలిపారు. బలహీనతలపై విజయం సాధించే సంవత్సరంగా దీన్ని భావించాలని అన్నారు. ఉగాది అంటే 'యుగాది' అని, సృష్టి ఆరంభాన్ని సూచించే పర్వదినమని చెప్పారు. బ్రహ్మదేవుడు సృష్టిని ఈ రోజే ప్రారంభించాడని, వేదాలను అపహరించిన సోమకాసురుడిని సంహరించి తిరిగి వేదాలను ప్రారంభించిన రోజుగా పురాణాల్లో పేర్కొన్నారని వివరించారు. ప్రపంచ శాంతిని ఆకాంక్షిస్తూ మానవ సేవే మాధవ సేవ అనే భావనతో అందరూ పరస్పరం సహాయ సహకారాలు అందించుకోవాలని సూచించారు. స్వార్థ ప్రయోజనాల కోసం హింసా త్మక ఆలోచనలు, దాడులు మానుకుని ప్రపంచ శాంతి, పర్యావరణం, ప్రకృతి వనరులను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కవులను సమితి తరపున ఉగాది పురస్కా రాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సంస్థ ఉపాధ్యక్షురాలు సుబ్బాయమ్మ, మహిళా కార్యదర్శి అడ్డగూరి శ్రీలక్ష్మీ, ప్రధాన కార్యదర్శి అల్లాడి శ్రీని వాస్, బెల్లాల సుగుణాకర్, పెంచాల శ్రీనివాస్, ఘనపురం సంతోష్, భూపతి సంతోష్, సభా సమన్వయకర్త నోముల చంద్రశేఖర్, బ్రహ్మయ్యాచార్య తదితర కవులు పాల్గొన్నారు.

# ఖానాపూర్ సదర్మాట్‌పై అసెంబ్లీలో చర్చించాలి

- పాత తాలూకాకు రెండు పంటలకు సమృద్ధిగా నీరు
- ప్రత్యేక 7 కిలోమీటర్ల కెనాల్ ఏర్పాటు
- తలాపున ఉన్న సదర్ మాట్ నిర్మాణం పక్క నియోజకవర్గానికి తరలించిన వైనం
- ఎమ్మెల్యే బొజ్జుపటేల్ను కోరుతున్న రైతాంగం








**ఖానాపూర్ మార్చ్ 15 (ప్రజాజ్యోతి) :** ఖానాపూర్ కడం పాత తాలూకా రైతాంగానికి జీవన ఆధారమైన తలాపుల ఉన్న సధర్మాట్ కెనాల్ మినీ ప్రాజెక్ట్ గత పాలకుల స్థానిక నాయకుల పాపం పక్కా నియోజకవర్గానికి తన్నుకపోయి ఇక్కడి రైతాంగానికి శాపంల మారింది 1891 92 సంవత్సరంలో అంటే 130 సంవత్సరాల క్రితం అప్పటి నవాబుల కాలంలో సి వెల్కిన్ సన్ తాలూకా దారు జె జె ఓ టాలే ఇరిగేషన్ ఇంజనీర్ అధికారుల సమక్షంలో అప్పటి ఖానాపూర్ పాత తాలూకా ఇప్పటి ఖానాపూర్ కడెం పెంబి దాస్తురాబాదు,మండలాలకు చెంది సస్య శ్యామలంగా రెండు పంటలకు నీరు ఇచ్చి ఈ ప్రాంతాన్ని అన్నపూర్ణగా తీర్చిదిద్దిన సదర్మాట్ కెనాల్ ఆనవాళ్లు లేకుండా ఇక్కడ ప్రాజెక్టును నిర్మల్ నియోజకవర్గం లోని పొనకల్ వద్ద నిర్మించి ఈ సదర్ మాట్ కెనాల్ అనాధగా మార్చేశారు ఈ ప్రాంత వాసులకు ప్రత్యేకంగా ఏడు కిలోమీటర్ల కెనాల్ నిర్మించి సమృద్ధిగా నీరు ఈ ప్రాంతానికి అందించేందుకు చర్యలు తీసుకుంటామని అప్పటి కేసీఆర్ ప్రభుత్వం హామీ ఇచ్చి నిర్మాణం వందల కోట్లతో జరిపి ప్రస్తుత అధికార కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ హాయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్థానిక ఎమ్మెల్యే బొజ్జుపటేల్ ఇతర మంత్రుల సమక్షంలో ప్రారంభించడం ఒకింత సంతోషం ఒకింత సంకోచాన్ని ఖానాపూర్ పాత తాలూకా రైతాంగానికి మిగిల్చాయి ఇచ్చిన హామీ మేరకు 7 కిలోమీటర్ల కెనాల్ నిర్మించి ఈ ప్రాంత రైతాంగానికి నీరుస్తామన్న రైపేరియన్ రైట్ ను కల్పించి ఆదుకోవాలని రైతాంగం స్థానిక ఎమ్మెల్యే బొజ్జు పటేల్ను ఈ విషయాన్ని అసెంబ్లీలో ప్రస్తావించవలసిందిగా కోరుతున్నారు ఈ ప్రాంతంలో అందమైన సెలయేరుల ప్రాజెక్టుల భావిస్తున్న ఈ సదర్ మాట్ కు అనేక ప్రాంతాల నుంచి పాఠశాలల విద్యార్థి బృందాలు ఇతర సందర్శకులు వస్తుండడమే కాకుండా ఈ ప్రాంత ప్రజలు సదరమాటు గోదారి తీరాన వివిధ రకాల మొక్కుల తో పాటు చిన్న పిల్లల పుట్టు వెంట్రుకల మొక్కులు తీర్చుకొని విందులు వినోదాలు చేసుకుంటారు. దీనికోసం ప్రత్యేక నిధులు కేటాయింపజేసి అత్యంత సుందరంగా తీర్చాల్సిన బాధ్యత తీసుకోవాలని రైతాంగం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఎమ్మెల్యే బొజ్జు పటేల్ ద్వారా కోరుతున్నారు ఖానాపూర్ పట్టణం నుండి సుర్జాపూర్ మీదుగా మేడం పెల్లి సదర్మార్ట్ వరకు రోడ్డును విస్తరింపజేసి ప్రమాదకరంగా ఉన్న మలుపులను చక్కదిద్దడానికి సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసి పిక్నిక్ స్పాట్గా ఉన్న ఈ ప్రాంతాన్ని టూరిజం శాఖ ద్వారా సుందరవణంగా తీర్చిదిద్ది సందర్శకులకు అన్ని సౌకర్యాలు కల్పించవలసిందిగా కోరుతున్నారు ఖానాపూర్‌లో డిగ్రీ కళాశాల తోపాటు హామీ ఇచ్చిన ఇంటిగ్రేటెడ్ రెండవ దశ రెసిడెన్షియల్ స్కూల్ లేదా తెలంగాణ మోడల్ స్కూల్ ను మంజూరి కి అసెంబ్లీలో ప్రస్తావించాలని మధ్యలో ఆగిపోయిన పట్టణ రోడ్డు వైడనింగ్ తో పాటు తెలంగాణ చౌరస్తా నుండి మెట్పల్లి మీదుగా రోడ్డు వెడల్పు తో పాటు పట్టణంలోని మరో పల్లె ప్రాంతాలకు లింకు గల రాజీవ్ నగర్ చౌరస్తా నుండి అంబేద్కర్ మీదుగా 22 గ్రామాలను కలిపే కడం దస్తాబాద్ మండలాలలోని బెల్లాల్ రేబాజీపేట్ ట్ల వరకు లోకల్ రోడ్ వైడనింగ్ పనులు ప్రత్యేక నిధులు కేటాయించాలని విద్యానగర్ చౌరస్తా నుండి రేశీకొని వాగు గాంధీ నగర్ మీదుగా తర్లపాడు రోడ్డు వెడల్పు సెంట్రల్ లైటింగ్ శాంతినగర్ బోడోనికుంట పిక్నిక్ స్పాట్గా టూరిజం శాఖ ద్వారా సుందర వదనంగా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక నిధులు కేటాయింపజేయాలని కోరుతున్నారు.

## కానర్ గాం గ్రామపంచాయతీలో మల్టీ పర్పస్ వర్కర్స్‌కు సన్మానం



**ఆసిఫాబాద్ టౌన్ మార్చ్ 15 ప్రజాజ్యోతి :** ప్రజా పాలన 99 రోజుల ప్రగతి ప్రణాళికలో భాగంగా గ్రామ ప్రజలకు సేవలందిస్తున్న మల్టీ పర్పస్ వర్కర్స్ (ఫీఎంపిఊ) యొక్క సేవ లను గుర్తిస్తూ కానర్ గాం గ్రామపంచాయతీలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. గ్రామ ప్రజల ఆరోగ్య పరిరక్షణలో వారు చేస్తున్న కృషి ప్రశంసనీయమని గ్రామ పెద్దలు ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కోట్నాక్ భీంరావు, ఉప సర్పంచ్ దుర్గం జీవన్, పంచాయతీ కార్యదర్శి సౌమ్య, వార్డు సభ్యులు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు. ఫీఎంపిఊ వర్కర్స్‌కు శాలువాలు కప్పి సన్మానిస్తూ, గ్రామాభివృద్ధి, ప్రజల ఆరోగ్య సేవల్లో వారు చేస్తున్న సేవలు అభినందనీయమని తెలిపారు. వారి సేవలను గుర్తిస్తూ గ్రామపంచాయతీ తరఫున కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఖానాపూర్ మున్సిపాలిటీ కొలువు తీరదా?

- నెల రోజులు గడుస్తున్న ప్రమాణ స్వీకారం చేయని బిజెపి, బిఆర్ఎస్ కౌన్సిలర్లు
- జిల్లా కలెక్టర్, రాష్ట్ర ఎన్నికల అధికారులు గడివిస్తేనే ఎంపిక
- మున్సిపల్ కమిషనర్ సుందర్ సింగ్ వెల్లడి



**ఖానాపూర్ మార్చ్ 15 (ప్రజాజ్యోతి) :** రాష్ట్రవ్యాప్తంగా జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో భాగంగానిర్మల్ జిల్లా ఖానాపూర్‌లో సైతం మున్సిపల్ కౌన్సిలర్లకు ఎన్నికలు జరిగి నెల రోజులు గడుస్తున్న మున్సి పాలిటీ పాలకవర్గం ఇంకా కొలువు తీరలేదు పట్టణ ప్రజలు ఇచ్చిన తీర్పు ఎ పార్టికి మ్యాజిక్ ఫిగర్ కు చేరుకోకపోగా బిజెపి బి ఆర్ఎస్ అధికార కాంగ్రెస్ పార్టీలు ఆందోళనలో పడిపోయారు అయితే గత నెల 16న నూతన కౌన్సిలర్ల ప్రమాణ స్వీకారం తో పాటు మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ ల ఎంపిక కావాల్సి ఉండగా అధికార కాంగ్రెస్ పార్టీకి చెందిన ముగ్గురు కౌన్సిలర్లు ఒక స్వతంత్ర కౌన్సిలర్ కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా ఎమ్మెల్యేతో సహా ఐదుగురు హాజరయ్యారు అయితే మ్యాజిక్ ఫిగర్ లేకపోగా క్యాంపుకు వెళ్లిన బిజెపి టిఆర్ఎస్ కౌన్సిలర్లకు సయోధ్య కుదరక 16న ప్రమాణ స్వీకారం కానికి ఎంపికకు హాజరు కాలేకపోయారు తిరిగి మరో రోజు ఫిబ్రవరి 17న జిల్లా కలెక్టర్ గడువు విధించింది తిరిగి రెండో రోజు సైతం బి ఆర్ఎస్ బిజెపికి చెందిన ఎనిమిది మంది కౌన్సిలర్లు తలా నలుగురు చొప్పున రాకపోవడంతో తిరిగి వాయిదా వేసినట్లు ప్రకటించిన రెండు సార్లు వాయిదా పడ్డ దరిమిలా జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారులకు అధికారం కాకుండా రాష్ట్ర ఎన్నికల అధికారి ఆదేశాల మేరకే గడువు ఇవ్వాల్సి ఉండగా ఇప్పటికీ ఆ గడువు ఇవ్వకపోవడంతో నెల రోజులు నేటికీ గడిచిపోయింది 12 మంది కౌన్సిలర్లు ఉన్న పట్టణంలో ఇప్పుడున్న పరిస్థితుల్లో నలుగురు కాంగ్రెస్ నలుగురు బిజెపి నలుగురు టిఆర్ఎస్ కావడం ఇప్పటికి మూడు పార్టీల్లో ఏ రెండు పార్టీలకు సయోధ్య కుదరక చైర్మన్ వైస్ చైర్మన్‌ల ఎంపిక కొలిక్కి రాక ప్రమాణ స్వీకారం చేయకుండా ప్రజల్లో తిరగకుండా నెలరోజుపాటు కనుమరుగైన కౌన్సిలర్లను ఖానాపూర్ పట్టణ ప్రజలు విసుక్కుంటున్నారు బిజెపి బిఆర్ఎస్ కలిస్తే పీఠం అధికార పార్టీ చేతికంద కుండా అడ్డుకునే అవకాశం ఉంది అయితే వీరి కలయిక జరగడం కష్టమని తిరిగి అధికార పార్టీకి చెందిన వాళ్లే చైర్మన్ వైస్ చైర్మన్గా ఎంపిక అవుతారని పట్టణంలో పుకార్లు చెలరేగుతున్నాయి బి ఆర్ఎస్ కౌన్సిలర్ నలుగురు ఇప్పటికీ పట్టణం చేరుకోకపోగా నిన్న టి రోజు బిజెపి కౌన్సిలర్లు పట్టణానికి చేరుకున్నారన్న వార్త తెలిసింది బిజెపి జిల్లా పార్టీ అధ్యక్షులు రితీష్ రాథోడ్ సైతం ఈ మేరకు ఎలాంటి సమాచారాన్ని అందించకపోవడం బి ఆర్ఎస్ అసెంబ్లీ ఇంచార్జ్ భూక్య జాన్సన్ నాయక్ ప్రజలు ఇచ్చిన తీర్పునే శిరసావిస్తూ ప్రతిపక్షంలో లైన పోరాడి ప్రజా సమస్యలు తీరుస్తామంటున్నట్లు తెలిసింది బిజెపి బీఆర్ఎస్ల పొత్తు కుదరకపోతేనే అధికార కాంగ్రెస్ పార్టీకి కలిసి రావడానికి ఎమ్మెల్యేబొజ్జు పటేల్ ఎక్స్ అఫీషయో ఓటు కీలకంతో మొత్తం ఐదుగురు సభ్యులు ఎంపిక జరిగి చైర్మన్ వైస్ చైర్మన్ పార్టీ ఎంపిక జరిగి అధికార కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ పీఠంపై కూర్చుంటుందన్న ధీమా కాంగ్రెస్ పార్టీతో పాటు వివిధ పట్టణ ప్రముఖులు వ్యాఖ్యానిస్తున్నారు. స్థానిక ఎమ్మెల్యే నిర్మల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొజ్జు పటేల్ సైతం తమ పాలకవర్గమే ఉంటుందన్న ధీమాలో ఉండడం కౌసర్ల కోసం ప్రయత్నించడం బెరసారాలు జరపకపోవడం కనిపించకపోవడంతో పటిష్టమైన నమ్మకంతో ఉన్నట్లు తెలుస్తోంది రాష్ట్ర ఎన్నికల కమిషన్ తేదీ ఇస్తే గాని 8 మంది బిజెపి టీఆర్ఎస్ కౌన్సిలర్లు ప్రమాణ స్వీకారం చేసి ఎన్నిక జరుపుతే గాని ఎవరు చైర్మన్ వైస్ చైర్మన్ అవుతారు అన్నది వేచి చూడాల్సిందేనని పరిశీలకులు భావిస్తున్నారు.



## మోయినాబాద్ డ్రగ్స్ కేసు: బిఆర్ఎస్ పై యూత్ కాంగ్రెస్ ఫైర్

- పైలెట్ రోహిత్ రెడ్డి ఫామ్ హౌస్‌లో డ్రగ్స్ దొరకడం కలకలం
- కేటీఆర్ వెంటనే ప్రజలకు క్షమాపణ చెప్పాలి: యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు వాకిటి ఆదిత్య

వనపర్తి ప్రతినిధి, మార్చి 15 (ప్రజాజ్యోతి): రంగారెడ్డి జిల్లా మొయినాబాద్‌లో తాండూరు మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి ఫామ్ హౌస్‌లో డ్రగ్స్ వినియోగం జరిగినట్లు వెలుగులోకి రావడం తెలంగాణలో కలకలం రేపిందని యూత్



కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు వాకిటి ఆదిత్య అన్నారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, డ్రగ్స్ నిర్మూలన డ్రైవ్ జరుగుతున్న సమయంలో బిఆర్ఎస్ పార్టీకి చెందిన మాజీ ఎమ్మెల్యే ఫామ్ హౌస్‌లో డ్రగ్స్ దొరకడం తీవ్ర ఆందోళన కలిగించే విషయమని అన్నారు. ఈ ఘటనను వనపర్తి జిల్లా యూత్ కాంగ్రెస్ తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. గతంలో 2022 అక్టోబర్ 26న కూడా డ్రగ్స్ కేసులో పైలెట్ రోహిత్ రెడ్డి పేరు వచ్చినప్పటికీ అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వం చర్యలు తీసుకోలేదని విమర్శించారు. ఇప్పుడు ఈ ఘటనను రాజకీయ కక్షగా పేర్కొనడం హాస్యాస్పదమని అన్నారు. డ్రగ్స్ నిర్మూలన, యువత ఉపాధి, నిరుద్యోగ సమస్యల పరిష్కారంలో గత ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. తెలంగాణలో డ్రగ్స్, మాదక ద్రవ్యాలను నిర్మూలించడం కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. డ్రగ్స్ వ్యవహారంలో ఎవరైనా ఉన్నా వదిలే ప్రసక్తి లేదని, బిఆర్ఎస్ పార్టీ, కేటీఆర్ వెంటనే తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వికాస్, వాకిటి కిరణ్, బన్నీ తదితర యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఉపవాస దీక్షలు.. దాతృత్వానికి నిదర్శనం

- ఇఫ్తార్ విందులో పాల్గొన్న మంత్రి, కలెక్టర్
- ముస్లిం మహిళలకు రంజాన్ తోఫా అందించిన మంత్రి

నాగర్ కర్నూల్ మార్చి 15 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) పవిత్ర రంజాన్ మాసంలో ముస్లిం సోదరులు చేపట్టిన దీక్షలు.. మానవాళికి నియంత్రణ సేవా భావం దాతృత్వానికి దోహదపడతాయని ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు పేర్కొన్నారు. నాగర్



కర్నూల్ జిల్లా కొల్లాపూర్ కేంద్రంలో రంజాన్ మాసం సందర్భంగా ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందులో ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, కలెక్టర్ బాధావత్ సంతోష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రజల జీవనశైలి, గంగా, జమున, తహజీబ్ విధంగా గౌరవంతో కులమతాల అతీతంగా పరస్పర జీవనం కొనసాగించడం అభినంద నీయం అన్నారు. రంజాన్ మాసం సందర్భంగా ముస్లిం సోదరులకు ముందస్తుగా రంజాన్ మాస శుభాకాంక్షలు తెలిపారు. ముస్లిం మహిళలకు రంజాన్ తోఫా కిట్టులను అందజేశారు. ఇఫ్తార్ విందులో జిల్లా కలెక్టర్, కౌన్సిల్ సభ్యులు, మత పెద్దలు కాంగ్రెస్ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## 23 మరియు 24 వ వార్డులలో పర్యటించిన మార్కెట్ కమిటీ చైర్మన్ శివ రెడ్డి

నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి మార్చ్ 15( ప్రజా జ్యోతి) ఎమ్మెల్యే డా చిట్టెం పర్ణిక రెడ్డి గారి ఆదేశాల మేరకు “ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక” లో భాగంగా నారాయణపేట పట్టణంలో 23 మరియు 24 వ వార్డుల్లో పర్యటించిన మార్కెట్ కమిటీ చైర్మన్





శివారెడ్డి గారు. ఈ సందర్భంగా వార్డుల్లో నీటి సమస్యలు, మురుగు కాల్వలు శుభ్రం చేయడం మరియు విద్యుత్ స్తంభాలు వంటి పలు సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఇబ్బంది కలగకుండా ఎప్పటికీ అందుబాటులో ఉంటూ సమస్యలను పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వ్యక్తిగత సహాయకుడు చిట్టెం మాధవ రెడ్డి, పుర కమీషనర్, వార్డు కౌన్సిలర్లు మరియు అధికారులు పాల్గొన్నారు.

## రైతు భరోసా, సాగునీటి ప్రాజెక్టుల్లో ప్రభుత్వం విఫలం

- వారం రోజుల్లో శ్రీధర్ రెడ్డి హత్య కేసు తేల్చాలి: మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి

వనపర్తి ప్రతినిధి, మార్చి 15 (ప్రజాజ్యోతి): రైతులు రైతు భరోసాపై ఆశలు వదులుకున్నారని, సాగునీటి ప్రాజెక్టుల్లో ప్రభుత్వం విఫలమయిందని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఘాటుగా విమర్శించారు. జిల్లా కేంద్రంలో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి తన స్వగృహంలో ఆదివారం పత్రికా సమావేశం నిర్వహించారు. నియోజకవర్గంలోని పలు సమస్యలను ముఖ్యమంత్రికి లేఖ ద్వారా వివరించినట్లు తెలిపారు. రైతు భరోసా కోసం రూ.9 వేల కోట్లు సిద్ధంగా ఉన్నప్పటికీ మూడు సీజన్లుగా రైతులకు అందకుండా పోవడం ప్రభుత్వ వైఫల్యమని ఆయన విమర్శించారు. రైతులు రైతు భరోసాపై ఆశలు వదులుకున్నారని పేర్కొన్నారు. సకాలంలో కరెంట్, యూరియా సరఫరా చేయలేకపోవడం వల్ల పంటలు ఎండిపోతున్నాయని అన్నారు. ప్రశ్నించే ప్రజలను అధికారులు అడ్డుకోవడం రాజ్యాంగ విరుద్ధమని తెలిపారు. సంక్షేమ పథకాలు అమలు కాకపోతే ప్రజలు తిరగబడటం వారి హక్కని అన్నారు. సోషల్ మీడియాలో ప్రభుత్వ వైఫల్యాలను ప్రస్తావించిన వారిపై కేసులు పెట్టడాన్ని ఖండించారు. రెండున్నర సంవత్సరాలు గడిచినా శ్రీధర్ రెడ్డి హత్య కేసు తేల్చకపోవడం ప్రభుత్వ అసమర్థతకు నిదర్శనమని పేర్కొన్నారు. వారం రోజుల్లో కేసు పరిష్కరించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం చేపడతామని పోలీసు అధికారులను హెచ్చరించారు. మున్సిపల్ పాలనలో లోపాల వల్ల పట్టణ పరిసర ప్రాంతాలు చెత్తతో నిండిపోయి దుర్గంధం వెదజల్లుతున్నాయని అన్నారు. రోడ్ల విస్తరణ పనులు పూర్తికాకపోవడం, అన్ని వసతులతో నిర్మించిన టౌన్ హాల్‌ను ప్రారంభించకపోవడం పాలకుల అసమర్థతకు



నిదర్శనమని తెలిపారు. సాగునీటి ప్రాజెక్టుల విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చూపుతోందని విమర్శించారు. రామన్న గట్టు రిజర్వాయర్ పనులు నిలిచిపోయాయని, డి–5, డి–8 కాలువలను ఆధునీకరించడంపై చిత్తశుద్ధి లేదన్నారు. మెడికల్ కాలేజ్ ప్రాంగణంలో యంగ్ ఇండియా స్కూల్ నిర్మాణాన్ని ఆపి వేరే చోట నిర్మించాలని డిమాండ్ చేశారు. రాజపేట నుంచి పానగల్ రోడ్డును కలుపుతూ చేపట్టిన బైపాస్ రోడ్డును వెంటనే పూర్తి చేయాలని కోరారు. పెబ్బేర్ సంత స్థల వివాదాన్ని రాజకీయ లబ్ధి కోసం వాడుకున్నారని విమర్శించారు. న్యాయస్థానాలు ప్రైవేటు వారికి అనుకూలంగా తీర్పు ఇచ్చినప్పటికీ ప్రజలను తప్పుదోవ పట్టించారని అన్నారు. ఈ సమావేశంలో గట్టు యాదవ్, వాకిటి శ్రీధర్, నందిమల్ల అశోక్, లక్ష్మారెడ్డి, ఎద్దుల కరుణశ్రీ, కృష్ణా నాయక్, రఘుపతి రెడ్డి, భీమన్న, కర్రెస్వామి, తిరుపతయ్య, మాణిక్యం, పెద్దింటి వెంకటేష్, దిలీప్ రెడ్డి, శివరాం రెడ్డి, గౌడ్ నాయక్, రాజశేఖర్, సూర్యవంశం గిరి, చంద్రశేఖర్, చిట్యాల రాము, తోట శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## పారిశుధ్య కార్మికులకు సన్మానం

నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి మార్చ్ 15 (ప్రజా జ్యోతి) ఈరోజు తోళ్ళగుట్ట తాండ గ్రామపంచాయతీలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన



ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో 99 days యాక్షన్ ప్లానలో భాగంగా తోళ్ళగుట్ట తండా గ్రామపంచాయతీలో గ్రామపంచాయతీ అభివృద్ధిలో ప్రత్యేక పాత్ర పోషించే మల్టీపర్పస్ వర్కర్లని ఘనంగా సన్మానించడం జరిగింది, ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీ రామదాసు నాయక్ గారు మరియు పంచాయతీ సెక్రెటరీ కృష్ణయ్య సార్ గారు మరియు గ్రామపంచాయతీ ఉపసర్పంచి వార్డ్ మెంబర్లు అందరు కూడా గ్రామ పెద్దల సమక్షంలో మల్టీపర్పస్ వర్కర్లని సన్మానిస్తూ గ్రామపంచాయతీలో వాళ్ల యొక్క ప్రధాన పాత్ర గురించి వివరించడం జరిగింది . అదేవిధంగా ఈరోజు వాళ్ళ యొక్క ప్రత్యేక దినం కాబట్టి వాళ్ళకు కూడా సమాజంలో సముచిత స్థానము కల్పించాలని ఉద్దేశంతో ఈరోజు వాళ్ళని సన్మానించడం జరిగింది ఈ సమావేశంలో సర్పంచ్ రాందాస్ గారు మాట్లాడుతూ ఆనాడు మహాత్మా గాంధీ అన్నట్లు దేశానికి గ్రామాలే పట్టుకొమ్మలు అన్నాడు కాబట్టి ఈరోజు దేశం అభివృద్ధి చెందాలంటే మొదటగా గ్రామాలు అభివృద్ధి చెందాలి ఈ గ్రామాల్లో అభివృద్ధి చెందాలని ఉద్దేశంతో ఆరోజు మాత్మ గాంధీ గ్రామ స్వరాజ్ స్థాపించడం జరిగింది . ఈ గ్రామ స్వరాజ్ స్థాపనలో భాగంగా గ్రామాలు అభివృద్ధి చెందినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందని నినాదంతో ఈరోజు గ్రామాలు అభివృద్ధి చెందాలంటే మల్టీపర్పస్ వర్కర్ల పని మీదే ఆధారపడి ఉంటుందని విషయాన్ని ఈరోజు సర్పంచ్ గారు తెలియజేయడం జరిగింది

## మల్లేశ్వరం గ్రామంలో 50 సంవత్సరాల కరెంటు స్తంభాలను తొలగించి.... కొత్త స్తంభాలను పెట్టించిన సర్పంచ్ మదగం శిరీష నరసింహ యాదవ్.....

కొల్లాపూర్ మార్చి 15 ప్రజాజ్యోతి పెంట్లవెల్లి మండల పరిధిలో ఉన్న మల్లేశ్వరం గ్రామంలో 50 సంవత్సరాలు నుండి ఉన్న కరెంటు స్తంభాలను తొలగించి మళ్లీ అదే స్థానంలో కొత్త స్తంభాలను పెట్టించిన గ్రామ సర్పంచ్ మదగం శిరీష నరసింహ యాదవ్. గతంలో సర్పంచులుగా గెలిచి కరెంటు స్తంభాలను పట్టించుకున్న నాధుడు లేడు అక్కడక్కడ కొన్ని స్తంభాలను తొలగించి వాటిలో కొత్త స్తంభాలు వేశారు. కానీ మొత్తానికి ఇలా గ్రామంలో అన్ని స్తంభాలను తొలగించి కొత్త స్తంభాలు వేయించిన నాధుడు లేడు, మళ్ళీ ఎప్పుడు సర్పంచ్ మదగం శిరీష నరసింహ యాదవ్ ఆధ్వర్యంలో కరెంటు పోల్ 50 స్తంభాలను కొత్తగా పెట్టించారు. అదేవిధంగా పెద్దగుట్ట పైన క్యాకేజీ నిర్మాణం పనులకు మెటీరియల్ పోవడానికి సర్వే రూట్ మ్యాప్. అనంతరం ఐలాండ్ కు వెళ్లే దారి రోడ్డు ప్రపోజల్ రెండు దిశలుగా సర్వే చేయించారు అందులో భాగంగా మొదటి రోడ్డు మ్యాపు రూటు గోకరమ్మ దర్గా ఎనక భాగము నుండి. వెళ్లే రూట్ మ్యాప్ సర్వే ప్రపోజల్ ఒకటి. సుంకులమ్మ గుడి పక్కన నుండి ట్రాన్స్పారం పక్కలో పడి చేదురు బావి మీదగా వెళ్లే సర్వే రూట్ మ్యాప్ ఒకటి ఇలా అధికారులు సర్వేలు చేసినట్లు సర్పంచ్ వివరించారు. గ్రామ ఊరు బయట నుండి హైలాండ్ వరకు 40 ఫీట్లు వెడల్పు రోడ్డు ఉండే విధముగా రూట్ మ్యాప్. అనంతరం గ్రామ ప్రజల అభిప్రాయం మేరకు గ్రామ అభివృద్ధికి యువత ఉపాధికి రోడ్డు ఇరువైపులా కిరాణా



షాపులు ఇతర వ్యాపార రంగాలకు లబ్ధి పొందే విధంగా గ్రామ అభివృద్ధి జరుగుతుంది అనే ఆలోచనతో ప్రపోజల్ పంపామని అని గ్రామ సర్పంచ్ మాట్లాడారు, పక్కలో ఉన్న సోమశిల గ్రామం అభివృద్ధి ఎలా ఉన్నదో. త్వరలోనే మల్లేశ్వరం అభివృద్ధి జరుగుతుంది రోడ్డుకు ఇరువైపులా గ్రామ ప్రజలు కిరాణా షాపులు ఇంకా వేరే బిజినెస్ పెట్టుకున్న గ్రామ ప్రజలకు ఉపాధి కలుగుతుందని సర్పంచ్ వివరించారు. అదేవిధంగా హైలాండ్ కు రోడ్డు మ్యాపును అధికారులు సర్వేలు రెండు దిశలగా సర్వే చేయించారు. పెద్దగుట్ట పైన ఐలాండ్ క్యాటేజీల పనులకు పనిముట్లు చేరడానికి గ్రామ చివర నుండి 40 ఫీట్ల రోడ్డు ను హైలాండ్ వరకు తీసుకువెళ్లే దిశగా ప్రభుత్వాలు నిర్ణయం చేసింది.రాష్ట్ర ప్రభుత్వ పిలుపు మేరకు మన గ్రామంలో హైలాండ్ క్యాటే జీలను డెవలప్ చేసి హైదరాబాదు నుండి టూరిస్టులు మన గ్రామానికి వచ్చి చుట్టుపక్కల అందాలను చూసి తిలకించే విధంగా అభివృద్ధి గ్రామ ప్రజల సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి చెందే అవకాశాలు ఉన్నాయని చెప్పారు.

## వాగు నుంచి ప్రతిరోజు రాత్రి జోరుగా ఇసుక అక్రమ రవాణా

ఇసుక మాఫియా కు ముగింపు ఎప్పుడు

కొల్లాపూర్ మార్చి 15 ప్రజాజ్యోతి ఆదివారం ప్రస్తుతం జోరుగా ఇసుక అక్రమ



రవాణా.శనివారం సెకండ్ సాటర్డే అయినా రాత్రిపూట భారీగా ఇసుక కొల్లాపూర్ నియోజకవర్గంలో ఇతర ప్రాంతాలకు జోరుగా ఇసుక తరలింపు.ప్రతిరోజు భారీగా ఇసుక తరలిస్తున్న పట్టించుకునే నాధులు కరువయ్యారు. ఈరోజు ఆదివారం అయినా సెలవు దినం అయినప్పటికీ ప్రస్తుతం గ్రామంలో రామాపురం చౌటబెట్ల వాగు నుంచి భారీగా ఇసుక త్రవ్వకాలు చేస్తూ రవాణా చేస్తూ విక్రయాలు చేసుకుంటున్నారని ప్రజలు అంటున్నారు. ప్రతిరోజు రాత్రి భారీగా ఇసుక తరలిస్తున్నారని అదేవిధంగా ఉదయం 3 గంటల నుంచి ఇసుక తరలింపు భారీగా తరలిపోతుందని దీనిపై నజర్పెట్టే అధికారులు లేకపోయారని ప్రజలు మండిపడుతున్నారు, నిన్న అనగా సెకండ్ సాటర్డే భారీగా రాత్రిపూట ఇసుక రామాపురం చౌటబెట్ల గ్రామం నుంచి ఇతర ప్రాంతాలకు ఇసుక జోరుగా తరలిస్తున్నారు, మండల కేంద్రాలకు పలు గ్రామాలకు ఇసుక అవసరం ఉన్నవారికి బ్లాక్లో అధిక రేట్లకు విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారని ప్రజలు అంటున్నారు దీనిపై ఇంత దర్జాగా ప్రతిరోజు ఇసుక తరలింపు జరుగుతున్నప్పటికీ సంబంధిత శాఖ అధికారులు ఎందుకు పట్టించుకోవడంలేదని వారి తీరు పట్ల ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు.ప్రస్తుతం ఆదివారం రోజు చౌటపెట్ల రామాపురం వాగుల నుండి జోరుగా ఇసుక ఆక్రమణ జరుగుతుందని దీనిపై ఈ సోషల్ మీడియాలో వైరల్ అయినాక లేక ఇతర పత్రికలో వైరల్ అయినాక కనీసం అధికారులు చలింపు వచ్చి ఆపివేస్తారా లేక సపోర్ట్ చేస్తారా చూడాలని ప్రజలు ఎదురుచూస్తున్నారు.

## మోమినాపూర్ గ్రామంలో ఎద్దులతో బిర్రు బండి లాగుడు పోటీలు

మూడు బహుమతులకు రూ.25000 నగదును గ్రామ సర్పంచ్ గూళ్ళ శ్రీదేవి రవికుమార్ బహుమతిగా ఇచ్చారు

నారాయణపేట జిల్లా మద్దూరు మండల పరిధిలోని మోమినాపూర్ గ్రామంలో ఆదివారం రోజు గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో ఎద్దులతో బిర్రు బండి లాగుడు పోటీలు ఘనంగా నిర్వహించారు.ఈ పోటీలను గ్రామ సర్పంచ్ గూళ్ళ శ్రీదేవి రవికుమార్ ప్రారంభించారు.ఈ బిర్రు బండి లాగుడు పోటీలలో వివిధ గ్రామాల నుండి వచ్చిన 16 జతల



ఎద్దులు పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించాయి.విజేతలకు మొదటి బహుమతిగా రూ.12,000,రెండవ బహుమతిగా రూ.8,000,మూడవ బహుమతిగా రూ.5,000 నగదు మూడు బహుమతులు గ్రామ సర్పంచ్ బహుమతులు అందజేశారు.ఈ



కార్యక్రమంలో దామరగిద్ద మాజీ పిఎసిఎస్ చైర్మన్ ఈదప్ప,గ్రామ పెద్దలు,యువకులు మరియు పరిసర గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని పోటీలను ఆసక్తిగా వీక్షించారు.

## 23 మరియు 24 వ వార్డులలో పర్యటించిన మార్కెట్ కమిటీ చైర్మన్ శివ రెడ్డి

నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి మార్చ్ 15( ప్రజా జ్యోతి) ఎమ్మెల్యే డా చిట్టెం పర్ణిక రెడ్డి గారి ఆదేశాల మేరకు “ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక” లో భాగంగా నారాయణపేట పట్టణంలో 23





మరియు 24 వ వార్డుల్లో పర్యటించిన మార్కెట్ కమిటీ చైర్మన్ శివారెడ్డి గారు. ఈ సందర్భంగా వార్డుల్లో నీటి సమస్యలు, మురుగు కాల్వలు శుభ్రం చేయడం మరియు విద్యుత్ స్తంభాలు వంటి పలు సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఇబ్బంది కలగకుండా ఎప్పటికీ అందుబాటులో ఉంటూ సమస్యలను పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వ్యక్తిగత సహాయకుడు చిట్టెం మాధవ రెడ్డి, పుర కమీషనర్, వార్డు కౌన్సిలర్లు మరియు అధికారులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇంటికి భూమి పూజ చేసిన మున్సిపల్ చైర్పర్సన్ రెడ్డి జ్యోతి సత్యం

కొల్లాపూర్ మార్చి 15 ప్రజాజ్యోతి కొల్లాపూర్ మున్సిపల్ పట్టణ పరిధిలోని 6వ.వార్డులో మున్సిపల్ చైర్ పర్సన్ రెడ్డి జ్యోతి సత్యం ఇందిరమ్మ ఇంటికి భూమి పూజ చేశారు. వార్డుకి చెందిన సూది రెడ్డి అరుణ భర్త రాఘవరెడ్డి ఇంటి నిర్మాణానికి మరియు బరిగల లక్ష్మమ్మ భర్త శేషన్న ఇంటి నిర్మాణానికి మున్సిపల్ చైర్మన్ రెడ్డి జ్యోతి సత్యం కొబ్బరికాయ కొట్టి



భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ రెడ్డి జ్యోతి సత్యం మాట్లాడుతూ. నిరుపేద లబ్ధిదారులు ప్రతి ఒక్కరికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తుందని గతంలో మాదిరిగా కాకుండా ప్రభుత్వం పూర్తి ప్రణాళికంగా,పారదర్శకంగా ఇందిరమ్మ ఇళ్లను ప్రజలకు మంజూరు. ఇందిరమ్మ ఇల్లు రానివారు ఎవరు కూడా అధైర్య పడద్దని ప్రకటనలో తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలన ప్రజా ప్రణాళిక భాగంలో బడుగు బలహీన వర్గాల పేద ప్రజలకు ప్రతి ఒక్కరికి ఇంద్రమ్మ ఇల్లు ఇస్తూ ప్రజలను ఆదుకుంటుంది అని అదేవిధంగా స్థానిక రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు గారి సహకారంతో కొల్లాపూర్ మున్సిపాలిటీలో ప్రతి వార్డులో ప్రజాపాలన ప్రజా ప్రణాళిక ఆధ్వర్యంలో అభివృద్ధి చెందే విధంగా కార్యక్రమాలు సంక్షేమ ఫలాలు ప్రజలకు అందిస్తూ కొల్లాపూర్ మున్సిపాలిటీనీ అభివృద్ధి కృషి చేస్తున్నామని దానికి ప్రజలు తమ ఆదరణ సహకారం అందివాలని కోరారు.కార్యక్రమంలో మాజీ వార్డు కౌన్సిలర్ బరిగలరాముడు యాదవ్, వేణుగోపాల్ యాదవ్. మొల్ల చింతపల్లి మాజీ ఉపసర్పంచ్ శ్రీనివాసులు, ఇందిరమ్మ ఇళ్ల ప్రత్యక్ష అధికారి సత్యం, మెరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## సిసి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి జూపల్లి కృష్ణారావు

చిన్నంబావి, మార్చి 15 (ప్రజాజ్యోతి) చిన్నంబావి మండలం పెద్ద మారూర్ గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆదివారం శంకుస్థాపన చేశారు. ఉపాధి హామీ పథకం (ఎన్ఆర్ఈజీఎస్) నిధులతో రూ.21 లక్షల వ్యయంతో 6వ వార్డులో చేపట్టనున్న సీసీ రోడ్ల పనులను గ్రామ సర్పంచ్ కేతపాగ జయమ్మ, ఉప సర్పంచ్ నరేష్ యాదవ్‌తో కలిసి భూమి పూజ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ గ్రామాల సమగ్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. గ్రామాల్లో మౌలిక వసతులు మెరుగుపరచడం ద్వారా ప్రజల జీవన ప్రమాణాలు పెంపొందించడంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు. అంతర్గత రహదారుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ పెండింగ్‌లో ఉన్న పనులను దశలవారీగా పూర్తి చేస్తున్నామని చెప్పారు.సీసీ రోడ్డు నిర్మాణంలో నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడకూడదని అధికారులకు మంత్రి ఆదేశించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కేతాపాగ జయమ్మ–లక్ష్మయ్య, ఉప సర్పంచ్ నరేష్ యాదవ్ వార్డు నెంబర్లు పురేందర్ నాయుడు పురేందర్ లక్ష్మి కాంగ్రెస్ సీనియర్ నాయకులు, సింగిల్ విండో మాజీ చైర్మన్ బగ్గరి నరసింహారెడ్డి, మాజీ వైస్ చైర్మన్ విద్యాసాగర్,రావు హనుమంతరావు మాజీ సర్పంచ్ కల్వకోల్ ఉషన్నయ్య మాజీ ఎంపిటిసి చంద్రయ్య పి రాజ్ కుమార్ మద్దిలేటి ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# సేవాగుణంతోనే ఉపవాస దీక్షలు

– రిటైర్డ్ డీఎస్పీ ఎస్ ఎం అలీ – రంజాన్ తోఫా పంపిణీ




**ధర్మసాగర్, మార్చి 15 (ప్రజాజ్యోతి) :** పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని పండగ సందర్భంగా మండలంలోని ముప్పారం గ్రామంలోని మైనార్టీ సోదరులకు సర్పంచ్ గుంటిపల్లి రేణుక వెంకట్, రిటైర్డ్ డిఎస్పి ఎస్ ఎం అలీ ఆదివారం రంజాన్ తోఫా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న రిటైర్డ్ డిఎస్పి ఎస్ఎం అలీ మాట్లాడుతూ గ్రామంలోని పేద మైనార్టీ కుటుంబాలు రంజాన్ పండుగను ఘనంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. పవిత్ర రంజాన్ మాసంలో కఠోర ఉపవాస దీక్షలతో పేద ముస్లిం మైనారిటీలు నీతి, న్యాయం నిబద్ధత సేవాగుణంతో ముందుకు సాగుతారని వివరించారు. సందర్భంగా సర్పంచ్ గుంటిపల్లి రేణుక మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో గ్రామంలోని పేద మైనార్టీ వర్గాలను తమ కుటుంబ సభ్యులుగా భావిస్తున్నామని అందుకే మునుపెన్నడూ లేనివిధంగా రంజాన్ తోఫా పంపిణీ చేస్తున్నామని అన్నారు. గ్రామపంచాయతీ అభివృద్ధిలో మైనార్టీల పాత్ర ఉండాలని వచ్చే ఇందిరమ్మ ఇళ్ల జాబితాలో మైనార్టీలకు ఇందిరమ్మ ఇల్లు కూడా కేటాయిస్తామని సర్పంచ్ హామీ ఇచ్చారు. గ్రామ ఉపసర్పంచ్ తాళ్లపల్లి కుమారస్వామి గౌడ్, వార్డు సభ్యులు శ్వేత, కృష్ణవేణి ప్రణీత, నరేడ్ల రాజేష్, కందుకూరి విజయ్ చందర్, ఇంద్రమ్మ కమిటీ సభ్యుడు కోతి సాంబరాజు గౌడ్, మైనార్టీ నాయకులు మహమ్మద్ రఫీ, సలీం పాషా, ఎతరాజుల మల్లయ్య తదితరులు పాల్గొన్నారు

# మల్టీ పర్పస్ వర్కర్లకు ఘన సన్మానం పిపిఈ కిట్లు పంపిణీ



**ఎల్కతుర్తి మార్చ్ 15 (ప్రజాజ్యోతి) :** హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం వల్బాపూర్ గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గ్రామానికి సేవలందిస్తున్న ఎంపీడబ్ల్యూ (మల్టీ పర్పస్ వర్కర్స్) లను ఘనంగా సన్మానించారు. పి పి ఈ కిట్లు పంపిణీ చేశారు. గ్రామ అభివృద్ధికి ప్రజల ఆరోగ్య పరిరక్షణకు పారిశుద్ధ్య కార్యక్రమాల అమలులో కీలక పాత్ర పోషిస్తున్న మల్టీ పర్పస్ వర్కర్ల సేవలను గుర్తిస్తూ ఈ సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ శ్వేత శ్రీనివాస్ మాట్లాడుతూ, గ్రామ ప్రజల ఆరోగ్యం పరిశుభ్రత కోసం ఎంపీడబ్ల్యూలు నిస్వార్థంగా సేవలు అందిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు చేరేలా చేయడంలో వారి పాత్ర ఎంతో ముఖ్యమని కొనియాడారు. అనంతరం ఉప సర్పంచ్ అనిల్ కుమార్, వార్డు సభ్యులు కలిసి మల్టీ పర్పస్ వర్కర్లకు శాలువాలు కప్పి పూలమాలలు వేసి సన్మానించారు. ఈ సందర్భంగా వారు తమ సేవలను మరింత నిబద్ధతతో కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ వార్డు సభ్యులు, గ్రామస్తులు యువకులు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని మల్టీ పర్పస్ వర్కర్లను అభినందించారు. గ్రామ అభివృద్ధి కోసం అందరూ కలిసికట్టుగా పని చేయాలని నాయకులు పిలుపునిచ్చారు.

# ఘనంగా ఫాదర్ కొలంబో 100వ జయంతి వేడుకలు

గ్రామీణ ఆరోగ్య కేంద్రం ప్రారంభం



**ధర్మసాగర్, మార్చి15(ప్రజాజ్యోతి) :** ప్రముఖ సేవామూర్తి ఫాదర్ కొలంబో 100వ జయంతి సందర్భంగా నిర్వహించిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఫాదర్ కొలంబో గ్రామీణ ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వరంగల్ మెత్రాసనా పాలనాధికారి ఫాదర్ విజయ్ పాల్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఫాదర్ విజయ్ పాల్ రెడ్డి మాట్లాడుతూ ఫాదర్ కొలంబో గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, ముఖ్యంగా పేద ప్రజలకు విద్యా, వైద్య సేవలు అందించడంలో విశేష కృషి చేశారని అన్నారు. ఆయన సేవా భావం సమాజానికి ఆదర్శమని, ఆయన ఆశయాలను కొనసాగిస్తూ గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఈ ఆరోగ్య కేంద్రం ఉపయోగపడుతుందని తెలిపారు. మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య మాట్లాడుతూ ఫాదర్ కొలంబో మానవతా దృక్పథంతో సమాజ సేవలో ముందుండి పనిచేశారని కొనియాడారు. ఆయన సేవలను స్మరించుకుంటూ గ్రామీణ ప్రాంత ప్రజలకు వైద్య సేవలు అందించేందుకు ఏర్పాటు చేసిన ఈ ఆరోగ్య కేంద్రం ప్రజలకు ఎంతో మేలు చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫాదర్ కొలంబో మెడికల్ ఇన్స్టిట్యూట్ డైరెక్టర్ ఫాదర్ తరుణ్ రెడ్డి, మెడికేర్ హాస్పిటల్ డైరెక్టర్ ఫాదర్ చిన్నపరెడ్డి, విచారణ గురువులు ఫాదర్ సుధాకర్, వంగలపల్లి సర్పంచ్ భూక్యా మేనక, కరుణాపురం సర్పంచ్ గుర్రపు రీనా ప్రవీణ్, పెద్దపెండ్యాల సర్పంచ్ తోట నాగరాజు, ధర్మాపురం సర్పంచ్ బొమ్మినేని రమాదేవి,నష్కల్ సర్పంచ్ రాజు యాదవ్,ఉప సర్పంచులు, గ్రామ పెద్దలు మరియు విశ్వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ సిబ్బందికి ఘన సన్మానం, పీవీవీ కిట్ల పంపిణీ



**పర్వతగిరి, మార్చి 15 (ప్రజాజ్యోతి) :** పర్వతగిరి మండలం కల్లెడ గ్రామంలో 99వ ప్రజాప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గ్రామ పంచాయతీ సిబ్బందికి శాలువాలతో ఘనంగా సన్మానం చేసి పీవీవీ కిట్లను పంపిణీ చేశారు. గ్రామ అభివృద్ధికి గ్రామ పంచాయతీ సిబ్బంది అందిస్తున్న సేవలను గుర్తిస్తూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ తక్కలపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామాభివృద్ధిలో గ్రామ సిబ్బంది కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. గ్రామంలో పరిశుభ్రత మరియు అభివృద్ధి కార్యక్రమాల్లో వారు చేస్తున్న సేవలు అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు దొమ్మటి రాజు, చిరుత విజయ్, ఆశా వర్కర్లు పసుల రజిత, చిరుత శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న ఎస్‌బీఐ చైర్మన్ శ్రీనివాసులు శెట్టి





**హనుమకొండ మార్చి 15 (ప్రజా జ్యోతి) :** చరిత్ర ప్రసిద్ధిగాంచిన వరంగల్ మహానగరంలో విరాజిల్లుతున్న పరమపావన పుణ్యక్షేత్రం శ్రీ భద్రకాళీ దేవస్థానంను ఆదివారం ఉదయం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చైర్మన్ చల్లా శ్రీనివాసులు శెట్టి కుటుంబ సమేతంగా సందర్శించి అమ్మ వారిని దర్శించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన చైర్మన్‌కు ఆలయ ప్రధాన అర్చకులు భద్రకాళి శేషు, ధర్మకర్తలు ఓరుగంటి పూర్ణచందర్, పాలడుగుల ఆంజనేయులు మంగళవాద్యాలు, వేదస్వస్తితో ఘనస్వాగతం పలికారు. ఈ సంద ర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. పూజానంతరం ఆలయ మహామండపం లో ప్రధాన అర్చకులు భద్రకాళి శేషు ఆధ్వర్యం లో వేదపండితులు, అర్చకులు మహదాశీర్వచనం నిర్వహించి అమ్మవారి శేషవస్త్రాలు బహూకరించి ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్‌బీఐ సీజీఎం, డీజీఎం, ఏజీఎంలు, బ్రాంచి మేనేజర్లు తదితరులు పాల్గొన్నారు. ఇదే సందర్భంలో మెయిన్ రోడ్డులో గల భద్రకాళీ అమ్మవారి ఆర్చ్ గేటుకు రంగులు వేయించేందుకు సుమారు రూ. 1.20 లక్షల వ్యయంతో పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. దేవాలయ ధర్మకర్త మూగా శ్రీనివాసరావు తనయుడు మూగా శ్రీధర్ ముందుకు వచ్చి ఆదివారం పెయింటర్‌కు అడ్వాన్స్ చెల్లించారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్త తొనుపునూరి వీరన్న తదితరులు పాల్గొన్నారు. ఈ విషయాన్ని దేవస్థాన కార్యనిర్వహణాధికారి రామల సునీత తెలిపారు.

# వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే చేతుల మీదుగా పరాభవ నామ ఉగాది పంచాంగం ఆవిష్కరణ

– బ్రాహ్మణ సేవా సమితి గంగు ఉపేంద్ర శర్మ ఆధ్వర్యంలో



**హనుమకొండ మార్చి15 (ప్రజా జ్యోతి) :** బ్రాహ్మణ సేవా సమితి ఆధ్వర్యంలో పరాభవ నామ సంవత్సర ఉగాది పంచాంగాన్ని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం లో బ్రాహ్మణ సేవా సమితి వ్యవస్థాపకులు గంగు ఉపేంద్ర శర్మ, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అయిన వోలు వెంకట సత్య మోహన్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుదిమల్ల శ్రీనివాసాచార్యులు, లలిత గాయత్రి సేవా సహకార సంస్థ నాయకులు చకిలం సుధాకర్ రావు, పంచాంగ సిద్ధాంతకర్త వి.బాలకృష్ణ శర్మ, దశమహావిద్య ఉపాసకులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ పంచాంగ కర్తలు ప్రజల శ్రేయస్సు దృష్ట్యా మేలుకోరి మనోభీష్టాలు నెరవేరే విధంగా పం చాంగాలను రూపొందించాలని సూచించారు. పండుగల విషయంలో విభిన్న అభిప్రాయాలు ఉండకుండా చూసుకోవాలని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమైన పం డుగలుగా సమ్మక్క సారలమ్మ జాతర, బతుకమ్మ పండుగ, దసరా వంటి ఉత్సవాలకు ప్రత్యేక ప్రాముఖ్యత ఉందని పేర్కొన్నారు. అయినవోలు వెంకట సత్య మోహన్ మాట్లాడుతూ పంచాంగ సిద్ధాంతులు ఒక వేదికపై సమావేశమై కాలాను గుణంగా ముహూర్తాలు, పండుగల తేదీల విషయంలో ఏకాభిప్రాయంతో నిర్ణయాలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రస్తుతం అవగాహన లోపంతో ప్రజల్లో గందరగోళం ఏర్పడుతోందని తెలిపారు. రాష్ట్ర స్థాయిలో ఉన్న సిద్ధాంతులు, పంచాంగ కర్తలు గ్రామాల్లో ఉన్న పురోహితులతో సంప్రదించి నిర్ణయాలు తీసు కోవాలని సూచిం చారు. గంగు ఉపేంద్ర శర్మ మాట్లాడుతూ.. విశ్వబ్రాహ్మణులు, చాత్తాద శ్రీవైష్ణవులు, పద్మ పురోహితులు తదితర వర్గాలు కూడా పంచాం గాలను ముద్రిస్తున్నారని, వారి అభిప్రాయాలను కూడా గౌరవిస్తూ రాష్ట్ర సిద్ధాంతులు పరిగణలోకి తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. హిందువుల పండుగల విషయంలో అభిప్రాయ భేదాలు లేకుండా పంచాంగాలు రూపొందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ సేవా సమితి సభ్యులు, పండితులు, పురోహితులు తదితరులు పాల్గొన్నారు.

# హెచ్ఐవీపై మౌనం.... ఆరోగ్య శాఖ నిర్లక్ష్యమా..?

– హెచ్ఐవీ అవగాహనకు తాళం.... పర్వతగిరి పీహెచ్‌సీ మౌనం..!

– ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు ఉన్నా గ్రామాల్లో కనిపించని అవగాహన కార్యక్రమాలు

– అధికారుల నిర్లక్ష్యంపై ప్రజల ప్రశ్నలు






**పర్వతగిరి, మార్చి 15 (ప్రజాజ్యోతి) :** ప్రాణాంతక వ్యాధిగా గుర్తింపు పొందిన హెచ్ఐవీపై ప్రజలకు అవగాహన కల్పించడం ఆరోగ్య శాఖ ప్రధాన బాధ్యత. అయితే వరంగల్ జిల్లా పర్వతగిరి మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఈ అవగాహన కార్యక్రమాలు పూర్తిగా కనుమరుగైనట్లు పరిస్థితులు కనిపిస్తున్నాయి. గ్రామాల్లో హెచ్ఐవీ వ్యాధి వ్యాప్తి మార్గాలు, నివారణ చర్యలు, పరీక్షల అవసరం వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించాల్సిన ఆరోగ్య సిబ్బంది ఈ విషయంలో పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వం తరచూ హెచ్ఐవీ నియంత్రణ కోసం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని సూచిస్తున్నప్పటికీ, పర్వతగిరి మండలంలో మాత్రం అలాంటి కార్యక్రమాలు ఎక్కడా కనిపించకపోవడం ఆశ్చర్యానికి గురి చేస్తోంది. గ్రామ సభలు, పాఠశాలలు, యువజన సంఘాలు వంటి వేదికలలో అవగాహన కార్యక్ర మాలు నిర్వహించడం ద్వారా ప్రజలకు సరైన సమాచారం అందించాల్సిన బాధ్యత ఆరోగ్య శాఖపై ఉంది. కానీ ఇప్పటివరకు అలాంటి కార్యక్రమాలు నిర్వహించిన దాఖలాలు కనిపించకపోవడం పట్ల ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. దేశవ్యాప్తంగా హెచ్ఐవీ నియంత్రణ కోసం (నేషనల్ ఎయిడ్స్ కంట్రోల్ ఆర్గనైజేషన్) ఆధ్వర్యంలో అనేక కార్యక్రమాలు అమలు జరుగుతున్నాయి. రాష్ట్ర స్థాయిలో (తెలంగాణ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ) ద్వారా కూడా గ్రామ స్థాయిలో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సూచనలు ఉంటాయి. అయినప్పటికీ పర్వతగిరి మండలంలో మాత్రం ఈ కార్యక్రమాలు కనిపించకపోవడం ఆరోగ్య శాఖ పనితీరుపై అనుమానాలకు తావిస్తోంది. హెచ్ఐవీ వంటి ప్రాణాంతక వ్యాధిపై సరైన అవగాహన లేకపోతే సమాజంలో ప్రమాదకర పరిస్థితులు తలెత్తే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ నేపథ్యంలో పర్వతగిరి పీహెచ్‌సీ అధికారులు ఇప్పటికైనా స్పందించి మండల వ్యాప్తంగా హెచ్ఐవీ అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. అలాగే ఈ విషయంలో జరిగిన నిర్లక్ష్యంపై ఉన్నతాధికారులు విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# క్యాన్సర్ బాధితుడికి ఐదు లక్షల ఎల్‌ఓసి అందజేసిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

ఆపదలో అండగా నిలిచిన ప్రజా ప్రతినిధికి కుటుంబ సభ్యుల కృతజ్ఞతలు



**పర్వతగిరి, మార్చి 15 (ప్రజాజ్యోతి) :** వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం దౌలత్‌నగర్ బాజీ తండాకు చెందిన మలోత్ పరమేష్ క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న నేపథ్యంలో ఆయన కుటుంబానికి ఆర్థికంగా అండగా నిలిచేందుకు వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ప్రత్యేక చొరవ తీసుకున్నారు. పరమేష్ చికిత్స కోసం హైదరాబాద్‌లోని ఎంఎన్‌జే క్యాన్సర్ ఆసుపత్రిలో వైద్యం పొందేందుకు అవసరమైన రూ.5,00,000/- (ఐదు లక్షలు) విలువైన ఎల్‌ఓసీ (లెటర్ ఆఫ్ క్రెడిట్) కాపీని ఆదివారం హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే నివాస క్యాంపు కార్యాలయంలో బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. పర్వతగిరి మండలం దౌలత్‌నగర్ బాజీ తండాకు చెందిన మలోత్ పరమేష్ కొంతకాలంగా క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ చికిత్స పొందుతున్నారు. కుటుంబ పరిస్థితులు ఆర్థికంగా బలహీనంగా ఉండటంతో వైద్య చికిత్స కొనసాగించడం కష్టంగా మారింది. ఈ విషయాన్ని స్థానిక నాయకులు ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు దృష్టికి తీసుకెళ్లగా ఆయన వెంటనే స్పందించి బాధితుడికి ప్రభుత్వం ద్వారా అందే వైద్య సహాయం పొందేందుకు చర్యలు తీసుకున్నారు. ఈ క్రమంలో హైదరాబాద్‌లోని ఎంఎన్‌జే క్యాన్సర్ ఆసుపత్రిలో చికిత్స పొందేందుకు రూ.5 లక్షల విలువైన ఎల్‌ఓసీ కాపీని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం పేదలు, నిరుపేదలు వైద్య చికిత్సల కోసం ఇబ్బందులు పడకుండా ప్రభుత్వం అన్ని విధాలుగా సహకారం అందిస్తోందన్నారు. తమ నియోజకవర్గ ప్రజలకు ఆరోగ్య సంబంధిత సమస్యలు ఎదురైతే తన దృష్టికి తీసుకొస్తే పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ప్రజల కష్టసుఖాల్లో అండగా నిలవడం ప్రజాప్రతినిధిగా తన బాధ్యత అని పేర్కొన్నారు.

ఎమ్మెల్యే సహకారంతో చికిత్సకు అవసరమైన ఆర్థిక సహాయం లభించడంతో బాధిత కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు. తమ సమస్యను గుర్తించి తక్షణమే స్పందించి సహాయం అందించిన ఎమ్మెల్యే నాగరాజు కి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహమ్మద్ అయూబ్, స్థానిక పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# హమాలీ మహా గర్జన

– కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది
– మంత్రి సీతక్క



**హనుమకొండ జిల్లా ప్రతినిధి, మార్చి 15, (ప్రజా జ్యోతి) :** హనుమకొండ బాలసముద్రంలోని హయగ్రీవాచారి మైదానంలో తెలంగాణ హమాలీ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన హమాలీ మహా గర్జన కార్యక్రమం ఘనంగా జరిగింది. కార్యక్రమానికి రాష్ట్ర మంత్రి ధనసరి అనసూయ (సీతక్క), వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరామ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. రాష్ట్రంలోని పలు ప్రాంతాల నుంచి భారీ సంఖ్యలో హమాలీ కార్మికులు పాల్గొని ఐక్యతను చాటుకున్నారు. కార్యక్రమానికి ముందు అంబేద్కర్ జంక్షన్ నుంచి హమాలీలు భారీ ర్యాలీగా బయలుదేరారు. ర్యాలీ ప్రారంభానికి ముందు ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. అంబేద్కర్ జంక్షన్ నుంచి ప్రారంభమైన ర్యాలీ నగరంలోని ప్రధాన రహదారుల మీదుగా సాగి హయగ్రీవాచారి మైదానానికి చేరుకుంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ సమాజ అభివృద్ధిలో కార్మికుల పాత్ర కీలకమని అన్నారు. హమాలీల సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించి పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. హమాలీల సంక్షేమం కోసం సీడీఎఫ్ నిధుల ద్వారా రూ.20 లక్షలు విడుదల చేస్తానని ప్రకటించారు. మంత్రి సీతక్క మాట్లాడుతూ హనుమకొండ కేంద్రంలో హమాలీలకు భూమి కేటాయించడంలో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి చేసిన కృషిని అభినందించారు. హమాలీలు చెమటోడ్చి కష్టపడి జీవనం సాగిస్తున్నారని పేర్కొన్నారు. హమాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు, హెల్త్ కార్డులు, ఇన్సూరెన్స్ వంటి అంశాలపై ప్రభుత్వంతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా మండల కేంద్రాల్లో హమాలీ సంఘాలకు భూమి కేటాయించే దిశగా చర్యలు తీసుకుంటామని చెప్పారు. కార్యక్రమంలో రచయిత మిట్టపల్లి సురేందర్, గాయకులు చుక్క రామ్ నర్సయ్య, హమాలీ సంఘ రాష్ట్ర అధ్యక్షుడు గుంటి సామ్రాజ్యం, ప్రధాన కార్యదర్శి వెంకట్ రెడ్డి, కార్మికులు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# రామాలయం పేరు చెప్పి మట్టి దందా

- ఎర్రగుంట చెరువులో జేసీబీలతో మట్టి తవ్వకం
- అనుమతులు ఎక్కడ?
- చెరువు మట్టి కమర్షియల్ అక్రమ ఇళ్ల నిర్మాణాలకు తరలింపు
- అధికారుల మౌనం ఎందుకు?
- పర్మిషన్ ఉందని చెప్పి ట్రాక్టర్లతో మట్టి తరలింపు
- చెరువుల పరిరక్షణ నిబంధనలు ఎక్కడ? మేడారం చెరువులో అక్రమ తవ్వకాలు
- రాముడి గుడి పేరుతో మట్టి వ్యాపారం జరుగుతోందా అనే అనుమానాలు



**ఏటూర్ నాగారం మార్చి 15 ప్రజా జ్యోతి :** ఏటూర్ నాగారం మండలంలోని మేడారం శివారు గ్రామ పరిధిలో ఎర్ర కుంట చెరువులో అక్రమ మట్టి తవ్వకాల వ్యవహారం వివాదాస్పదంగా మారింది. రామాలయం గుడి పనుల కోసం పర్మిషన్ తీసుకున్నామని చెబుతూ కొందరు వ్యక్తులు ఎర్రగుంట చెరువు వద్ద జేసీబీ యంత్రాలతో పెద్దఎత్తున మట్టి తవ్వుతున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు.

**చెరువు నుంచి తీసిన మట్టిని ట్రాక్టర్ల ద్వారా ఏటూర్ :** నాగారం ప్రాంతంలోని ఎన్నారై గృహాల వద్దకు తరలించి మట్టి పోస్తున్నట్లు సమాచారం. అయితే చెరువు నుంచి మట్టి తవ్వేందుకు అధికారిక అనుమతులు ఉన్నాయా లేదా అనే విషయంలో స్పష్టత లేకపోవడంతో స్థానికుల్లో అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. గ్రామస్తుల సమాచారం ప్రకారం ఎర్ర గుంట చెరువు వద్ద ఎలాంటి అధికార అనుమతులు లేకుం డానే జేసీబీ యంత్రాలతో మట్టి తవ్వకాలు కొనసాగుతు న్నాయని చెబుతున్నారు. చెరువుల నుంచి మట్టి తీయాలంటే సంబంధిత శాఖల అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాల్సి ఉంటుందని వారు పేర్కొంటున్నారు. ఇప్పటికీ ఈ వ్యవహా రంపై సంబంధిత అధికారులు స్పందించకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. చెరువు మట్టి తవ్వకాల వెనుక ఎవరి అనుమతులు ఉన్నాయి? రామాలయం పేరుతో మట్టి తవ్వి ఇతర ప్రాంతాల్లో ఉపయోగిస్తున్నారా? అనే ప్రశ్నలు స్థానికంగా చర్చనీయాంశంగా మారాయి. ఈ విషయంపై సంబంధిత అధికారులు స్పందించి, అక్రమ మట్టి తవ్వకాలు జరుగుతున్నాయా లేదా అనే విషయాన్ని విచారించి తగిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఎర్రగుంట చెరువు వద్ద జేసీబీలతో మట్టి తవ్వకం

**రామాలయం పనుల పేరుతో మట్టి తరలింపు :**

ఎన్నారై ఇండ్లు. కమర్షియల్ అక్రమ ఇల్ల నిర్మాణాల వద్ద మట్టి డంపింగ్ అధికారుల స్పందించకపోవడంపై అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపిన 230 మందిపై కేసులు

– రూ.21.60 లక్షల జరిమానా.. 14 మందికి జైలు శిక్ష సిపి వెల్లడి..



**నిజామాబాద్ రూరల్: మార్చి, 15 (ప్రజా జ్యోతి):** నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటున్నారు. ఇందులో భాగంగా నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ డివిజన్లతో పాటు ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ల పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ల సమీప ప్రాంతాల్లో ప్రత్యేక వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ నెల 9 నుంచి 14 తేదీ వరకు నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో మొత్తం 230 మందిపై కేసులు నమోదు చేసినట్లు పోలీస్ అధికారులు తెలిపారు. పట్టుబడిన వారందరినీ సంబంధిత కోర్టుల్లో హాజరుపరచగా కోర్టు రూ.21.60 లక్షల జరిమానా విధించింది. అలాగే నిబంధనలు ఉల్లంఘించిన 14 మందికి వారం రోజుల పాటు జైలు శిక్ష విధించబడినట్లు నిజామాబాద్ సిపి పి. సాయి చైతన్య, ఐపీఎస్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు మద్యం సేవించి వాహనాలు నడపకూడదని, వాహనదారులు తమ వాహనాలకు సంబంధించిన పత్రాలు తప్పనిసరిగా వెంట ఉంచుకోవాలని సూచించారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని ఆయన పేర్కొన్నారు.

## నూతన సర్పంచ్‌గా ఎన్నికైన 100 రోజుల సందర్భంగా జిపి వర్కర్స్‌కు సన్మానం




**ఇందల్వాయి మార్చి 15 (ప్రజా జ్యోతి):** ఇందల్వాయి గ్రామ పంచాయతీలో నూతన సర్పంచ్‌గా బాధ్యతలు స్వీకరించిన తర్వాత 100 రోజులు పూర్తి కావడంతో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఉత్తమంగా పనిచేసిన జిపి వర్కర్స్‌ను "ది బెస్ట్ వర్కర్స్"గా గుర్తించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గంగమని గంగారాం మాట్లాడుతూ గ్రామ అభివృద్ధిలో జిపి వర్కర్స్ పాత్ర ఎంతో ముఖ్యమని తెలిపారు. గ్రామ పరిశుభ్రత, అభివృద్ధి కార్యక్రమాలు సక్రమంగా కొనసాగేందుకు వారు కృషి చేస్తున్నారని కొనియాడారు. వారి సేవలను గుర్తిస్తూ వారిని సన్మానించడం ఆనందంగా ఉందన్నారు. ఉప సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ పనులు సమర్థవంతంగా సాగేందుకు జిపి వర్కర్స్ నిబద్ధతతో పనిచేస్తున్నారని ప్రశంసించారు. భవిష్యత్తులో కూడా ఇదే విధంగా గ్రామ అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్లు పాల్గొని జిపి వర్కర్స్‌కు శాలువాలు కప్పి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో సున్నం నాగేష్ మాదిరి గంగారం. వినోద్ ఎం సాయిలు బాలయ్య సాయిలు గ్రామ పంచాయతీ సిబ్బంది, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ సిబ్బందికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించిన వైద్య సిబ్బంది




**బాన్సువాడ ఆర్ సి మార్చ్ 15 ప్రజా జ్యోతి** బీర్కూరు మండల కేంద్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక లో భాగంగా బీర్కూర్ మండలం కు,సంబంధించిన గ్రామపంచాయతీ సిబ్బందికి ఆరోగ్య పరీక్షలు, టెస్టులు, చేసి వారికి మందులు పంపిణి చేశారు శిబిరం లో రవీందర్ సి హెచ్ ఓ ప్రీతీ ఎంఎల్ హెచ్ పి. విట్టల్. ఎల్ టిగంగామని. ఎ ఎన్ ఎం లు పద్మాలత, సునీత, జాన్సీ, లక్ష్మి, జ్యోతి లు పాల్గొన్నారు 39 మంది సిబ్బంది కి పరీక్షలు చేశార సిహెచ్ఓ రవీందర్ తెలిపారు.

## ప్రజావాణి దరఖాస్తుల స్వీకరణలో మార్పులు

– జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



**కామారెడ్డి ప్రతినిధి మార్చి 15. (ప్రజాజ్యోతి)** జనాభా గణన 2027 సందర్భంగా అధికారులకు శిక్షణ కార్యక్రమాల నిర్వహణ సందర్భంగా సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి సంబంధించి దరఖాస్తుల స్వీకరణ విధానంలో మార్పులు చేసినట్లు జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు. నేటి సోమవారం ప్రజావాణి కి సంబంధించిన దరఖాస్తులను కలెక్టరేట్ లోని 25 నెంబర్ గదిలో స్వీకరించడం జరుగుతుందని పేర్కొన్నారు.

## కొండెక్కిన కోడి కూర ధర

మటన్‌తో పోటీ పడుతున్న చికెన్

**నిజామాబాద్ రూరల్: మార్చి, 15 (ప్రజా జ్యోతి)** వేసవికాలం ప్రారంభంతో పాటు పెళ్లిళ్ల సీజన్ రావడంతో కోడి కూర ధరలు అమాంతం పెరిగాయి. ఆదివారం మార్కెట్‌లో కిలో చికెన్ ధర రూ.300కు చేరుకోవడంతో మాంసాహార ప్రియులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. సాధారణంగా రూ.200 నుంచి రూ.240 మధ్య లభించే చికెన్ ధర ఒక్కసారిగా పెరగడం వినియోగదారులపై భారంగా మారింది. పెళ్లిళ్లు, శుభకార్యాలు అధికంగా ఉండటం, అలాగే ఆదివారం రోజున మాంసాహారం తీసుకునే వారి సంఖ్య ఎక్కువగా ఉండటంతో చికెన్‌కు భారీగా డిమాండ్ పెరిగిందని వ్యాపారులు చెబుతున్నారు. డిమాండ్‌కు అనుగుణంగా సరఫరా లేకపోవడం వల్ల ధరలు పెరిగాయని వారు పేర్కొంటున్నారు. ఇటీవల వరకు మటన్ ధరలే ఎక్కువగా ఉండగా, ఇప్పుడు చికెన్ ధరలు కూడా మటన్‌తో పోటీ పడుతున్నాయని వినియోగదారులు అంటున్నారు. ధరలు మరింత పెరిగే అవకాశముందని కొంతమంది వ్యాపారులు అభిప్రాయ పడుతున్నారు. చికెన్ ధరలు పెరగడంతో సాధారణ ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తూ, ధరలను నియంత్రించేందుకు సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## పారిశుద్ధ కార్మికులకు శానిటేషన్ కిట్లు ఆరోగ్య పరీక్షలు



**నిజామాబాద్ రూరల్: మార్చి 15 (ప్రజా జ్యోతి):** సిరికొండ మండలంలోని కొండాపూర్ గ్రామంలో పారిశుద్ధ కార్మికుల కోసం ఆదివారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గ్రామ సర్పంచ్ మానస శ్రీధర్, వార్డు సభ్యుల ఆధ్వర్యంలో పారిశుద్ధ కార్మికులకు శానిటేషన్ కిట్లను పంపిణీ చేయడంతో పాటు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. గ్రామాల్లో పరిశుభ్రతను కాపాడడంలో పారిశుద్ధ కార్మికులు కీలక పాత్ర పోషిస్తున్నారని ఈ సందర్భంగా సర్పంచ్ మానస శ్రీధర్ తెలిపారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రతిరోజూ శ్రమించే పారిశుద్ధ కార్మికులు తమ ఆరోగ్యాన్ని కూడా సమానంగా కాపాడుకోవడం చాలా అవసరమని అన్నారు. వారి భద్రతను దృష్టిలో పెట్టుకొని శానిటేషన్ కిట్లు అందజేసి, వైద్య సిబ్బంది ద్వారా ఆరోగ్య పరీక్షలు నిర్వహించామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది పారిశుద్ధ కార్మికులకు వ్యక్తిగత పరిశుభ్రత, రోగాల నివారణ, ఆరోగ్య సంరక్షణపై అవగాహన కల్పించారు. గ్రామంలో పరిశుభ్రతను పాటించడం ద్వారా వ్యాధులను నివారించవచ్చని కూడా సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మానస శ్రీధర్, ఉపసర్పంచ్ రాజేశ్వర్ గౌడ్, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి, ఏఎన్ఎం, ఆశా వర్కర్లు, పంచాయతీ సిబ్బంది మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రజా పాలనలో భాగంగా పారిశుద్ధ కార్మికులకు సన్మానం



**మెండోరా: మార్చి /15 (ప్రజా జ్యోతి):** మెండోరా మండల కేంద్రంలో నిర్వహిస్తున్న ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా 15వ రోజు ఆదివారం గ్రామపంచాయతీకి చెందిన పారిశుద్ధ కార్మికులను ఘనంగా సన్మానించారు. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుతూ ప్రజలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని కల్పించడంలో పారిశుద్ధ కార్మికులు చేస్తున్న సేవలు ప్రశంసనీయమని గ్రామ సర్పంచ్ బుట్టడి ప్రమోద్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా పారిశుద్ధ కార్మికులకు శాలువాలు కప్పి సన్మానించారు. గ్రామ అభివృద్ధిలో పారిశుద్ధ కార్మికుల పాత్ర ఎంతో కీలకమని, వారి సేవలను గుర్తించి ప్రోత్సహించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పంచాయతీ సెక్రెటరీ రాజ్ కుమార్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు గంగారెడ్డి, శ్రీనివాస్, శంకర్, రాజు, కారోబార్ చిరంజీవి, కంప్యూటర్ ఆపరేట్ రాకేష్,తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తలను పరామర్శించిన మాజీ ఎంపీ బీబీ పాటిల్



**బాన్సువాడ ఆర్ సి మార్చ్ 15 ప్రజా జ్యోతి** బాన్సువాడ పట్టణంలో ఇటీవల జరిగిన సంఘటనల నేపథ్యంలో బీజేపీ నాయకులు, హిందూ యువకులను అక్రమంగా అరెస్టు చేసి జైలుకు పంపిన విషయమై పార్టీ అధిష్టానం బెయిల్ కొరకు ప్రయత్నించి, బెయిల్ పై విడుదలైన పార్టీ కార్యకర్తలను ఆదివారం మాజీ ఎంపీ బీబీ పాటిల్ కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా జరిగిన సంఘటనకు సంబంధించిన పూర్తి వివరాలను తెలుసుకొని వారికి మనోధైర్యాన్ని కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధర్మం కోసం పాటుపడే వారికి ఇటువంటి ఇబ్బందులు ఎదురవుతాయని అన్నారు. కార్యకర్తలు ఎలాంటి భయపడకుండా ధైర్యంగా ముందుకు సాగుతూ సమాజానికి న్యాయం జరిగేలా కృషి చేయాలని సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాటం చేస్తే ప్రజలు తప్పకుండా గుర్తుంచుకుంటారని తెలిపారు. కార్యకర్తలు పార్టీ సిద్ధాంతాలను కాపాడుతూ ప్రజల కోసం సేవ చేయాలని, పార్టీ ఎల్లప్పుడూ కార్యకర్తలకు అండగా ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కోణాల గంగారెడ్డి,పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పోతుల బోగుడ శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి ఇంద్రసేనారెడ్డి,జిల్లా కార్యదర్శి శంకర్ గౌడ్, నాయకులు కోనేరు శశాంక్, బాన్సువాడ మున్సిపల్ కౌన్సిలర్ గజ్జల మహేష్ జిల్లా కౌన్సిల్ సభ్యులు తుప్తి శివప్రసాద్, మాజీ అసెంబ్లీ కన్వీనర్ గుడుగుడ్ల శ్రీనివాస్ రుద్రూర్ మండల అధ్యక్షులు హరి బీర్కూరు మండల అధ్యక్షులు సాయికిరణ్ పాశం భాస్కర్ రెడ్డి చీకట్ల రాజు కొండని గంగారం అర్సపల్లి సాయిరెడ్డి, మోహన్ రెడ్డి,, సున్నం సాయిలు పార్టీ కార్యకర్తలు, హిందూ యువకులు తదితరులు పాల్గొన్నారు.

## నాగపూర్‌లో పంచాయతీ సిబ్బందికి సన్మానం




**కమ్మర్‌పల్లి మార్చ్ 15,ప్రజా జ్యోతి.** ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నాగపూర్ గ్రామపంచాయతీ సిబ్బందినీ శాలువాలతో సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో సర్పంచ్ కంపదండి అశోక్ ఉపసర్పంచ్ ఉల్లెంగల శశిధర్ మరియు వార్డ్ సభ్యులు ఇంచార్జ్ కార్యదర్శి అజయ్ మరియు ఫ్ఏ, వి ఓ ఏ ఆశ వర్కర్ లు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ధర్పల్లి గొర్ల మందపై వీధి కుక్కల దాడి

మూడు గొర్రెలు మృతి



**ధర్పల్లి:మార్చి/15 (ప్రజా జ్యోతి)** ధర్పల్లిలో కొత్త బస్టాండ్ ఏరియాలో గల గొర్లమంద పై తెల్లవారుజాము మూడు గంటలకు పాలెపు నడిపి సాయిలు అనే వ్యక్తి గొర్రెల మందలోకి వీధి కుక్కలు చొరబడి సుమారుగా 10 ,12 గొర్రెల పై దాడి చేశాయి అందులో మూడు గొర్రెలు అక్కడికక్కడే మృతి చెందినట్లు ఆరు గొర్రెలకు తీవ్ర గాయాలు అయినట్టు ఆర్థికంగా చాలా నష్టం జరిగినట్టు తనకు నష్టపరిహారం అందించాలని ప్రభుత్వా పెద్దలను కోరుతున్నాడు.

## లింబూర్ గ్రామంలో పారిశుధ్య కార్మికులకు సన్మానం




**డోంగ్లి మండలం మార్చి 15 (ప్రజాజ్యోతి)** గ్రామ పరిశుభ్రతలో పారిశుధ్య కార్మికుల పాత్ర వెలకట్టలేనిదని కామారెడ్డి జిల్లా డోంగ్లి మండలం లింబూర్ గ్రామంలో గ్రామ సర్పంచ్ సుజాత శివారెడ్డి కొనియాడారు. ఆదివారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో పారిశుధ్య కార్మికులను పాలకవర్గ సభ్యులతో కలిసి ఆమె ఘనంగా సన్మానించారు. గ్రామాన్ని ఆరోగ్య వంతంగా ఉంచేందుకు అహర్నిశలు శ్రమిస్తున్న కార్మికులను ప్రతి ఒక్కరూ గౌరవించాలని సూచించారు,ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సంతోష్, వార్డ్ నంబర్ గౌలే శంకర్,గ్రామ పంచాయతీ సెక్రటరీ శశిధర్, పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ సిబ్బందికి సన్మానం



**బీబీపేట్ మండల్ ప్రజా జ్యోతి మార్చి 15** బీబీపేట మండలం లోని మందాపూర్ గ్రామంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా మాందాపూర్ గ్రామపంచాయతీ సిబ్బందికి శాలువాలతో సన్మానం చేయడం జరిగింది. మరియు హెల్త్ క్యాంపు ఏర్పాటు చేసి వారికి ఆరోగ్య పరీక్షలు చేయించడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ హరీష్ యాదవ్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ సిబ్బంది చేసే సేవలు మాటల్లో చెప్ప లేమని వారి సేవలను కొనియాడారు. ఇట్టి కార్యక్రమంలో సర్పంచ్ హరీష్ యాదవ్, గ్రామపంచాయతీ కార్యదర్శి గంగు భాయ్, ఉపసర్పంచ్ సంతోష్, మరియు వార్డ్ సభ్యులు, గ్రామ పంచాయతీ సిబ్బంది, వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## సిర్నూర్ గ్రామంలో సామాజిక తనిఖీ గ్రామ సభ



**డోంగ్లి మండలం (ప్రజాజ్యోతి) 15 మార్చి** కామారెడ్డి జిల్లా డోంగ్లి మండలం సిర్పూర్ గ్రామ పంచాయతీలో 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి నిర్వహించిన సామాజిక తనిఖీ ఆదివారం ముగిసింది. గ్రామ సభలో బీఆర్పీ సాయికుమార్ తనిఖీ నివేదికను (ఋఖీ) చదివి వినిపించారు. క్షేత్రస్థాయిలో ఉపాధి హామీ పనుల నాణ్యతను నిశితంగా పరిశీలించినట్లు బీఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గజానంద్ పటేల్, పంచాయతీ కార్యదర్శి, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

# జనాభా గణనను సమర్థవంతంగా నిర్వహించాలి

– అదనపు కలెక్టర్ విక్టర్




**కామారెడ్డి ప్రతినిధి మార్చి 15. (ప్రజాజ్యోతి)** 2026 సెన్సస్--2027 కు సంబంధించిన దశ--1 గృహ జాబితా, గృహ గణన (హెచ్ఎల్వో) కార్యక్రమం నిర్వహణకు సంబంధించి జిల్లా స్థాయి/సబ్ డివిజన్ స్థాయి/ఛార్జ్ స్థాయి అధికారులకు ఆదివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ వి.విక్టర్ ఆద్వర్యం లో శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. తెలంగాణ సెన్సస్ ఆపరేషన్స్ డైరెక్టర్ సూచనల మేరకు రాష్ట్రవ్యాప్తంగా గృహ జాబితా, గృహ గణన కార్యక్రమం 2026 మే 11 నుండి ప్రారంభం కానున్న నేపథ్యంలో ఎన్యూమరేటర్లు,సూపర్‌వైజర్ల కు శిక్షణ సందర్భంగా జిల్లా/ఉపజిల్లా అధికారులు, ఛార్జ్ అధికారులు, ఛార్జ్ క్లర్కులు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ ట్రైనర్లు వంటి జనాభా గణన 2027 విధులకు కేటాయించిన అధికారులకు ముందస్తుగా శిక్షణ ఇవ్వడం జరుగుతున్నదని అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లాలోని జిల్లా సబ్-డివిజనల్ అధికారులు, ఛార్జ్ అధికారులకు లెవల్--1 శిక్షణా కార్యక్రమం 15.03.2026 నుండి 17.03.2026 వరకు నిర్వహించడం జరుగుతుందని ఈ శిక్షణ కార్యక్రమం ఐడిఓసి లోని సమావేశ మందిరంలో 3 రోజులపాటు 15 నుండి 17 వరకు ప్రతి రోజు ఉదయం 9:30 గంటల నుండి సాయంత్రం 6:00 గంటల వరకు శిక్షణ కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. అదనపు జిల్లా సెన్సస్ అధికారి, సబ్-డివిజనల్ జిల్లా సెన్సస్ అధికారులు, ఛార్జ్ సెన్సస్ అధికారులు , అదనపు ఛార్జ్ సెన్సస్ అధికారులుగా నియమించబడిన అధికారులు ఈ శిక్షణలో దిశా నిర్దేశం చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జనాభా లెక్కల గణన ప్రక్రియ ను సమర్థవంతంగా నిర్వహించాలని, ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాలు , మౌలిక వసతుల ప్రణాళికలను ఖచ్చితమైన జనగణన గణాంకాలు పునాదిగా ఉంటాయని తెలిపారు. జనాభా గణన ను సాంకేతిక పరిజ్ఞానంతో డిజిటల్ పద్ధతిలో పారదర్శకంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. మొత్తం 33 అంశాలపై సమగ్ర సమాచారం సేకరించబడుతుందనిమొదటి దశలో గృహాలు, భవనాలు, కుటుంబ వివరాలు, రెండో దశలో వ్యక్తిగత వివరాలు నమోదు చేస్తారని తెలిపారు. అధికారులు, ఎన్యూమరేటర్లు సమన్వయంతో పనిచేసి నిర్ణీత కాలపరిమితి లో జనాభా గణన ను పూర్తి చేయాలని ఆయన సూచించారు. శిక్షణలో అదనపు కలెక్టర్ మధుమోహన్, సబ్ కలెక్టర్ కిరణ్మయి, సీఈఓ చందర్, ఆర్డిఓ వీణ, సిపిఓ రఘునందన్, జిల్లాలోని సంబంధిత అధికారులు, తహశీల్దార్లు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు ఇతర సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

### శనగల కొనుగోలు
## కేంద్రాల కోసం రైతుల ఎదురుచూపులు

- కేంద్రాలు ప్రారంభం కాక దళారులకు తక్కువ ధరలకు అమ్ముతున్న రైతులు
- మద్దతు ధర కంటే వెయ్యి నష్టం ఆవేదన వ్యక్తం చేస్తున్నా రైతులు

**రాయికోడ్ మార్చి 15 (ప్రజాజ్యోతి)** మండల పరిధిలో శనగ పంట సాగు చేసిన రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ప్రారంభం కోసం ఎదురుచూస్తున్నారు. ఇప్పటికే పలువురు రైతులు తమ పొలాల్లో శనగ పంటను కోత కోసి నిల్వ ఉంచినప్పటికీ, కొనుగోలు కేంద్రాలు ఇంకా ప్రారంభం కాకపోవడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కొనుగోలు కేంద్రాలపై స్పష్టత లేకపోవడంతో కొంతమంది రైతులు తక్కువ ధరలకు దళారులకు పంటను అమ్మాల్సిన పరిస్థితి ఏర్పడింది. ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధర (రూ. 5,875) కంటే తక్కువ ధరకు (రూ. 4700–5100) దళారులు శనగలను కొనుగోలు చేస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పంటను ఎక్కువ రోజులు నిల్వ ఉంచడం కష్టంగా ఉండటంతో రైతులు తప్పనిసరి పరిస్థితుల్లో అమ్మకానికి ముందుకు వస్తున్నారు. ప్రభుత్వం వెంటనే కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి రైతుల నుంచి నేరుగా శనగలను కొనుగోలు చేయాలని రైతులు కోరుతున్నారు. అధికారులు త్వరితగతిన చర్యలు తీసుకుంటే రైతులకు నష్టం తగ్గే అవకాశం ఉందని వారు పేర్కొన్నారు.

## ఖేడ్ లయన్స్ క్లబ్‌కు అవార్డుల పంట



**మెదక్ మార్చి 15 (ప్రజాజ్యోతి)** మెదక్ రీజియన్ కాన్ఫరెన్స్ ను రీజన్ చైర్పర్సన్ అనిత సంజీవరెడ్డి ఆధ్వర్యంలో పిట్లంలో ఘనంగా నిర్వహించారు. ఇంటర్నేషనల్ లైన్స్ డైరెక్టర్ గంటమనేని బాబురావు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా 14 లయన్స్ క్లబ్ లు పాల్గొనగ అందులో అత్యుత్తమ సేవా కార్యక్రమాలు నారాయణఖేడ్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన 170 సేవా కార్యక్రమాలకు 17 అవార్డులను అందించారు. ఉత్తమ అధ్యక్షులుగా సాయి సంగమేశ్వర్ , జోన్ చైర్మన్ గా రాజ్ కుమార్ కు ఇంటర్నేషనల్ అవార్డును అందించారు. అదేవిధంగా డిస్టిక్ చైర్మన్లు దిగంబర్ పాటిల్, చంద్రశేఖర్ ఆచార్య ఎక్సెన్స్ అవార్డులను అందజేశారు. బెస్ట్ సెక్రెటరీ మల్లేశంకు అవార్డులను కూడా అందజేశారు. అదేవిధంగా శుభారంబ్ 32 కార్యక్రమాలు, తోపాటు మెంటల్ అవేర్నెస్ ఎన్విరాన్మెంటల్ అన్నదానాలు, కంటి చికిత్సలు, హెల్త్ క్యాన్సర్ రక్తదాన శిబిరాలు పాఠశాలల విద్యాభివృద్ధి, స్కూల్ బ్యాగులు, అనాధలకు నిత్యవసర వస్తువులు ఇలా అనేక సేవా కార్యక్రమాలకు కాను అవార్డులను అందజేశారు. ఈ సందర్భంగా లైన్స్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు, ఎమ్మెల్యే డాక్టర్ పట్లోల సంజీవరెడ్డి లైన్స్ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నారాయణఖేడ్ లైన్స్ సభ్యులు 30 మంది పాల్గొన్నారు.

### లింగాపూర్ గ్రామంలో ఘనంగా
## ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమం





**వెల్దుర్తి మార్చి 15 (ప్రజాజ్యోతి)** వెల్దుర్తి మండలం ఉప్పు లింగాపూర్ గ్రామంలో నిర్మించిన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ ఆవుల రాజిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు సొంత ఇంటి కల నెరవేర్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోందన్నారు. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇల్లు అందించాలనే సంకల్పంతో ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతమయ్యాయని, గ్రామాల అభివృద్ధి మరియు పేదల సంక్షేమం కోసం అనేక పథకాలు అమలు చేస్తున్నామని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల ద్వారా పేదలకు గౌరవప్రదమైన జీవనం కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని ఆవుల రాజిరెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మహేష్ రెడ్డి, రామకృష్ణారావు, బంజరవి, విట్టల్ గౌడ్ మరియు కెరియర్ నాయకులు తలారి అన్వేష్, మల్లేష్ సుధాకర్ గౌడ్, శేఖర్ గౌడ్, వెల్దుర్తి పట్టణ అధ్యక్షులు అవుసుల మల్లేష్ చారి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మాజీ సర్పంచ్ గుత్తి కిషన్ గారు పాల్గొనడం జరిగింది

## బస్టాండ్‌లో 'దప్పిక' కేక

- ఎండల తీవ్రతతో ప్రయాణికులు విలవిల



**నర్సాపూర్ (ప్రజాజ్యోతి)** వేసవి కాలం ప్రారంభంలోనే భానుడు తన ప్రతాపాన్ని చూపిస్తున్నాడు. రోజురోజుకూ పెరుగుతున్న ఉష్ణోగ్రతలతో జనం బెంబేలెత్తిపోతున్నారు. నర్సాపూర్ పట్టణ ప్రయాణ ప్రాంగణంలో ప్రయాణికుల పరిస్థితి దయనీయంగా మారింది. బస్టాండ్‌కు వచ్చే వారు గొంతు తడుపుకోవడానికి చుక్క నీరు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నర్సాపూర్ బస్టాండ్ నిత్యం వందలాది మంది ప్రయాణికులతో కిక్కిరిసి ఉంటుంది. ప్రస్తుతం ఎండలు ముదురుతుండటంతో బస్సుల కోసం నిరీక్షించే ప్రయాణికులు దాహార్తితో అల్లాడిపోతున్నారు. వృద్ధులు, చిన్నారులు మంచినీరు దొరక్క తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. గతంలో వేసవి వచ్చిందంటే చాలు పట్టణంలోని ప్రధాన కూడళ్లలో, బస్టాండ్ ఆవరణలో స్వచ్ఛంద సంస్థలు పోటాపోటీగా చలివేంద్రాలు ఏర్పాటు చేసేవి. కానీ ఈసారి ఎండలు తీవ్రమవుతున్నా ఇంతవరకు ఏ ఒక్కరూ ఆ దిశగా అడుగులు వేయకపోవడం గమనార్హం. దూరప్రాంతాల నుండి వచ్చే వారికోసం బస్టాండ్‌లో కనీసం తాగడానికి నీళ్లు లేకపోవడం బాధాకరం. దాతలు స్పందించి చలివేంద్రాలు ఏర్పాటు చేస్తే ప్రయాణికులకు పెద్ద ఊరట లభిస్తుంది.

**దాతలకు.. ప్రయాణికుల విన్నపం**

మండుతున్న ఎండలను దృష్టిలో ఉంచుకుని, నర్సాపూర్ పట్టణంలోని దాతలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు తక్షణమే స్పందించాలని ప్రయాణికులు కోరుతున్నారు. బస్సు ప్రాంగణంలో చలివేంద్రాలు ఏర్పాటు చేసి ప్రజల దాహార్తిని తీర్చాలని విన్నవిస్తున్నారు.

## బైకు కంటైనర్ ఢీకొని వ్యక్తి మృతి

- దండుపల్లి జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం

**మనోహరాబాద్, ప్రజా జ్యోతి మార్చ్ 15** మనోహరాబాద్ మండలంలోని దండుపాళ్యం జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఇమాంపూర్ గ్రామానికి చెందిన నిఖిల్ ( 22) లింగారెడ్డి పేట గ్రామానికి చెందిన మన్న స్వామి ఇద్దరు మేడ్చల్ లోని ఉపాధి నిమిత్తం వెళ్తుండగా ఆదివారం దండుపల్లి వద్దకు రాగానే మేడ్చల్ వైపు వెళు_న్న నిఖిల్ స్వామి ఒక బైక్ పై వెళ్తున్నారని వెనకనుంచి వచ్చిన కంటైనర్ ఓవర్ టెక్ చేస్తూ బైక్ ని ఢీకొట్టడంతో అక్కడికి అక్కడే హిమాంపూర్ గ్రామానికి చెందిన నిఖిల్ మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. లింగరెడ్డి పేట గ్రామానికి చెందిన స్వామి తీవ్ర గాయాలు కావడంతో మేడ్చల్ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారని స్థానికులు తెలిపారు. హిమాంపూర్ గ్రామానికి చెందిన నిఖిల్ (22) మృతి చెందగా పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.



## కాసుల వేట.. అధికారుల 'మౌన'బాట!

- మాఫియా గుప్పెట్లో నర్సాపూర్ సరిహద్దులు..! - పట్టించుకోని యంత్రాంగం,అక్రమార్కులకు వరం



**నర్సాపూర్ (ప్రజాజ్యోతి)** మండలంలోని మహమ్మదాబాద్, చిప్పతుర్తి ప్రాంతాల్లో ఇసుక మాఫియా ఆగడాలు పరాకాష్ఠకు చేరాయి. ప్రభుత్వ నిబంధనలను బేఖాతరు చేస్తూ 'కాసుల వేటలో' అక్రమార్కులు యథేచ్ఛగా ఇసుకను తరలిస్తూ లక్షలు గడిస్తున్నారు. ఇంత జరుగుతున్నా సంబంధిత అధికారులు కనీసం అటువైపు కన్నెత్తి చూడకపోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అక్రమార్కుల దందా 'మూడు పువ్వులు.. ఆరు కాయలు'గా సాగుతుంటే, యంత్రాంగం నిమ్మకు నీరెత్తినట్లు 'మౌనం' వ్యవహరించడం గమనార్హం.

**నీరుగారుతున్న 'సాండ్ బజార్'**

అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా 'సాండ్ బజార్' విధానాన్ని తెచ్చింది. అయితే క్షేత్రస్థాయిలో అధికారుల పర్యవేక్షణ లోపంతో ఈ విధానం కాస్తా అక్రమార్కులకు వరంగా మారింది. కాళేశ్వరం పరివాహక ప్రాంతాల్లో ఇసుక నిల్వలు కుప్పలుతెప్పలుగా కనిపిస్తున్నా, వాటిని అరికట్టాల్సిన వారు ఆ దిశగా కనీస చర్యలు చేపట్టడం లేదు. వరుసగా పత్రికల్లో వార్తలు వస్తున్నా, స్థానికులు మొరపెట్టుకున్నా అధికారుల్లో చలనం లేకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది.

**తప్పు ఎవరిది..?**

అక్రమాలకు అడ్డుకట్ట వేయాల్సిన వారే మౌనం వహించడంతో.. అసలు తప్పు ఎవరిది? అక్రమార్కులదా లేక పట్టించుకోని అధికారులదా? అని స్థానికులు బాహాటంగానే ప్రశ్నిస్తున్నారు. మట్టి, ఇసుక మాఫియా ఆగడాల వల్ల ప్రభుత్వ ఆదాయానికి గండి పడటమే కాకుండా పర్యావరణానికి తీవ్ర ముప్పు వాటిల్లుతోంది. జిల్లా ఉన్నతాధికారులు స్పందించి, మహమ్మదాబాద్, చిప్పతుర్తి ప్రాంతాల్లో విచారణ జరిపి అక్రమార్కులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## రేషన్ దందా: తనిఖీలు లేవు.. తడవు లేదు.!

- నెంబర్ ప్లేట్లు లేకుండానే (పిడీఎస్) రవాణా - సీతారాంపూర్‌లో వెలుగుచూసిన వైనం..!






**నర్సాపూర్ (ప్రజాజ్యోతి)** పేదల ఆకలి తీర్చాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా అందిస్తున్న సన్నబియ్యం పథకం అక్రమార్కుల పాలిట వరంగా మారుతోంది. నర్సాపూర్ పట్టణ కేంద్రంలో రేషన్ బియ్యం దందా యథేచ్ఛగా సాగుతోంది. కొందరు దళారులు ముఠాలుగా ఏర్పడి పట్టణంలోని వివిధ వార్డుల్లో తిరుగుతూ.. లబ్ధిదారుల నుంచి నామమాత్రపు ధరకు పీడీఎస్ బియ్యాన్ని సేకరించి, వాటిని భారీ ధరకు పక్కదారి పట్టిస్తున్నారు.

**నెంబర్ ప్లేట్లు మాయం.. అంతా రహస్యం!**

బియ్యం తరలించే అక్రమార్కులు అధికారులకు చిక్కకుండా కొత్త ఎత్తుగడలు వేస్తున్నారు. రవాణాకు ఉపయోగిస్తున్న వాహనాలకు నెంబర్ ప్లేట్లు లేకుండా జాగ్రత్త పడుతున్నారు. ఒకవేళ ఎవరైనా పట్టుకున్నా, ఆ వాహనం ఎవరిది? ఎక్కడి నుంచి వస్తోంది? అనే ఆనవాళ్లు లేకుండా నెంబర్లు కనుమరుగు చేస్తున్నారు. పక్క మండలాల్లో సైతం పర్యటిస్తూ విచ్చలవిడిగా సన్నబియ్యం వేట సాగిస్తున్నారు. తాజాగా నర్సాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని సీతారాంపూర్ గ్రామంలో ఇటువంటి ఘటనే వెలుగుచూసింది. నెంబర్ ప్లేట్ లేని వాహనంలో బియ్యం తరలిస్తుండటాన్ని స్థానికులు గమనించారు. ప్రభుత్వ లక్ష్యం నీరుగారుతున్నా, అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. పౌరసరఫరాల శాఖ అధికారులు స్పందించి, తనిఖీలు ముమ్మరం చేసి అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలి

- లిటిల్ ఫ్లవర్ హైస్కూల్లో ఘనంగా 15 వార్షికోత్సవం - డిఇఓ శ్రీనివాస్ రెడ్డి






**నంగునూర్ మార్చి14 (ప్రజా జ్యోతి):-** మండల పరిధిలోని పాలమాకుల లిటిల్ ఫ్లవర్ హైస్కూల్లో శనివారం నాడు 15వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డీఈవో శ్రీనివాసరెడ్డి పాల్గొని వారు మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో బాగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలి అన్నారు విద్యార్థులు మొబైల్ ఫోన్లను ఎక్కువ వాడకూడదని మొబైల్ ఫోన్ల ద్వారా మంచి కంటే చెడే ఎక్కువ జరుగుతుందని విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థాయికి ఎదిగినప్పుడే ఇటు విద్యను బోధించిన ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు మంచి పేరు వస్తుందన్నారు. వార్షికోత్సవం సందర్భంగా పాఠశాలలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థులు వారి తల్లిదండ్రులను ఆకర్షించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ దేశి రెడ్డి రాజగోపాల్ పేట ఎస్సై వివేక్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు వర్గీస్ డైరెక్టర్ సత్యం,ఎతీంఎ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి నరేష్ టోజిన్ మోహన్ లతోపాటు తదితరులు పాల్గొన్నారు.













## నిర్లక్ష్యం వద్దు.. నిబంధనే ముద్దు!






**నర్సాపూర్ (ప్రజాజ్యోతి)** రోడ్డుపై ప్రయాణించేటప్పుడు హెల్మెట్ తప్పనిసరని, నిర్లక్ష్యం వీడి నిబంధన పాటించాలని ఎన్ఎస్ఎస్ యూనిట్ 2 అధికారి శ్రీనివాస్ పేర్కొన్నారు. నర్సాపూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల యూనిట్–2 ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఏడు రోజుల ప్రత్యేక శిబిరంలో భాగంగా శనివారం మూడో రోజు రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వాలంటీర్లు పట్టణంలోని ప్రధాన రహదారుల గుండా భారీ ర్యాలీ నిర్వహించారు.

**నిబంధనలు పాటిస్తేనే భద్రత**

ర్యాలీలో వాలంటీర్లు ప్లకార్డులు ప్రదర్శిస్తూ.. "హెల్మెట్ ధరించండి–ప్రాణాలు కాపాడుకోండి", 'మద్యం సేవించి వాహనాలు నడపవద్దు' అంటూ నినాదాలు చేశారు. వాహనదారులకు రోడ్డు నిబంధనలపై అవగాహన కల్పించారు. శిబిర అధికారి శ్రీనివాస్ మాట్లాడుతూ.. యువతలో ట్రాఫిక్ నియమాల పట్ల బాధ్యత పెంచడమే ముఖ్య ఉద్దేశమని తెలిపారు. కార్యక్రమంలో అధ్యాపకులు రాజు, రాములు మరియు 50 మంది విద్యార్థి వాలంటీర్లు పాల్గొన్నారు.

### పేద కుటుంబానికి
## పుస్తె మట్టెలు పంపిణీ



**సిద్దిపేట రూరల్, మార్చి 14 , (ప్రజాజ్యోతి) :**నారాయణరావుపేట మండలం జక్కాపూర్ గ్రామ సర్పంచ్ భానుచందర్ సహకారంతో గ్రామానికి చెందిన సాదుల మల్లయ్య కుమార్తె వివాహానికి పుస్తె మట్టెలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ భానుచందర్ మాట్లాడుతూ గ్రామంలో అవసరమైన వారికి తమ వంతు సహాయం అందించేందుకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు, ప్రజలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# చెన్గేష్ పూర్‌లో సిసి రోడ్డు నిర్మాణం

- పనులను పరిశీలించిన పంచాయతీరాజ్ శాఖ ఏఈ
- గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తా
- గ్రామ సర్పంచు వై ప్రవీణ్ కుమార్ గౌడ్





**తాండూరు మార్చ్ 15 ప్రజా జ్యోతి :** తాండూరు మండలం చెన్గేష్ పూర్ గ్రామ శివారులో నూతనంగా నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల వద్ద సిసి రోడ్డు నిర్మాణం పనులను చెన్గేష్ పూర్ గ్రామ సర్పంచ్ ఎన్కేపల్లి ప్రవీణ్ కుమార్ గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి సహకారంతో గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తానని చెప్పారు. అత్యధికంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులు జరుగుతున్న ఈ ప్రాంతంలో రోడ్లు లేకపోవడంతో అక్కడి ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు గాను నూతనంగా సీసీ రోడ్డు ను నిర్మించడం జరుగుతుందన్నారు. సిసి రోడ్డు పనులను పంచాయతీరాజ్ శాఖ ఏ ఈ నందిని రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రోడ్డు నిర్మాణం పనులను నాణ్యతతో నిర్మించాలని సూచించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వీరప్ప , వార్డు సభ్యులు పి శ్రీనివాస్ రెడ్డి, బోయిని గుండప్ప, గ్రామస్తులు వై గోవింద్ రాజ్ గౌడ్, మాజీ ఎంపీటీసీ బి వెంకటయ్య, ,బి బాల్ రాజ్ గౌడ్, అబ్దుల్ వాహబ్, పాండు గౌడ్,కోట్రిక నరేష్, జి శంకర్, తదితరులు ఉన్నారు.

## పంచాయతీ కార్మికులకు ఘన సన్మానం

- ప్రతి కార్మికుడు కూడ ఆరోగ్యంగా ఉండాలి
- గ్రామ సర్పంచ్ ఎన్కెపల్లి ప్రవీణ్ కుమార్ గౌడ్, పంచాయతీ కార్యదర్శి వీరప్ప



**తాండూరు మార్చ్ 15 ప్రజా జ్యోతి :** తాండూరు మండలం చెన్గేష్ పూర్ గ్రామ పంచాయితీ పరిశుద్ధపు కార్మికులను గ్రామ సర్పంచ్ ఎన్కెపల్లి ప్రవీణ్ కుమార్ గౌడ్, పంచాయతీ కార్యదర్శి వీరప్ప సమక్షంలో ఘనంగ సన్మానించారు. ఈ సందర్భంగా కార్మికులకు కోట్‌తో పాటు పలు సేఫ్టీ సామాగ్రిని పంపిణీచేశారు. అనంతరం గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో పారిశుద్ధ వ్యవస్థను ఎప్పటి కప్పుడు చక్కదిద్దే పనిలో ఉన్న పంచాయతీ కార్మికులు కూడా ఆరోగ్యవంతంగా ఉండాలన్నదే తన లక్ష్యమన్నారు. గ్రామంలో నిత్యం పారిశుధ్య వ్యవస్థపై పనిచేస్తున్న కార్మికులను అందరూ గౌరవించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గూడెపు శ్రీనివాస్, వార్డు సభ్యులు పి శ్రీనివాస్ రెడ్డి, బోయిని గుండప్ప, స్థానిక నాయకుడు కోట్రిక నరేష్, తదితరులు ఉన్నారు.

## పట్టణ ప్రజల దాహార్తిని తీర్చని మిషన్ భగీరథ నీళ్లు

- శాశ్విత మంచినీటి సరఫరాకు చర్యలు తీసుకోండి
- ఎమ్మెల్యేకు వినతి పత్రం అందించిన బిజెపి కౌన్సిలర్



**తాండూరు మార్చ్ 15 ప్రజా జ్యోతి :** పట్టణ ప్రజల దాహార్తిని మిషన్ భగీరథ నీళ్లు తీర్చలేవని తాండూర్ మున్సిపల్ బీజేపీ కౌన్సిలర్ నాగారం మల్లేశం తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డిని కోరారు. ఆదివారం రోజు తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డిని కలిసిన బిజెపి కౌన్సిలర్ నాగారం మల్లేశం మాట్లాడుతూ గతంలో తాండూర్ పట్టణానికి నిరంతరాయంగా కాగ్న నది నుంచే పట్టణ ప్రజలకు నిత్యం మంచినీటి సరఫరా ఉండేదని గుర్తు చేశారు. ప్రస్తుతం నదిలో ఏర్పాటుచేసిన పంపుసెట్లు ఇతర పైపులైన్లు మరమ్మత్తులకు గురైన పంపుసెట్ల స్థానంలో నూతన పంపుసెట్లను ఏర్పాటు చేసి శాశ్వత మంచినీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని వినతి పత్రం ద్వారా కోరానాని చెప్పారు. శాశ్విత పరిష్కరించండి

## విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి

- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**ఉప్పల్ మార్చ్ 15 ప్రజా జ్యోతి :** అకాడమిక్ హేఈఫ్ట్సు నాచారం లో జరిగిన స్కూల్ స్పోర్ట్స్ మీట్ లో పాల్గొన్న ముఖ్య అతిథిగా పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ ఇలాంటి స్పోర్ట్స్ మీట్ లు మరెన్నో నిర్వహించాలని ఆయన సూచించారు.క్రీడల్లో రాణించి సమాజానికి మంచి పేరు తీసుకురావాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ శివ కుమార్ బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్రనాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ శ్రీనివాస్ బంటి తదితరులు పాల్గొన్నారు.



# రూ.2కోట్ల 30లక్షలతో నూతనంగా నిర్మించిన తరగతి గదులు

- ప్రారంభించిన ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు
- ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో ముందుకు వెళ్లాలి
- ప్రభుత్వ పాఠశాలలో డిజిటల్ తరగతులు
- విద్యార్థుల అభ్యున్నతే తెలంగాణ అభివృద్ధికి బలమైన పునాది
- తాండూరు ఎమ్మెల్యే బీఎంర్
- ఆరే మైసమ్మ దేవాలయంలో పూజలు చేసిన ఎమ్మెల్యే





**పెద్దేముల్ మార్చ్ 15 ప్రజా జ్యోతి :** పెద్దేముల్ మండలం మారేపల్లి గ్రామ శివారులోని కస్తూర్బాగాంధీ బాలికల గురుకుల విద్యాలయంలో రూ. 2కోట్ల 30లక్షలతో నూతనంగా నిర్మించిన అదనపు తరగతి గదులను ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇక్కడ చదువుకున్న పిల్లలందరూ కూడ జీవితంలో ఉన్నత స్థాయికి చేరాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.బాల్యం దశలో మీరు తీసుకునే నిర్ణయాలు, అలవాట్లు మీ ప్రవర్తనతో పాటుగా మీ జీవితం ఎలా ఉండాలనేది నిర్ణయిస్తుందన్నారు. విద్యార్థి దశలో ఏ పని మొదలు పెట్టిన నేను చేయగలను అనే నమ్మకంతో పని మొదలు పెట్టాలని సూచించారు. విద్యార్థి దశ నుంచే మీరు ఏ రంగంలో ఎదగాలనుకుంటు న్నారో ఆ లక్ష్య సాధన దిశను నిర్ణయిస్తుందన్నారు. ఏ రోజైతే మీ లక్ష్యాన్ని సాదిస్తారో ఆ రోజు మీ బందువులు, మీ స్నేహితులు, మీ తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు అందరూ కూడ సంతోషిస్తారని గుర్తు చేశారు. పదవ తరగతి అనేది కేవలం ఒక పరీక్ష కాదు, మీ భవిష్యత్తుకు బలమైన పునాది అని పేర్కొన్నారు. ఈ దశలో మీరు చూపే కృషి, క్రమశిక్షణ, పట్టుదల మీ భవిషత్తును నిర్ణయిస్తాయన్నారు. పదవ తరగతి, ఇంటర్ పూర్తి అయినా వెంబడే డిగ్రీ, ఇంజనీరింగ్ అనే కళల ప్రపంచంలోకి వెళ్లే రోజులు త్వరలోనే ఉంటాయన్నారు. ఆ కళల ప్రపంచంలో అన్నిటికంటే ముఖ్యమైనది విద్య ఒక్కటే అనేది మర్చిపోవద్దన్నారు. క్రమశిక్షణ లేని చదువు ఎంత చదివినా వాసన లేని పుష్పం వంటిదని తెలిపారు. మన ప్రభుత్వం సంక్షేమాన్ని కేవలం మాటల్లో కాకుండా కార్యాచరణలో చూపుతుందన్నారు.

ప్రతి పేద విద్యార్థికి నాణ్యమైన విద్య అందించడమే ప్రభుత్వ సంకల్పం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష సాధనం అన్నారు. ఎంతో ముందుచూపుతో భావి తరాలకు ఉపయోగపడే విద్యావ్యవస్థను తీసుకురావాలన్న లక్ష్యాన్ని అధికారంలోకి వచ్చిన వెంబడే విద్యార్థుల ఆరోగ్యం కోసం మెస్, కాస్మోటిక్ చార్జీలను పెంచి గుడ్లు, పాలు, పండ్లు వంటి పోషకాహారం అందేలా చర్యలు తీసుకున్నామని చెప్పారు. ఇప్పుడు ఉన్న పోటీ ప్రపంచంలో మన పిల్లలు వెనుకబడకూడదనే ఉద్దేశంతో అన్ని ప్రభుత్వ పాఠశాలలో డిజిటల్ బోర్డులు ఏర్పాటు చేసి అత్యాధునిక టెక్నాలజీతో డిజిటల్ తరగతులు నిర్వహించే ఏర్పాటు చేశామన్నారు. అదేవిదంగా లైబ్రరీ, సైన్స్ ల్యాబ్స్ లు వంటి సదుపాయాలను బలోపేతం చేస్తున్నామని చెప్పారు. పాత భవనాల మరమ్మత్తులు, కొత్త భవనాల నిర్మాణం, తాగునీరు, పాఠశాలలకు కాంపౌడ్ వాల్స్, పరిశుభ్రత, విద్యుత్ వంటి మౌలిక వసతులకై అధిక నిధులు కేటాయిస్తున్నామని చెప్పారు. అనంతరం కోటపల్లి ప్రధాన రోడ్డు మార్గంలోని శ్రీ ఆరే మైసమ్మ దేవాలయ 11వ వార్షికోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే బీఎంఆర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తాండూరు మున్సిపల్ చైర్ పర్సన్ నీరజ బాల్ రెడ్డి, స్థానిక సర్పంచ్ మంగలి సునీత, కోట్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ అంజన్న, వైస్ చైర్మన్ నారాయణ రెడ్డి, సీనియర్ నాయకులు గోపాల్ రెడ్డి, శోభరాణి, లొంక నర్సింలు, మల్లేశం, ఎల్లారెడ్డి, కెపి రావు, విద్యాలయ ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, అధికారులు, పలు గ్రామాల సర్పంచ్ లు, విద్యార్థులు, నాయకులు ఉన్నారు.

# రాపోల్, కాలాపూర్‌లో 1197 ఎకరాల భూ సేకరణ వెంటనే ఆపాలి

సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం. వెంకటయ్య





**పరిగి, మార్చి 15 (ప్రజాజ్యోతి) :** పరిగి మండలం రాపోల్, కాలాపూర్ గ్రామాలలో ఇండస్ట్రియల్ కారిడార్ పేరుతో ప్రభుత్వం చేపడుతున్న 1197 ఎకరాల భూ సేకరణను తీవ్రంగా ఖండిస్తూ రైతులతో కలిసి కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా మార్క్సిస్ట్, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో పరి గిలో నిరసన కార్యక్రమం నిర్వహించినట్లు సిపిఎం నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం. వెంకటయ్య, బుస్సా చంద్రయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు యు. బుగ్గప్ప మాట్లాడుతూ అభివృద్ధి పేరుతో తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న బలవం తపు అలాగే మోసపూరిత భూ సేకరణను పరిగి నియోజకవర్గ ప్రజలు తీవ్రంగా ప్రతిఘటిస్తారని హెచ్చరించారు. ఇండస్ట్రియల్ కారిడార్ కోసం బీడు భూములను తీసుకోవాల్సిందిపోయి, మూడు పంటలు పండించే పచ్చని పొలాలను సేకరించడం రైతులకు తీవ్ర అన్యాయం అని వారు తెలిపారు. గతంలో రైతు వ్యతిరేక విధానాలు అవలంబించిన ప్రభుత్వాన్ని ప్రజలు ఓడించి ప్రస్తుత ప్రభుత్వానికి అధికారం ఇచ్చారని, అయితే అదే విధానాలను ఈ ప్రభుత్వం కొనసాగిస్తే రైతులు తగిన గుణపాఠం చెబుతారని స్పష్టం చేశారు. రాపోల్, కాలాపూర్ గ్రామాలలోని పేద రైతుల 1197 ఎకరాల వ్యవసాయ భూములను రైతులకు సరైన సమాచారం ఇవ్వకుండా, వారి అభిప్రాయం తెలుసుకోకుండా ఏకపక్షంగా సేకరించడం పూర్తిగా అన్యాయ మని విమర్శించారు. గతంలో ఇందిరమ్మ కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు భూములు పంచగా, ప్రస్తుతం అదే కాంగ్రెస్ ప్రభుత్వం పేద రైతుల భూములను లాక్కోవడం విచారకరమని అన్నారు. అంతేకా కుండా భూసేక రణ, పునరావాసం మరియు పునరావాస చట్టం, 2013లో న్యాయమైన పరిహారం, పారదర్శకత హక్కు ప్రకారం రైతుల అభిప్రాయం తీసుకోకుండా నోటిఫికేషన్ జారీ చేయడం చట్టానికి విరుద్ధమని తెలిపారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం మరియు స్థానిక ఎమ్మెల్యే స్పందించి రాపోల్, కాలాపూర్ గ్రామాలలో భూ సేకరణను వెంటనే నిలిపివేయాలని, లేనిపక్షంలో రైతులతో కలిసి ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున పోరాటాలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు వెంకటేష్, రైతులు బాలకిష్టయ్య, మాణిక్యం, నర్సిములు, జీవరత్నం, చెన్నయ్య, చంద్రయ్య, సునీత, భాగ్యమ్మ, పద్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

## లేక్‌వ్యూ కాలనీలో ఆర్‌వి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఐమాక్స్ లైట్ల ప్రారంభం

- కాలనీ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం:
- పీర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి





**ఉప్పల్ మార్చ్ 15 ప్రజా జ్యోతి :** పీర్జాదిగూడ: మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్ 10వ డివిజన్, పీర్జాదిగూడ పరిధిలోని లేక్‌వ్యూ కాలనీ కమాన్ వద్ద ఆర్ వి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నూతన ఐమాక్స్ (ఇమాక్స్) లైట్లను పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆర్‌వి ఫౌండేషన్ చైర్మన్ తుంగతుర్తి రవి ప్రారంభించారు? ఆర్ వి ఫౌండేషన్ సామాజిక బాధ్యతగా కాలనీలో వెలుగులు నింపేందుకు ఈ ఐమాక్స్ లైట్లను ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు లైట్ల ప్రారంభోత్సవ అనంతరం తుంగతుర్తి రవి కాలనీలో పర్యటిస్తూ స్థానిక ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు ?ఈ సందర్భంగా తుంగతుర్తి రవి మాట్లాడుతూ: లేక్‌వ్యూ కాలనీ అభివృద్ధికి తమ వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని, కాలనీవాసులు ఎదుర్కొంటున్న స్ట్రీట్ లైట్స్ రోడ్లు ఇతర మౌలిక సదుపాయాల సమస్యలను తక్షణమే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం అయ్యేలా చూస్తామని హామీ ఇచ్చారు. ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందని ఆయన స్పష్టం చేశారు ?ఈ కార్యక్రమంలో జయరాం, దేవేందర్, రామకృష్ణ, శ్రీశైలం,రాధా కృష్ణ,సత్యం, యోగానంద రెడ్డి, అరవింద్, శరత్, రాజు, వేణు, నర్సింహా, పవన్, సాయి, సంతోష్, బాలు నాయక్, చందు కాలనీ వాసులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధికి పారిశుద్ధ్య కార్మికుల సేవలు వెలగట్టలేనివి

- పారిశుద్ధ కార్మికులకు ఘనంగా సన్మానం
- సర్పంచ్ దుర్గంచెరువు మల్లేశం



**బంట్వారం మార్చి 15 (ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ప్రజా పరిపాలనలో భాగంగా స్థానిక సర్పంచ్ దుర్గంచెరువు మల్లేశం ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ పారిశుధ్య కార్మికులకు శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,,, ప్రజా పరిపాలన తొంబై తొమ్మిది రోజులలో భాగంగా గ్రామ పంచాయతీ కార్మికులను సన్మానించుకోవడం గర్వంగా ఉందని అన్నారు, బంట్వారం గ్రామ అభివృద్ధిలో భాగంగా గ్రామ పంచాయతీ పారిశుధ్య కార్మికుల సేవలు వెలకట్టలేని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి గోపాల్, వార్డ్ మెంబర్ శాంత్ కుమార్, గ్రామస్తులు పారిశు ద్ధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య టెక్నో సర్క్యులం స్కూలు ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**ఉప్పల్ మార్చి 15 ప్రజా జ్యోతి :** చెంగిచెర్లలోశివ దుర్గా నగర్ కాలనీలో ఏర్పాటు చేసిన శ్రీ చైతన్య స్కూల్ (టెక్నో సర్క్యులం)ను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రారం భించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాఠశాల భవనాన్ని పరిశీలించి, అక్కడ ఏర్పాటు చేసిన ఆధునిక తరగతి గదులు, ల్యాబ్‌లు, క్రీడా సౌకర్యాలు, గ్రంథాలయం వంటి విద్యా వసతులను అభినందించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడం సమాజ అభివృద్ధికి చాలా ముఖ్యమని అన్నారు. ఐఐటీ /నీట్ ఫౌండేషన్‌తో పాటు ఆధునిక సాంకేతిక పద్ధతులతో విద్యను అందించే ఈ పాఠశాల విద్యార్థుల భవిష్యత్తుకు దోహదపడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో చైర్మెన్ బుచ్చి రెడ్డి బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## రామంతాపూర్ భగాయత్‌లో త్వరలో అభివృద్ధి పనులు

- సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణం
- బస్తీబాటలో పరమేశ్వర్ రెడ్డి

**ఉప్పల్ మార్చ్ 15 ప్రజా జ్యోతి :** రామంతాపూర్ భగాయత్‌లో త్వరలోనే సీసీ రోడ్లు, డ్రైనేజీలను నిర్మాణం చేయనున్నట్లుగా ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు.ఇతర కాలనీలతో సమానంగా రామంతాపూర్ భగాయత్‌లోని కాలనీలను అభివృద్ధి చేయనున్నట్లుగా తెలిపారు.

బస్తీబాట కార్యక్రమంలో భాగంగా ఆదివారం పరమేశ్వర్ రెడ్డి రామంతాపూర్ భగాయత్‌లోని కాలనీలలో విస్తృతంగా పర్యటించారు.ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి దృష్టికి కాలనీ వాసులు రోడ్లు, డ్రైనేజీలు ఇతర మౌలిక సదుపాయాలను కల్పించేందుకు కృషి చేస్తున్నట్టుగా చెప్పారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు రసాల ఖాసీం గౌడ్ కే సామి గొలుసుల స్వామి నాగరాజు శంకర్ గౌడ్ శ్యామ్, మీరాజ్, అజయ్, లోన్ శ్రీను,శ్రీను పటేల్, రాఘవ నేత, పి శివకుమార్, మధు,శ్రీనివాస్ గౌడ్,శ్రీను, బాలరాజు, చిన్న నరసింహ, భాను, చరణ్ తేజ, కుమార్, నిరంజన్, జాంగిర్, సైదులు, స్వామి, అర్జున్, యాదగిరి చారి, సోమేష్ కాలనీవాసులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తాఫీక్ ఉప్పల్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ ఎండి రఫీక్ వల్లపు శ్రీకాంత్ యాదవ్, గరిక సుధకర్, బాలయ్య బాబు,కరిప శంకర్ ఉపేందర్ రెడ్డి, బుక్క సురేష్ ప్రవీణ్, శ్రీనివాస్ చారీ, శ్రీనివాస్ గౌడ్, కృష్ణ, శామ్యూల్, సందీప్, శ్రీధర్, జి భాస్కర్, జంగయ్య, బాబు రావు, అరుణ్ సాయి, మీట్టు గౌడ్, సతీష్ గౌడ్, భాస్కర్, కృష్ణ,సి జంగయ్య, విజయ్, అంబికా, శోభ,బుల్లెట్ అశోక్, సచిన్,నవీన్, అశోక్ ,రినీష్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు



## విద్యార్థులకు మానసిక శారీరక ఎదుగుదల చాలా ముఖ్యం

### నగర పాలక సంస్థ కమీషనర్ ప్రఫూల్ దేశాయ్

కరీంనగర్ బ్యూరో, మార్చి 15 ( ప్రజాజ్యోతి )
విద్యార్థులకు మానసిక శారీరక ఎదుగుదల చాలా ముఖ్యమని నగరపాలక సంస్థ కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణలో భాగంగా నగరపాలక సంస్థ ఆద్వర్యంలో ఆదివారం రోజు మల్టీ పర్పస్ గ్రౌండ్ లో " హ్యాపీ సండే" కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి నగరపాలక సంస్థ కమీషనర్ ప్రఫుల్ దేశాయ్, ఆర్డీఎంఏ అధికారి షాహిద్ మసూద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పారిశుధ్య విభాగం ఆద్వర్యంలో పాఠశాల విద్యార్థులకు హ్యాపీ సండే కార్యక్రమం లో యోగా, జింబాబ్వే డ్యాన్స్ నిర్వహించి చిత్ర



లేఖన పోటీలను ఏర్పాటు చేశారు. వంద మంది విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొని స్వచ్ భారత్ కాన్సెప్ట్ పై చిత్ర లేఖనం చేశారు. అనంతరం ఈ పోటీల్లో ప్రథమ , ద్వితీయ, తృతీయ విజేతలకు కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ బహుమతులు ప్రధానం చేశారు. అనంతరం పార్కులో విద్యార్థపలు ఆహ్లాద వాతావరణం లో సందడి చేశారు ఈ సంధర్భంగా ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ విద్యార్థులు అన్ని రంగాల్లో ముందుండాలని పిలుపు నిచ్చారు. మానసిక ఎదుగుదలతో పాటు శారీరకంగా ఎదగాలని అన్నారు. విద్యార్థులు అన్ని రంగాల్లో ప్రతిభ సాదించాలని. చిత్రలేఖన పోటీల్లో విద్యార్థులు ప్రతిభ కనబరచడం చాలా సంతోషం అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో హ్యాపీ సండే కార్యక్రమం నిర్వహించామని విద్యార్థులు మానసిక ఉల్లాసం కోసం క్రీడా రంగంల్లో విద్యార్థులు రానించాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమీషనర్ దిలీప్ కుమార్, ఎంహెచ్ ఓ సుమన్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ స్వామీ, రమేష్, పారిశుధ్య విభాగం అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఎస్సీ-ఎస్టీల సంక్షేమానికి ప్రత్యేక దృష్టి సారించాలి..

### ఎస్సీ-ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య

కరీంనగర్ బ్యూరో,మార్చి 15 (ప్రజాజ్యోతి )
ఎస్సీ, ఎస్టీ వర్గాల సంక్షేమానికి అధికారులు ప్రత్యేక దృష్టి సారించి పని చేయాలని రాష్ట్ర ఎస్సీ–ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య సూచించారు. ఆదివారం ప్రైవేట్ కార్యక్రమం కోసం కరీంనగర్‌కు విచ్చేసిన ఆయనకు నగరంలోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద అధికారులు ఘన స్వాగతం పలికారు. ఇన్‌చార్జి ఎస్సీ కార్పొరేషన్ ఈడీ తిరుపతిరావు, జిల్లా ఎస్సీ వెల్ఫేర్ అధికారి విజయపాల్ రెడ్డి, ఇన్‌చార్జి జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ అధికారి దివాకర్ రావు తదితరులు బొకేలు అందజేసి శాలువాతో సత్కరించారు.



ఈ సందర్భంగా చైర్మన్ వెంకటయ్య జిల్లాలో ఎస్సీ, ఎస్టీ వర్గాల సంక్షేమం, అమలు చేస్తున్న పథకాలపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎస్సీ, ఎస్టీల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని చైర్మన్ సూచించారు. అధికారులు బాధ్యతాయుతంగా పనిచేస్తూ పేద ప్రజల అభ్యున్నతికి కృషి చేయాలని ఆయన పేర్కొన్నారు.

## సాగునీరు అందించాలి

### ఎమ్మెల్యేకు సర్పంచుల వినతి

కొడిమ్యాల, మార్చి 15,(ప్రజాజ్యోతి):
మండలంలోని డబ్బు తిమ్మయ్యపల్లి,రాంసాగర్, హిమ్మత్‌రావుపేట, శనివారంపేట గ్రామాలకు సాగునీరు అందక రైతులు ఎదుర్కొంటున్న



సమస్యలను పలు గ్రామాల సర్పంచులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే సమస్యను పరిశీలించి త్వరితగతిన పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఏలేటి కమలాకర్ రెడ్డి, రాంసాగర్ సర్పంచ్ నీలగిరి గంగారావు, సురకంటి ముత్యం రెడ్డి, డబ్బు జగన్‌మోహన్ రెడ్డి,బైరి సంజీవ్, అరె మధు, గండి హరికృష్ణ, డబ్బు శ్రీనివాస్ రెడ్డి, అరె మల్లేశం, సత్తయ్య, రవి, మల్లేశం పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ సిబ్బందికి సన్మానం

కొడిమ్యాల, మార్చి15,(ప్రజాజ్యోతి):
ప్రజాపాలన–ప్రగతి ప్రణాళికల 99 రోజుల యాక్షన్ ప్లాన్‌లో భాగంగా



మండలంలోని నాచుపల్లి గ్రామ పంచాయతీ సిబ్బందిని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ బొడ్డెల్లి నాగమణి మాట్లాడుతూ ప్రజాపాలన–ప్రగతి ప్రణాళికల అమలులో భాగంగా ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను సమర్థవంతంగా ప్రజలకు చేరవేయడంలో పంచాయతీ సిబ్బంది కీలకంగా పనిచేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఇరికి మమత, వార్డు సభ్యులు, గ్రామ సిబ్బంది పాల్గొన్నారు.

## పెద్దపులి దాడి.. ఆవు మృతి

### అప్రమత్తంగా ఉండాలని అటవీశాఖ హెచ్చరిక




కొడిమ్యాల, మార్చి 15,(ప్రజాజ్యోతి):
జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం దమ్మయ్యపేట గ్రామ శివారులో పెద్దపులి దాడిలో ఆవు మృతి చెందిన ఘటన వెలుగులోకి వచ్చింది. అటవీశాఖ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని గంగారాం తండా గ్రామానికి చెందిన తేజావత్ నరహరి అనే రైతు శనివారం సాయంత్రం పొలం పనులు ముగించుకొని పశువులను పొలం వద్ద కట్టేసి ఇంటికి వెళ్లాడు. ఆదివారం ఉదయం పొలం వద్దకు వెళ్లి చూడగా తన ఆవు మృతిచెందినట్లు గుర్తించాడు. దాడి జరిగిన తీరును గమనించి పెద్దపులి దాడి చేసి ఉండవచ్చని అనుమానం వ్యక్తం చేశాడు. వెంటనే గ్రామస్తులకు సమాచారం ఇవ్వడంతో వారు అక్కడికి చేరుకొని పరిశీలించారు. అనంతరం అటవీశాఖ అధికారులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న అటవీశాఖ అధికారులు సంఘటన స్థలానికి చేరుకొని పాదముద్రలు, ఆవుపై ఉన్న గాయాల ఆధారంగా పెద్దపులి దాడి చేసినట్లు నిర్ధారించారు. ఈ ఘటనతో గ్రామస్తులు, రైతులు భయాందోళనకు గురయ్యారు. ఇటీవల అటవీ ప్రాంత శివారు గ్రామాల్లో అడవి జంతువుల సంచారం పెరుగుతుండటంతో పశువులు, రైతుల భద్రతపై ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. అటవీ ప్రాంత శివారు గ్రామాల రైతులు, గ్రామస్తులు అప్రమత్తంగా ఉండాలని అటవీశాఖ అధికారులు సూచించారు. పొలం పనులకు వెళ్లే సమయంలో గుంపులుగా వెళ్లాలని, రాత్రి వేళల్లో పశువులను అడవి ప్రాంతాలకు సమీపంలో వదలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్చరించారు.

## అల్ఫోర్స్ లో అంతర్రాష్ట్ర కరాటే చాంపియన్‌షిప్ పోటీలు

కరీంనగర్ బ్యూరో, మార్చి 15( ప్రజాజ్యోతి )
కొత్తపల్లి ప్రాంతంలోని అల్ఫోర్స్ ఇ–టెక్నో పాఠశాలలో తెలంగాణ అంతర్రాష్ట్ర కరాటే చాంపియన్‌షిప్ పోటీలు ఆదివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. కార్యక్రమానికి హుజురాబాద్ కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఒడితల ప్రణవ్ బాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి, కరాటే ఇన్‌స్పెక్టర్ వసంత్ కుమార్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ కరాటే ఆత్మరక్షణకు అత్యంత ఉపయోగకరమైన క్రీడగా ప్రపంచవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు పొందిందన్నారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల పట్ల కూడా ఆసక్తి పెంపొందించుకోవాలని సూచించారు. క్రీడలు విద్యార్థులలో క్రమశిక్షణ, ధైర్యం, పోరాట స్ఫూర్తిని పెంపొందిస్తాయని తెలిపారు. జపాన్, చైనా వంటి దేశాల్లో కరాటేకు ప్రత్యేక స్థానం ఉందని పేర్కొన్నారు. కరాటే సాధన



ద్వారా శారీరక దారుఢ్యంతో పాటు ఆత్మవిశ్వాసం, ఏకాగ్రత పెరుగుతాయని అన్నారు. అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో విద్యార్థులు క్రమశిక్షణతో ముందుకు సాగుతున్నారని అభినందించారు.డాక్టర్ వి. నరేందర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల సమగ్ర అభివృద్ధి కోసం ప్రత్యేక ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి వచ్చిన క్రీడాకారులు పోటీల్లో పాల్గొనడం సంతోషకరమని పేర్కొన్నారు.ఈ పోటీలలో తెలంగాణ రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి వచ్చిన సుమారు 450 మంది క్రీడాకారులు వివిధ విభాగాల్లో పాల్గొన్నారు. విజేతలకు బంగారు, రజత, కాంస్య పతకాలు ప్రదానం చేశారు.పోటీలకు హాజరైన క్రీడాకారులకు అల్ఫోర్స్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో భోజన వసతి కల్పించారు. కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన కోచ్‌లు, మేనేజర్లు, న్యాయనిర్ణేతలు పాల్గొన్నారు.

## పెద్దపులి దాడి.. ఆవు మృతి

### అప్రమత్తంగా ఉండాలని అటవీశాఖ హెచ్చరిక

కొడిమ్యాల, మార్చి 15,(ప్రజాజ్యోతి):
జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం దమ్మయ్యపేట గ్రామ శివారులో పెద్దపులి దాడిలో ఆవు మృతి చెందిన ఘటన వెలుగులోకి వచ్చింది. అటవీశాఖ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని గంగారాం తండా గ్రామానికి చెందిన తేజావత్ నరహరి అనే రైతు శనివారం సాయంత్రం పొలం పనులు ముగించుకొని పశువులను పొలం వద్ద కట్టేసి ఇంటికి వెళ్లాడు. ఆదివారం ఉదయం పొలం వద్దకు వెళ్లి చూడగా తన ఆవు మృతిచెందినట్లు గుర్తించాడు. దాడి జరిగిన తీరును గమనించి పెద్దపులి దాడి చేసి ఉండవచ్చని అనుమానం వ్యక్తం చేశాడు. వెంటనే గ్రామస్తులకు సమాచారం ఇవ్వడంతో వారు అక్కడికి చేరుకొని పరిశీలించారు. అనంతరం అటవీశాఖ అధికారులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న అటవీశాఖ అధికారులు సంఘటన స్థలానికి చేరుకొని పాదముద్రలు, ఆవుపై ఉన్న గాయాల ఆధారంగా



పెద్దపులి దాడి చేసినట్లు నిర్ధారించారు. ఈ ఘటనతో గ్రామస్తులు, రైతులు భయాందోళనకు గురయ్యారు. ఇటీవల అటవీ ప్రాంత శివారు గ్రామాల్లో అడవి జంతువుల సంచారం పెరుగుతుండటంతో పశువులు, రైతుల భద్రతపై ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. అటవీ ప్రాంత శివారు గ్రామాల రైతులు, గ్రామస్తులు అప్రమత్తంగా ఉండాలని అటవీశాఖ అధికారులు సూచించారు. పొలం పనులకు వెళ్లే సమయంలో గుంపులుగా వెళ్లాలని, రాత్రి వేళల్లో పశువులను అడవి ప్రాంతాలకు సమీపంలో వదలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్చరించారు.

## పట్టణ స్వచ్ఛత కోసం నిరంతరం శ్రమిస్తున్న కార్మికులు

### .. మున్సిపల్ ఛైర్మెన్ కట్కం రవీందర్

రాయికల్, మార్చి 15 (ప్రజా జ్యోతి)
పారిశుద్ధ్య కార్మికులు పట్టణ స్వచ్ఛత కోసం



నిరంతరం శ్రమిస్తున్నారని మున్సిపల్ ఛైర్మెన్ కట్కం రవీందర్ అన్నారు.తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన 'ప్రజాపాలన–ప్రగతి ప్రణాళిక' 99 రోజుల కార్యాచరణ లో భాగంగా ఆదివారం రాయికల్ పట్టణంలో గాంధీ చౌక్ ప్రాంతంలో రోడ్లు శుభ్రపరచి ప్లాస్టిక్ నివారణ పై అవగాహన కల్పించారు. అనంతరం మున్సిపల్ కార్యాలయంలో పారిశుద్ధ్య కార్మికులకు వ్యక్తిగత రక్షణ పరికరాలు పంపిణీ చేసి,ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో షుగర్, బీపీ పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో కీలక పాత్ర పోషిస్తున్న పారిశుద్ధ్య సిబ్బందికి ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని వినియోగం చేసుకోవాలని అన్నారు.పారిశుద్ధ్య కార్మికులు పట్టణ స్వచ్ఛత కోసం నిరంతరం శ్రమిస్తున్నారని, వారి ఆరోగ్యం,భద్రతకు ప్రాధాన్యత ఇవ్వడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. పని ప్రదేశంలో పారిశుద్ధ్య కార్మికులకు భౌతిక గాయాలు, ఇన్ఫెక్షన్ల బారిన పడకుండా అందించిన "వ్యక్తిగత రక్షణ పరికరాలు" భద్రత కల్పిస్తాయని వాటిని వినియోగించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కీర్తి నాగరాజు,వైస్ చైర్మన్ తురగ సౌజన్య,కౌన్సిలర్ పుర్రె శ్రీధర్,రాకేష్,వైద్యులు డాక్టర్ అనిల్,మేనేజర్ వెంకటి,నాయకులు తురగ శ్రీధర్,మచ్చ శేఖర్,తోపారపు సురేష్,వేముల రాము, వార్డు అధికారులు ప్రత్యూష, వైద్య సిబ్బంది సంతోష్,రమ,వరలక్ష్మి, మెప్మా సిబ్బంది ,పారిశుద్ధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



## కేశవపట్నంలో పారిశుద్ధ కార్మికులకు ఘన సన్మానం:

### ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా వైద్య పరీక్షలు నిర్వహణ

శంకరపట్నం: మార్చ్ 15 (ప్రజాజ్యోతి)
కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలంలో కేశవపట్నం గ్రామంలో ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమం భాగంగా గ్రామ పంచాయతీ మల్టీ పర్పస్ వర్కర్లకు ఆదివారం ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కేశవపట్నం సర్పంచ్ గోదారి రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించారు.
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన శంకరపట్నం మండల పరిషత్ అధికారి కే. ప్రభాకర్ మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి, పరిశుభ్రత పరిరక్షణలో పరిశుద్ధ కార్మికుల పాత్ర ఎంతో కీలకమని తెలిపారు. గ్రామాలను పరిశుభ్రంగా ఉంచడంలో వారు చేస్తున్న సేవలు ప్రశంసనీయమని ఆయన అన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ గోదారి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ గ్రామ పరిశుభ్రత కోసం నిరంతరం శ్రమిస్తున్న పరిశుద్ధ కార్మికుల సేవలను గుర్తిస్తూ వారిని సన్మానించడం ఆనందంగా ఉందన్నారు. ప్రభుత్వం చేపడుతున్న ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలను గ్రామస్థుల సహకారంతో విజయవంతం చేస్తామని తెలిపారు. గ్రామంలో పరిశుభ్రత, ఆరోగ్య పరిరక్షణకు పంచాయతీ ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇస్తుందని పేర్కొన్నారు.తదనంతరం ప్రభుత్వ వైద్యాధికారి డా. గొట్టే శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో పరిశుద్ధ కార్మికులకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. వారికి ఆరోగ్య సంరక్షణ, ఆహారపు అలవాట్లు, వ్యక్తిగత పరిశుభ్రత, పనిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు మహమ్మద్ మెయిన్, శ్రీనివాస్, పోచయ్య, రజిత, విజయ, వనిత, సాత్విక, పంచాయతీ కార్యదర్శి దురిశెట్టి నర్సయ్య, మెడికల్ సూపర్వైజర్ సీహెచ్ అనిల్ కుమార్, ఏఎన్ఎం శ్రీవాణి, ఆశా కార్యకర్తలు సుజాత, కోమల, అంగన్వాడీ టీచర్ ఆరేపల్లి సుమలత, గ్రామ పంచాయతీ సిబ్బంది మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

## పార్టీలకు అతీతంగా ఊరికి సేవ చేస్తా: ముత్యాల స్వామి

(గొల్లపెల్లి మర్చి 14 ప్రజాజ్యోతి)
గొల్లపెల్లి మండలం మల్లన్నపేట్ ఊరి ప్రజలకు సేవ చేయడం తన అదృష్టంగా భావిస్తున్నానని ఉపసర్పంచి ముత్యాల స్వామి తెలిపారు గ్రామ అభివృద్ధి మరియు ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఎప్పుడూ కృషి చేస్తానని ఆయన అన్నారు గ్రామ ప్రజల సహకారంతో అభివృద్ధి



కార్యక్రమాలు ముందుకు తీసుకెళ్తామని ప్రతి ఒక్కరి సమస్యను పరిష్కరించేందుకు ప్రయత్నిస్తామని తెలిపారు ప్రజలకు అవసరమైన సేవలు అందించడం తన బాధ్యతగా భావిస్తున్నానని ఉపసర్పంచి ముత్యాల స్వామి పేర్కొన్నారు గ్రామ ప్రజలు కూడా అభివృద్ధి కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని ఆయన కోరారు అలాగే స్కూల్ పిల్లలు కూడా మంచి చదువులు చదివి ఊరుకు పేరు తేవాలని ఆయన కోరారు మీరు మంచి చదువులు చదివి పైకి ఎదగాలనే నా ఆశ తప్ప వేరే ఉద్దేశం కాదు మీరు ఈ పదోవ తరగతి పరీక్ష పేపర్ మంచిగా రాసి జిల్లా టాపర్గా లేదా మండల్ టాపర్గా నిలిస్తే మన మల్లన్న పేట గ్రామానికి పేరు వస్తుందన్న ఒకే ఒక ఆశ మిమ్ములను చూసి తోటి విద్యార్థులు కూడా మంచి చదువులు చదవాలని భావన వారి దృష్టికి వస్తుంది అని తెలిపారు.

## చిన్న చిన్న మనస్పర్ధల కారణంగా వ్యక్తి ఆత్మహత్య

(గొల్లపెల్లి ప్రజాజ్యోతి మర్చి15)
గొల్లపల్లి మండలం చిల్వకోడూరు గ్రామానికి చెందిన కాంపల్లి రాము వయసు 26 సంవత్సరాలు కులం ఎస్సీ మాదిగ అతడు ఇంట్లో మనస్పర్ధల కారణంగా తేదీ 13 శుక్రవారం రోజున ఉదయం 11.30 గంటలకు ఇంట్లో ఎవరికీ చెప్పకుండా చేయకుండా వెళ్లినాడు అని తెలిపారు ఆదివారం రోజున ఉదయం కోటిలింగాల గ్రామం గోదావరి నది లో తప్పిపోయిన రాము యొక్క శవం కనిపించి నది అని తెలువగా వుట వుటిన పోలీసులు సంఘటన స్థలానికి చేరుకున్నారు ఇట్టి విషయమై స్థానిక గొల్లపల్లి ఎస్ఐ ఎం కృష్ణ సాగర్ రెడ్డి కి మృతుడి తమ్ముడు కాంపల్లి లక్ష్మణ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టమైనది ఎస్సై తెలిపారు.



## గ్రామ సిబ్బందికి సన్మానం - ఆరోగ్య పరీక్షలు నిర్వహణ

ముస్తాబాద్, మార్చ్ 15 ( ప్రజా జ్యోతి):
ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఆదివారం రోజున బదనకల్ గ్రామంలో గ్రామ సిబ్బందికి సన్మాన కార్యక్రమంతో పాటు వారి ఆరోగ్య పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం జరిగింది.



ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చిగురు నరేష్, గ్రామ కార్యదర్శి నవ్య , ఏఎన్ఎం ప్రమీల , వార్డు మెంబర్లు యాదగిరి గౌడ్, సౌమ్య సురేష్ గౌడ్, పద్మ శ్రీనివాస్ గౌడ్, కారోబర్ సాయి తదితరులు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా సర్పంచ్ చిగురు నరేష్ మాట్లాడుతూ, గ్రామ సిబ్బంది ఆరోగ్యంగా మరియు సంతోషంగా ఉంటేనే గ్రామ అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. వారు చేసే పని పరిపూర్ణంగా ఉంటే సర్పంచ్ మరియు వార్డు మెంబర్లు కూడా సమర్థవంతంగా పని చేయగలరని తెలిపారు. అందరి సహకారం మరియు కృషితో గ్రామాన్ని ఉత్తమ గ్రామంగా తీర్చిదిద్దుకునే అవకాశం ఉంటుందని చెప్పారు.
గ్రామ సిబ్బంది ఎల్లప్పుడూ ఆరోగ్యంగా ఉండి గ్రామ ప్రజలకు తమ సేవలను నిరంతరం అందించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.

## ముస్తాబాద్‌లో నూతన స్వశక్తి మహిళా భవనం భూమిపూజ కార్యక్రమం

ముస్తాబాద్, మార్చ్ 15 ( ప్రజా జ్యోతి ):
ముస్తాబాద్ మండల కేంద్రంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నూతన స్వశక్తి మహిళా భవనం నిర్మాణానికి భూమిపూజ ఆదివారం రోజున కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్



పార్టీ అధ్యక్షులు ఏళ్ళ బాల్ రెడ్డి , ఇతర పార్టీ నాయకులు మరియు మహిళలు పాల్గొన్నారు. మహిళల అభివృద్ధి, సాధికారత కోసం నిర్మించబడుతున్న ఈ మహిళా భవనం భవిష్యత్తులో మహిళలకు అనేక కార్యక్రమాలు నిర్వహించుకునేందుకు ఉపయోగపడుతుందని నాయకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న వారంతా మహిళల పురోగతికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను అభినందించారు.

## పారిశుద్ధ్య కార్మికులకు అవసరమైన సామాగ్రి, నిత్యావసర వస్తువులు,యూనిఫామ్ పంపిణి చేసిన:-సర్పంచ్ గాదె స్రవంతి-సుధాకర్

రామగుండం ప్రజాజ్యోతి మార్చి 15
రామగుండం ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజులు .కార్యక్రమం లో భాగంగా అంతర్గాం మండలంలో ని ఆకెనపల్లి గ్రామం లో పారిశుధ్య



కార్మికులకు గ్రామ సర్పంచ్ గాదె స్రవంతి సుధాకర్ . వార్డు సభ్యులు . సాగర్,ఉప్పులేటి మల్లమ్మ,ఉప్పులేటి పద్మ, మెండే కవిత,గ్రామ సెక్రటరీ . రమేష్, అవసరమైన సామాగ్రి, నిత్యావసర వస్తువులు యూనిఫామ్ పంపిణీ చేయడం జరిగింది. తదితరులు పాల్గొన్నారు

## రాష్ట్ర మహాసభ ఎన్నికల్లో అమరవాది లక్ష్మీనారాయణకే మద్దతిచ్చిన వైరా ఆర్యవైశ్య సంఘం



**ఖమ్మం వైరా: మార్చి 15 ప్రజాజ్యోతి** ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడిగా అమరవాది లక్ష్మీనారాయణకే వైరా ఆర్యవైశ్య సంఘం మద్దతు ఉంటుందని తెలిపారు. హైదరాబాద్ లకిడికపూల్ వాసవి గార్డెన్స్ నందు ఈనెల 17వ తేదీన నిర్వహించే తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ ఎన్నికలకు సంబంధించి అమరవాది లక్ష్మీనారాయణ పోటీ చేయనున్న నేపథ్యంలో వైరా మండల ఆర్యవైశ్య మహాసభ సంపూర్ణ మద్దతు ప్రకటించింది. తమ అమూల్యమైన ఓటు అమరావది లక్ష్మీనారాయణకి వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలంటూ వైరా ఆర్యవైశ్య మహాసభ శనివారం వైరా వాసవి కన్యకా పరమేశ్వరి కళ్యాణ మండపంలో నిర్వహించిన సభలో తీర్మానించారు. లక్ష్మీనారాయణ గెలుపు కోసం కృషి చేస్తామంటూ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైరా మండల ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు మిట్టపల్లి కిరణ్ కుమార్ ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర నాయకులు వనమా విశ్వేశ్వరరావు ఆర్యవైశ్య కళ్యాణమండపం అధ్యక్షుడు డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణమూర్తి ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ మొదటి ఉపాధ్యక్షులు నూకల శ్రీనివాసరావు, నూకల ప్రసాద్ రావు, కొమిరిశెట్టి శ్రీధర్, గజ్జల కృష్ణమూర్తి, దొడ్డ సుధాకర్, వనమా మల్లికార్జునరావు, కొల్లా రాంబాబు పాల్గొన్నారు

లైన్, కమల్ మిత్ర ఫార్మసీ

## ఆధ్వర్యంలో బీపీ, షుగర్ పరీక్షలు

**సత్తుపల్లి మార్చి15(ప్రజా జ్యోతి)** పట్టణంలోని మున్సిపల్ చైర్ పర్సన్ రెహనా కమల్ ఇటీవల ప్రారంభించిన కమల్ మిత్ర ఫార్మసీ, ప్రజలకు ప్రజా సేవ చేయాలనే ఉద్దేశంతో, ఆదివారం లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సుమారు 200 మందికి బిపి,షుగర్,బ్లడ్ గ్రూపు పరీక్షలను నిర్వహించారు. ఈ సందర్భంగా కమల్ మిత్ర ఫార్మసీ యాజమాన్యం మాట్లాడుతూ పట్టణంలోని ఎక్కడికైనా ఉచితంగా మందులు పంపిణీ చేస్తామని, ఉత్తమైన క్వాలిటీ మందులు మా ప్రత్యేకత అని, రీజనబుల్ రేట్లతో,ప్రజలకు సేవ చేసేందుకు ముందుకు వచ్చామని, ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, మా వ్యాపార అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో లైన్స్ బాధ్యులు గోగడ రవి,21 వార్డు కౌన్సిలర్ మందపాటి ప్రభాకర్ రెడ్డి, మహమ్మద్ రహమత్ పాషా,వహీద్, వలి, దివాకర్, నరేంద్ర, చందు, ఫార్మసీ సిబ్బంది ఉన్నారు.



పారిశుద్ధ కార్మికులను

## సన్మానించిన సర్పంచ్ నంద్రు అశ్విని

**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి** ప్రజా పాలన -ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఎర్రుపాలెం గ్రామపంచాయతీ కార్యాలయం నందు సర్పంచ్ నంద్రు అశ్విని అధ్యక్షతన మల్టీపర్పస్ వర్కర్లకు ఘన సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 99 రోజుల కార్యక్రమాన్ని పంచాయతీ సిబ్బంది ఇచ్చిన షెడ్యూల్ ప్రకారం పనులు పూర్తి చేసి మన పంచాయతీని జిల్లాలోనే ఆదర్శవంతమైన గ్రామపంచాయతీగా తీర్చిదిద్దటంలో పారిశుధ్య కార్మికుల సహకారం ఎంతో అవసరమని తెలియజేశారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలు వినియోగించుకోవాలని ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమానికి ప్రజలందరూ పెద్ద ఎత్తున సహకరించాలని గ్రామ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. గ్రామంలోని తక్షణ అవసరాలైన పారిశుద్ధ్యం, మంచినీటి సరఫరా, వీధిలైట్లను ఎప్పటికప్పుడు సజావుగా ఉండేటట్టు నిర్వహిస్తున్నామని తెలియజేశారు. ఇంకా అవసరమైతే మన ఉప ముఖ్యమంత్రి వర్యులు భట్టి విక్రమార్క గారి ద్వారా మన గ్రామ పంచాయితీకి ఎక్కువ నిధులు తీసుకొని రావడానికి కృషి చేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ షేక్ శభాష్, పంచాయతీ కార్యదర్శిఏలేశ్వర రావు,వార్డు సభ్యులు బాలరాజు, గౌస్య బేగం, దేవరకొండ ప్రభాకర్, షేక్ హుస్సేన్,శీలవేణి, గోపాల రావు, టౌన్ అధ్యక్షులు షేక్ ఇస్మాయిల్ పార్టీ సీనియర్ నాయకులు నంద్రు జనార్ధన్, దేశపోగు రోశయ్య, దేశపోగు కిషోర్, షేక్ అన్వర్, దేవరకొండ సుధాకర్, నంద్రు రాజా, పంచాయతీ సిబ్బంది దూదిగం శ్రీనివాసరావు, చిన్న, చిన్నమ్మాయి, మల్లేశ్వరి, ఈశ్వరమ్మ, పోతయ్య, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

శిక్షణను సద్వినియోగం

## చేసుకొని జనగణన పకడ్బందీగా చేపట్టాలి

– జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి





**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** జనగణన-2027 ను పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్, జిల్లా ప్రధాన గణన అధికారి అనుదీప్ దురిశెట్టి అన్నారు. ఆదివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అధికారులకు చేపట్టిన 3 రోజుల శిక్షణా కార్యక్రమాన్ని కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ జనగణన సమాచారం వివిధ పథకాల రూపకల్పన, నియోజకవర్గాల పునర్విభజన, ఓటరు నమోదు ప్రక్రియ లో ఎంతో కీలకమని అన్నారు. జనగణన ఎన్యుమరేషన్ బ్లాక్ ఎంపిక ప్రక్రియ చేయాలన్నారు. జనగణన లో తొలిసారిగా డిజిటల్ ఆధారంగా గణన ప్రక్రియ, పౌరులు వెబ్ ఆధారంగా తమ వివరాలను స్వయంగా నమోదు చేసుకొనే అవకాశాన్ని కల్పించాలని కలెక్టర్ తెలిపారు. మొదటి దశలో ఇండ్ల జాబితా ప్రక్రియ ను 11 మే, 2026 నుండి 9 జూన్, 2026 వరకు, రెండవ దశలో జనగణన ఫిబ్రవరి, 2027 నెలలో జరుగునని కలెక్టర్ అన్నారు. శిక్షణ లో ఛార్జ్ అధికారులైన తహశీల్దార్లు, అదనపు ఛార్జ్ అధికారులైన మండల పరిషత్ అభివృద్ధి అధికారులు,మునిసిపల్ పరిధిలోని మునిసిపల్ కమిషనర్లు, మేనేజర్లు హాజరుకాగా, డైరెక్టరేట్ జనగణన విభాగం సంయుక్త సంచాలకులు శ్రీకాంత్, మాస్టర్ ట్రైనర్ రవికుమార్ శిక్షణ ను ఇవ్వనున్నారు. శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా గణనాధికారి ఏ. శ్రీనివాస్ ఏ.శ్రీనివాస్ సమన్వయం చేస్తూ,జనగణన యొక్క ప్రాముఖ్యత, ఇందులో వివిధ అధికారుల పాత్రను వివరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ, జిల్లా పంచాయతీ అధికారి రాంబాబు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ కార్మికుల ఆరోగ్య భద్రత నా బాధ్యత

- చైర్ పర్సన్ డాక్టర్ చంద్రకళ
- మెరుగైన సేవలు అందించండి ప్రజల మన్ననలు పొందండి
- వైస్ చైర్మన్ కట్ల సంతోష్



**ఖమ్మం వైరా: మార్చి 15 ప్రజాజ్యోతి** పారిశుద్ధ కార్మికుల ఆరోగ్య భద్రత తమ బాధ్యత అని వైరా మున్సిపాలిటీ చైర్పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ అన్నారు. పల్లె వెలుగు ప్రగతి బాట కార్యక్రమంలో భాగంగా ఆదివారం మున్సిపాలిటీ కార్యాలయం ముందు ఏర్పాటుచేసిన పారిశుద్ధ కార్మికుల వైద్య పరీక్షల సదస్సులో ఆమె మాట్లాడారు. మున్సిపాలిటీని నిరంతరం పరిశుభ్రంగా ఉంచటంలో సఫాయి కార్మికుల పాత్ర అమోహమన్నారు. ఉదయం నుండి సాయంత్రం వరకు వీధులు శుభ్రపరచడంలో ప్రధాన భూమిక పోషిస్తున్న కార్మికులకు కృతజ్ఞతలు తెలిపారు. డ్రైనేజీలలో పేరుకుపోయిన మురికి వ్యర్థాలను తొలగిస్తున్నప్పుడు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. పని పూర్తికాగానే శానిటైజర్ ద్వారా, సోప్ ద్వారా చేతులు శుభ్రంగా కడుక్కోవాలి తెలిపారు. సిబ్బందికిచ్చే కోటులను కంపల్సరిగా ధరించాలని, దోమల నుండి తమని తాము రక్షించుకోవాలని అన్నారు. పారిశుద్ధ్యంలో నిమగ్నమై ఆరోగ్యాలను అశ్రద్ధ చేయవద్దు అన్నారు. ఆరోగ్యంగా ఉంటేనే మున్సిపాలిటీ శుభ్రంగా ఉంచడంలో ఉత్సాహంగా పనిచేస్తారని తెలిపారు. ముఖ్యంగా కార్మికులు పోషక ఆహారాన్ని తీసుకోవాలని నిత్యం దృఢంగా ఆరోగ్యంగా ఉండాలని కోరారు. గతంలా కాకుండా కార్మికులకు జీతాలు సకాలంలో అందించే బాధ్యత తనదని అన్నారు. ఇప్పటికే పెండింగ్లో ఉన్న జీతాలకు చెక్కును ఇచ్చామని తెలిపారు. అనంతరం కార్మికులకు సానిటేషన్ కిట్లను అందించిన తర్వాత, డాక్టర్ చంద్రకళ స్వయంగా కౌన్సిలర్లను, కార్మికులను శతస్కోప్ ద్వారా నాడిని పరిశీలించారు. ఆరోగ్య సూత్రాలను వివరించారు. కావలసిన వారికి మందులు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ కట్ల సంతోష్, ఖమ్మం జిల్లా డాక్టర్ అసోసియేషన్ చైర్మన్ డాక్టర్ కాపా మురళీకృష్ణ, కౌన్సిలర్లు మాదిరేని సునీత వుంద్రు రాజ్యలక్ష్మి మూడు శ్రీకాంత్ తిరపతి శివకుమారి నిమ్మ తోట శ్రావణి నల్లమోతు శ్రీదేవి ముళ్లపాటి విజయలక్ష్మి గోరంట్ల శ్రీదేవి బత్తుల సుమతి చింతనిప్పు శ్రీదేవి మున్సిపల్ కమిషనర్ గురులింగం ప్రభుత్వ డాక్టర్ బత్తినేని శ్రీహర్ష నాయకులు వేముల రత్నాకర్ తిరుపతి శ్రీను మున్సిపల్ సిబ్బంది కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



## మధిర స్వేరో కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా మాన్యవర్ కాన్సీరామ్ 92వ జయంతి వేడుకలు

– స్వేరో మధిర నియోజకవర్గం అధ్యక్షులు శాంపొంగు శ్యామ్ సుందర్ స్వేరో



**చింతకాని మార్చి 15:(ప్రజా జ్యోతి)** చింతకాని మండల పరిధిలోని తిర్లాపురం గ్రామంలో స్వేరో మధిర నియోజకవర్గ అధ్యక్షులు శాంపొంగు శ్యామ్ సుందర్ స్వేరో అధ్యక్షతన మరియు గ్రామ సర్పంచ్ చాపలమడుగు వీరబాబు ఆధ్వర్యంలో మాన్యవర్ కాన్సీరాం 92వ జయంతి వేడుకలు ఆదివారం నాడు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాన్సీరాం చిత్రపటానికి గ్రామ సర్పంచ్ చేపలమడుగు వీరబాబు మరియు ఉప సర్పంచ్ గోగుల నాగమణి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా స్వారో కమిటీ వారు మాట్లాడుతూ మాన్యవర్ కాన్సీరాం మార్చి 15/1934న పంజాబ్ రాష్ట్రంలో జన్మించారని తెలిపారు. బాబా సాహెబ్ అంబేద్కర్ ఆలోచన విధానాన్ని దేశంలో కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు సైకిల్ పై తిరుగుతూ వ్యాప్తి చేశారన్నారు. అలాగే పూలే, సాహూ, మహారాజ్, నారాయణ గురు, పెరియార్ మహనీయుల ఆలోచన విధానాన్ని తెలియజేస్తూ బహుజనులకు రాజ్యాధికారం రావాలని ఏప్రిల్ 14/1984న బహుజన్ సమాజ్ పార్టీ ఏర్పాటు చేసి బెహన్ కుమారి మాయవతిని భారతదేశంలో పెద్ద రాష్ట్రమైన ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి 1994 లో ముఖ్యమంత్రిని చేసి బహుజనులకు రాజ్యాధికారం ఇచ్చిన మహోన్నతమైన వ్యక్తి కాన్సీరాం అని కొనియాడారు. 1991లో భారతదేశంలో బీసీలకు మండల కమీషన్ పై పోరాటం చేసి బీసీలకు రిజర్వేషన్లు అందించిన మహా దర్శనీయకుడు కాన్సీరాం అన్నారని గ్రామ సర్పంచ్ అన్నారు. ఈ కార్యక్రమంలో బోనకల్ మండల స్వేరో కమిటీ సభ్యులు మాగి ముఖేష్ స్వేరో, చింతకాని మండల స్వేరో కమిటీ సభ్యులు, కోప్పూరి నవీన్ స్వేరో, మాతంగి రాజేష్ స్వేరో, కొలికపోగు రాజేష్ స్వేరో, తిర్లాపురం 6వ వార్డ్ మెంబర్ ఐతం విజయ, చేపలమడుగు దీపిక, అంజమ్మ, ధనమ్మ, నవీన్ ముదిరాజ్, సతీష్ ముదిరాజ్, భార్గవ్ ముదిరాజ్, లక్ష్మీనారాయణ ముదిరాజ్, నరేష్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

## ఏప్రిల్ నెలాఖరు నాటికి గోద్రెజ్ ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ పనులు పూర్తి

- రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావు
- లాభదాయక పంటల వైపు రైతులు దృష్టి సారించాలి
- ఫ్యాక్టరీ సమీపంలో సీడ్ గార్డెనింగ్ ఏర్పాటుకు చర్యలు
- కొణిజెర్ల మండలం అంజనాపురంలో ఏర్పాటు చేస్తున్న గోద్రెజ్ ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ పనుల పురోగతిని పరిశీలించిన మంత్రి తుమ్మల





**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ఏప్రిల్ నెలాఖరు నాటికి గోద్రెజ్ ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ పనులు పూర్తి చేసి రైతులకు అందుబాటులోకి తీసుకురావాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావుహా ఆదివారం కొణిజెర్ల మండలంలో పర్యటించి అంజనాపురంలో ఏర్పాటు చేస్తున్న గోద్రెజ్ ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ పనుల పురోగతిని, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ స్వర్గీయ ఎన్టీఆర్ హయాంలో ఉమ్మడి రాష్ట్రంలో ఆయిల్ పామ్ మొక్కలు తీసుకొచ్చి మొదటిసారిగా నాటడం జరిగిందని అన్నారు. అప్పటివరకు మనకు ఈ పంట లేదని, రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు కూడా ఆయిల్ పామ్ పంట విస్తరణ కోసం అనుమతులు తాను సాధించినట్లు మంత్రి అన్నారు. ప్రతి ఎకరానికి 51 వేల రూపాయలు సబ్సిడీ ప్రభుత్వం రైతులకు అందిస్తుందని అన్నారు. పంటల మార్పిడి చేసుకోలేకపోతే రైతులు ఇబ్బందులు పడతారని, ధాన్యం కొనుగోలును కేంద్ర ప్రభుత్వం క్రమంగా తగ్గిస్తున్నదని తెలిపారు. పంజాబ్ రాష్ట్రంలో వరి పంట వేయకపోతే డబ్బులు ఇస్తున్నారని అన్నారు. యూరియా అధిక వాడకం వల్ల పంజాబ్ లో క్యాన్సర్ ఎక్కువ అయిందని, ప్రస్తుతం మన దగ్గర కూడా యూరియా ఎక్కువగా వాడుతున్నామని దీనివల్ల నష్టాలు వస్తాయని అన్నారు. పంటల మార్పిడి విధానం రైతులు తప్పని సరిగా అనుసరించాలని లేని పక్షంలో చాలా నష్టాలు వస్తాయని మంత్రి అప్రమత్తం చేశారు. మల్టీ నేషనల్ కంపెనీ గోద్రెజ్ వ్యవసాయ ఉత్పత్తులపై దృష్టి సారించిందని, ఏపీలో గతంలోనే ఫ్యాక్టరీలు ఏర్పాటు చేశారని ప్రస్తుతం ఖమ్మంలో ఫ్యాక్టరీ నిర్మాణ పనులు జరుగుతున్నాయని అన్నారు. ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ తో పాటు ఇక్కడ రీసెర్చ్ డెవలప్మెంట్ సెంటర్ కూడా ఏర్పాటు చేస్తున్నామని, రైతులకు ఎటువంటి సందేహాలు ఉన్న నివృత్తి చేసుకోవచ్చని మంత్రి తెలిపారు. ఈ నెల 22న సిద్దిపేట జిల్లాలో సీఎం రేవంత్ చేతుల మీదుగా జరిగే నూతనంగా నిర్మించిన నర్మెట్ట ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవానికి రైతులందరూ వెళ్లాలని, అక్కడ 3 రోజుల పాటు వ్యవసాయ ప్రదర్శన ఉంటుందని అన్నారు. సీడ్ గార్డెనింగ్ ఏర్పాటుకు కంపెనీలకు ప్రభుత్వం నుంచి సంపూర్ణంగా సహకారం అందిస్తామని అన్నారు. సీడ్ గార్డెనింగ్ కోసం రైతుల దగ్గర్నుంచి భూమి తీసుకునే సమయంలో వారు సంతోషంగా ఉండేలా పరిహారం అందించాలని మంత్రి ఆదేశించారు. సీడ్ గార్డెనింగ్ ఏర్పాటు చేయడం ద్వారా దేశ రైతాంగానికి ఉపయోగపడుతుందని, దీనికి ప్రతి ఒక్కరూ సహకరించాలని మంత్రి కోరారు. అకాల వర్షాలు,కరువు కాటకాలకు తట్టుకొని నిలబడే పంట ఆయిల్ పామ్ అని అన్నారు. మిర్చి, మొక్క జొన్న, చివరికి వరిలో కూడా అంతర్ పంట కింద సాగు చేసి మొదటి 3 సంవత్సరాలు ఆదాయం సమకూర్చుకోవచ్చని తెలిపారు. ధాన్యం పంట సాగు వైపు కాకుండా వక్క, జాజి, ఆయిల్ పామ్ వంటి లాభదాయక పంటల వైపు రైతులు దృష్టికి సారించాలని అన్నారు. కష్టాలు లేకుండా తక్కువ ఖర్చుతో మంచి ఆదాయం వచ్చే పంట ప్రస్తుత పరిస్థితుల్లో ఆయిల్ పామ్ మాత్రమేనని అన్నారు. సీడ్ గార్డెనింగ్ కు సంబంధించి ఫ్యాక్టరీ సమీపంలో ఏర్పాటు చేసేందుకు అనువైన స్థలం రైతులను ఒప్పించి నెలాఖరు నాటికి సేకరణ చేయాలని అన్నారు. ఫ్యాక్టరీ వద్ద రోడ్లు, సబ్ స్టేషన్ సకాలంలో అందేలా చూడాలని అన్నారు. వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ గోద్రెజ్ ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ రావడం ద్వారా రైతులకు చాలా ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. గోద్రెజ్ ఆయిల్ పామ్ ఫ్యాక్టరీనీ త్వరగా పూర్తి చేసుకొని ప్రారంభించుకునే విధంగా అవసరమైన అన్ని రకాల సహాయ, సహకారాలు అందిస్తామని అన్నారు. ఆయిల్ పామ్ సాగు జిల్లాలో క్రమంగా పెరుగుతుందని, ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ద్వారా స్థానిక రైతాంగానికి మేలు జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంత రావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి.పుల్లయ్య, జిల్లా ఉద్యానవన అధికారి మధుసూదన్, ప్రాజెక్ట్ డిజిఎం., సర్పంచ్, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



## 5 రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలకు సర్వం సిద్ధం..

మొదటిపేజీ తరువాయి..

వెల్లడించారు. ఈ అన్ని ప్రాంతాల్లో మే 4వ తేదీన ఓట్ల లెక్కింపు జరగనుంది. వివరాల్లోకి వెళితే, పశ్చిమ బెంగాల్‌లోని 294 స్థానాలకు రెండు విడతల్లో ఎన్నికలు జరగనున్నాయి. ఏప్రిల్ 23న తొలి దశ, ఏప్రిల్ 29న రెండో దశ పోలింగ్ నిర్వహిస్తారు. తమిళనాడులోని 234 అసెంబ్లీ స్థానాలకు ఒకే విడతలో ఏప్రిల్ 23న పోలింగ్ జరగనుంది. ఇక అసోం (126), కేరళ (140),



పుదుచ్చేరి (30) అసెంబ్లీ స్థానాలకు ఒకే దశలో ఏప్రిల్ 9వ తేదీన పోలింగ్ నిర్వహించనున్నట్లు ఈసీ ప్రకటించింది. ఎన్నికల షెడ్యూల్‌కు ముందు రాజకీయ పార్టీల నేతలతో, ఆయా రాష్ట్రాల ఉన్నతాధికారులతో సమావేశాలు నిర్వహించి సలహాలు స్వీకరించామని జ్ఞానేశ్ కుమార్ వివరించారు. ఈ ఐదు ప్రాంతాల్లో మొత్తం 17.4 కోట్ల మంది ఓటర్లు ఉన్నారని, 2.18 లక్షల పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. పోలింగ్ కేంద్రాల్లో దివ్యాంగులు, వృద్ధుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామని, యువత పెద్ద ఎత్తున ఓటు హక్కు వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. మే 4న జరిగే కౌంటింగ్‌తో అభ్యర్థుల భవితవ్యం తేలనుంది.

## మహేష్ గౌడ్ సూచన స్వీకరిస్తా..

మహేష్ కుమార్ గౌడ్ అంతకుముందు డిమాండ్ చేశారు. దీనిపై స్పందించిన కేటీఆర్, మహేష్ కుమార్ గౌడ్ ఛాలెంజ్ తాను స్వీకరిస్తున్నానని, డ్రగ్స్ టెస్టుకైనా తాను సిద్ధమని ప్రకటించారు.రాజకీయ పార్టీల ప్రజాప్రతినిధులు అందరూ స్వచ్ఛందంగా డ్రగ్స్ పరీక్షలు చేయించుకుని సమాజానికి ఆదర్శంగా



నిలవాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. బాధ్యతాయుతమైన పదవుల్లో ఉన్నవారు, మాజీ ప్రజాప్రతినిధులు డ్రగ్స్ వాడటం దురదృష్టకరమని, వ్యక్తిగతంగా తాను డ్రగ్స్ వాడకాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తానని కేటీఆర్ స్పష్టం చేశారు. డ్రగ్స్ వినియోగించేది ఎంతటి వారైనా సరే, చట్టపరంగా కఠినంగా శిక్షించాలని మాజీ మంత్రి కేటీఆర్ డిమాండ్ చేశారు. అదే సమయంలో, ఆధారాలు లేకుండా తనపై ఆరోపణలు చేసినా.. ఈ కేసులోకి లాగాలని చూస్తే కనుక చట్టపరమైన నోటీసులు ఇస్తానని కేటీఆర్ హెచ్చరించారు.కేటీఆర్‌పై గతంలో రేవంత్ రెడ్డి పలుమార్లు ఆరోపణలు చేశారు. తన బొచ్చు కూడా ఇస్తాను టెస్టులు చేపించుకోవాలని మంత్రిగా ఉన్న సమయంలో కేటీఆర్ బదులిచ్చారు. ఎలాంటి డ్రగ్స్ టెస్టులకైనా సిద్ధమేనని, అయితే నిరాధార ఆరోపణలు చేసినా, తన పరువుకు భంగం వాటిల్లేలా వ్యాఖ్యలు చేస్తే కనుక చట్టప్రకారం పరువునష్టం దావా వేసి నోటీసులు పంపిస్తానని గతంలో చెప్పిన మాటలను కేటీఆర్ మరోసారి గుర్తుచేశారు. బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి ఫాం హౌస్‌లో డ్రగ్స్ పార్టీ నిర్వహించడంతో పార్టీకి చెందిన మరికొందరు నేతలు, కేటీఆర్ అనుచరులు డ్రగ్స్ తీసుకుంటున్నారని కాంగ్రెస్ నేతలు సంచలన ఆరోపణలు చేశారు. డ్రగ్స్ తానెప్పుడూ తీసుకోలేదని, ఎప్పుడైనా సరే టెస్టులకు వెనుకాడనని కేటీఆర్ మరోసారి స్పష్టం చేశారు.

# ఈ నెల 22న రైతు భరోసా

మొదటిపేజీ తరువాయి..

ఈ నెల 22న సిద్దిపేట జిల్లా నర్మెట్టలో సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు. తొలి దశలో ఒక ఎకరం వరకు భూమి ఉన్న దాదాపు 70 లక్షల మంది రైతులకు రూ.3,590 కోట్ల నిధులను నేరుగా వారి ఖాతాల్లోకి జమ చేస్తారు. ఆ తర్వాత మరో 20 రోజుల వ్యవధిలో రెండో విడతగా రూ.2,650 కోట్లను అన్నదాతల ఖాతాల్లో జమ చేయనున్నారు. ఏప్రిల్ నెలాఖరు నాటికి మిగిలిన రైతులందరికీ రైతు భరోసా నిధులు అందేలా ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసింది.మొత్తంగా రాష్ట్రవ్యాప్తంగా 1.50 కోట్ల ఎకరాలకు సంబంధించి రూ.9,000 కోట్ల రైతు భరోసా నిధులు అన్నదాతల బ్యాంక్ ఖాతాల్లో జమ కానున్నాయి. ఈ ఉన్నత స్థాయి సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, వ్యవసాయ శాఖ కార్యదర్శి సురేంద్ర మోహన్ తదితర అధికారులు పాల్గొని నిధుల విడుదల ప్రక్రియను పర్యవేక్షించారు. వ్యవసాయ పనుల సమయంలో ఈ నిధులు అందడం రైతులకు ఎంతో ఊరటనివ్వనుంది.

# ఈ ప్రభుత్వం మీది.. నేను మీ సోదరుడ్ని

మొదటిపేజీ తరువాయి..

దెబ్బతీసే ప్రయత్నాల గురించి సీఎం రేవంత్ రెడ్డి నేరుగా, స్పష్టంగా మాట్లాడారు. 'నేడు ప్రపంచంలో పరిస్థితులు ఎలా ఉన్నాయో అంతా చూస్తున్నారు. ప్రస్తుతం పశ్చిమాసియాలో జరుగుతున్న యుద్ధం ఒక వైపు, భారతదేశంలో కూడా మన మధ్య ఈ మంటను రగిలించడానికి కొందరు ప్రయత్నిస్తూనే ఉన్నారు. కాని మనం వారి ట్రాప్‌లో పడకూడదు' అని అన్నారు. ప్రస్తుత రాజకీయ, సామాజిక వాతావరణంలో ఇది స్పష్టమైన సంకేతం, ధైర్యమైన సందేశంగా పేర్కొన్నారు. రంజాన్ పవిత్రత, ఇస్లామిక్ బోధనలను ప్రస్తావిస్తూ సీఎం రేవంత్ మాట్లాడారు. రంజాన్ మాసం చాలా పవిత్రమైనది. ఈ నెలలో మీరు ప్రతిరోజూ ఐదుసార్లు నమాజ్ చేయండి. మంచి పనులు చేయండి, ఖురాన్ పఠించండి. మహమ్మద్ సాహెబ్ మనకు ఇచ్చిన ఖురాన్ చదివి మంచి చేయడానికి.. ఈ దేశాన్ని, ఈ ప్రపంచాన్ని రక్షించడానికి మీరు ప్రార్థనలు చేస్తారు' అని అన్నారు. సీఎం రేవంత్ తన ప్రసంగాన్ని ముగిస్తూ.. 'మీ ప్రార్థనల కారణంగా ఈ రోజు ప్రపంచం మనుగడ సాగిస్తోంది. మీరందరూ, మనమంతా కలిసి ఈ దేశాభివృద్ధి కోసం కృషి చేద్దాం' అని అన్నారు. సీఎం రేవంత్ ప్రసంగం ఇఫ్తార్ కార్యక్రమాన్ని కేవలం ఒక మతపరమైన కార్యక్రమం నుండి జాతీయ ఐక్యత, సామాజిక సామరస్యానికి ఒక చారిత్రాత్మక వేదికగా మార్చింది.



## నేటి నుంచి తెలంగాణ బడ్జెట్ సమావేశాలు



మొదటిపేజీ తరువాయి..

ప్రత్యేక దృష్టి సారిస్తోందన్నారు. అవసరమైన శాఖలకు నిధుల కేటాయింపులు పెంచే అంశంపైనా చర్చ జరిగినట్లు అధికార వర్గాలు తెలిపాయి. బడ్జెట్ సమావేశాలు కావడం వల్ల ఎక్కువ రోజులు జరిగే అవకాశముందని అధికారులు అంచనా వేస్తున్నారు. బడ్జెట్ సమావేశాలు అత్యంత ముఖ్యమైనవని, ఎక్కువ రోజులు జరగడంతో పాటు ఎక్కువ సమయం పాటు జరుగుతాయని శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌లు పేర్కొన్నారు. సభ లోపల, బయట కూడా ప్రశాంత వాతావరణం ఉంటేనే సమావేశాలు సాఫీగా జరుగుతాయని వారు స్పష్టం చేశారు. అనుకోని సంఘటనలు, అవాంఛనీయ పరిస్థితులు తలెత్తకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రభుత్వానికి, శాసనసభకు మంచి పేరు తీసుకువచ్చేలా పని చేయాలని అధికారులకు, శాసనసభ, మండలి కార్యదర్శులకు సూచించారు. సమావేశాలు సజావుగా జరిగేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. రాష్ట్ర మూడో శాసనసభ ఎనిమిదో సమావేశాలు, తెలంగాణ శాసన మండలి 26వ సమావేశాల నేపథ్యంలో నిర్వహణ, వసతులు, భద్రతా ఏర్పాట్లపై రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులు, పోలీసు శాఖ ఉన్నతాధికారులతో ఈరోజు శాసనసభ భవనంలోని కమిటీ హాల్‌లో సన్నాహక సమావేశం నిర్వహించారు.సభ్యులు అడిగిన సమాచారాన్ని సాధ్యమైనంత త్వరగా అందించాలని శాసనసభ, మండలి కార్యదర్శులకు స్పీకర్ గడ్డం ప్రసాద్ సూచించారు. ఆయా శాఖలకు సంబంధించిన చర్చ జరుగుతున్నప్పుడు సంబంధిత శాఖల అధికారులు అందుబాటులో ఉంటూ మంత్రులకు, సభ్యులకు తగిన సమాచారం అందిస్తూ సహకరించాలని స్పష్టం చేశారు. శాసనసభ, శాసనమండలి సమావేశాలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సజావుగా జరగడానికి పోలీసు శాఖ తరఫున చర్యలు తీసుకోవాలని సూచించారు. సభ జరుగుతున్న సమయంలో ధర్నాలు, ఆందోళనలు జరగకుండా ముందస్తుగానే సమాచారం అందుకుని, సమావేశాలు సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.ఈసారి శాసన మండలి, అసెంబ్లీ సమావేశాలు ఒకే ప్రదేశంలో జరుగుతున్నాయని, అందువల్ల అదనపు సిబ్బందిని ఏర్పాటు చేసుకోవాలని శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి సూచించారు. మండలి సమావేశాలు విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమష్టిగా పని చేయాలని, అవసరమైన నోడల్ అధికారులను, లైజనింగ్ ఆఫీసర్లను నియమించాలని సూచించారు. పెండింగ్‌లో ఉన్న ప్రశ్నలకు వెంటనే సమాధానాలు పంపించాలని తెలిపారు. తెలంగాణ పోలీస్ వ్యవస్థ దేశంలోనే సమర్థవంతమైనదని, మంచి పేరు ఉన్నదని కొనియాడారు. శాసన మండలి సమావేశాలు సజావుగా జరిగే విధంగా సహకరించాలని కోరారు.ఈ సమావేశాల్లో ధర్నాలకు ఎక్కువగా పిలుపునిచ్చే అవకాశాలు ఉన్నాయని, చలో అసెంబ్లీ కార్యక్రమాలు జరగకుండా చూడాలని, సమావేశాలకు హాజరయ్యే మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు ట్రాఫిక్ అంతరాయం కలగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మొదటి రోజు గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా శాసనసభ ప్రాంగణంలో తెలంగాణ తల్లి విగ్రహం ఆవిష్కరణ జరుగుతుందని, అందుకు అనుగుణంగా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. సభలు సజావుగా జరగడానికి రాష్ట్ర ప్రభుత్వం నుంచి అవసరమైన పూర్తి సహాయ, సహకారాన్ని అందిస్తామని శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు. కో–ఆర్డినేషన్ కోసం ప్రతి శాఖ నుంచి ఒక ప్రత్యేక అధికారిని నియమిస్తామన్నారు.ఈ సమావేశంలో శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్, శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డిలు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ సుల్తానియా, ప్రిన్సిపల్ సెక్రటరీ రాహుల్ బొజ్జా, ఫైనాన్స్ సెక్రటరీ గౌరవ్ ఉప్పల్, స్పెషల్ ఫైనాన్స్ సెక్రటరీ సిక్తా పట్నాయక్, డీజీపీ శివధర్ రెడ్డి, ఇతర ముఖ్య అధికారులు పాల్గొన్నారు.







భీంసారి గ్రామంలో లింగారెడ్డి హాస్పిటల్ ఆధ్వర్యంలో వుమెన్ హెల్త్ క్యాంప్ నిర్వహించడం జరిగింది ఇందులో భాగంగా ప్రెగ్నెన్స్ విమెన్స్ కి వచ్చేటటువంటి సమస్యలపై అవగాహన కల్పించటం జరిగింది ఈ కార్యక్రమంలో dr.p. Sweta MS OBG మరియు లింగారెడ్డి హాస్పిటల్ ఫౌండర్ లింగారెడ్డి గారు మరియు గ్రామ సర్పంచ్ ఉప సర్పంచ్ పాల్గొనడం జరిగింది

## కొండెక్కిన చికెన్ ధర

మొదటిపేజీ తరువాయి..

భిన్నమైన ప్రభావం చూపుతున్నాయి.చికెన్ ధరలు పెరగడానికి ప్రధాన కారణం పశ్చిమాసియా యుద్ధం. గల్ఫ్ దేశాలకు భారత్ నుంచి భారీగా గుడ్ల ఎగుమతులు జరుగుతుంటాయి. అయితే ప్రస్తుత యుద్ధ పరిస్థితుల వల్ల ఎగుమతులు నిలిచిపోవడంతో, ఆ నిల్వలన్నీ దేశీయ మార్కెట్‌కు మళ్లాయి. దీనివల్ల సరఫరా పెరిగి ధరలు తగ్గినట్లు నిపుణులు చెబుతున్నారు. ఒకవైపు ఉత్పత్తి ఖర్చులు పెరుగుతుంటే, మరోవైపు గుడ్ల ధరలు పడిపోవడం పట్ల పౌల్ట్రీ రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వినియోగదారులకు చికెన్ ధర భారంగా మారింది. మరోవైపు గుడ్డుకు ధరలు లేక రైతులు నష్టపోతున్న విచిత్ర పరిస్థితి ప్రస్తుతం కనిపిస్తోంది. ఈ స్థాయికి చికెన్ రేటు పెరగడం ఇదే తొలిసారని వ్యాపారులు అంటున్నారు. యుద్ధం మరింత కొనసాగితే ఈ ధరలు మరింత పెరిగే అవకాశం ఉంది.



## నిజాలు మాట్లాడితే బద్నాం చేస్తారా..?

### హైడ్రా రంగనాథ్, సీఎం రేవంత్ పై కవిత ఫైర్ కోర్టుకు లాగుతానని కవిత వార్నింగ్

తెలంగాణ రాజకీయాల్లో కల్వకుంట్ల కవిత స్పీడ్ ను పెంచారు. ఒకవైపు బీఆర్ఎస్ ను మరోవైపు సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వంను ముప్పుతిప్పలు పెడ్తున్నారు. ఎక్కడ చాన్స్ దొరికిన అన్నిపార్టీలపై ఆరోపణలు చేస్తు ప్రజల సమస్యలపై పోరాటం చేస్తున్నారు. ఈ క్రమంలో ఇటీవల నార్సింగీ పరిధిలో మార్చి 3న కవిత బడాబాబుల అక్రమ నిర్మాణాలపై నిరసనలు చేశారు. దీనిపై హైడ్రా మరుసటి రోజు ఇది హైడ్రా రాకన్న ముందు దీనికి అనుమతులు వచ్చాయని స్పష్టం చేసింది. వీడియోను కూడా రిలీజ్ చేశారు. దీనికి కవిత గట్టిగా కౌంటర్ వేశారు.

గతంలో ఆదిత్య కన్ స్ట్రక్షన్ కబ్జా విషయంలో హైడ్రా రంగనాథ్ 10 అక్టోబర్ 2025 లో స్థానిక అధికారులకు రాసిన లేఖను కల్వకుంట్ల కవిత బైటపెట్టారు. అంతటితో ఆగకుండా సీఎం రేవంత్ రెడ్డి, హైడ్రా కమిషనర్ రంగనాథ్ ను చీల్చి చెండాడారు. మిస్టర్ రంగనాథ్. మీ పై డిఫమేషన్ కేసు వేస్తా.. కోర్టుకు లాగుతా అంటూ హెచ్చరించారు. ఆదిత్య కన్ స్ట్రక్షన్ కబ్జాకు పాల్పడుతోందని గతంలో లెటర్ రాసిన విషయాన్ని గుర్తు చేశారు. అవే ఆరోపణలతో నేను ధర్నా చేస్తే తనను బద్నాం చేస్తారా..?.. అంటూ మండిపడ్డారు. తప్పుడు సమాచారంతో హైడ్రా ట్విట్టర్ లో వీడియోలు పెట్టడంను తీవ్రంగా మండిపడ్డరు. ఇవ్వాళ సాయంత్రం వరకు వాటిని తొలగించకపోతే నిన్ను కోర్టుకు లాగుతా.. అంటూ వార్నింగ్ ఇచ్చారు. అదే విధంగా ఈ లెటర్ ను ఆన్ లైన్ లో పెడితే.. నీ ప్రభుత్వం, నువ్వు దూకి చావాలంటూ సెటైర్లు వేశారు. నిజం మాట్లాడిన వాళ్లనే బద్నాం చేస్తారా?.. అంటూ మండిపడ్డారు. మీరు, మీ ప్రభుత్వం గ్రాఫిక్స్ డిజైనర్లా? కంటెంట్ క్రియేటర్లా?.. అంటూ ఫేక్ వార్తలపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మూసీ ప్రక్షాళన అనేది ప్రజలకు మంచి జరిగేలా ఉండాలన్నారు. ప్రజలకు మంచి చేయాలని మీకే ఉన్నట్లు అనుకుంటున్నారా ఏంటని సెటైర్లు వేశారు. మూసీ ప్రాజెక్ట్ కోసం ప్రపంచబ్యాంక్ కు రాష్ట్రాన్ని తాకట్టు పెడుతున్నారని గతంలోనే చెప్పామన్నారు. మొన్నటి ప్రజెంటేషన్ లో ప్రజలకు ఏ విధంగా మేలు చేస్తామని చెప్పలేదని ప్రశ్నించారు. గత ప్రభుత్వంలో మూసీ రివర్ బెడ్ లో నిర్మాణాలకు పర్మిషన్ ఇవ్వలేదని మరల ఇప్పుడు ఇవ్వడానికి కారణాలేంటని ప్రశ్నించారు.. ఇప్పటి వరకు అనేక లేఖలను రాశామనివాటికి రిప్లైలు ఇవ్వలేదన్నారు. గట్స్ లేవా అంటూ రంగనాథ్ పై ఫైర్ అయ్యారు. అసలు పర్మిషన్ల వెనుక జరిగిన మాయాజాలం ఏంటని అన్నారు. వెలుగుమట్ల బాధితుల విషయంలో 17న ఫ్యాక్ట్ ఫైండింగ్ కమిటీ వేస్తామన్నారు. వారందరికీ మేలు జరిగే వరకు మా పోరాటం కొనసాగుతుంది.

## భారత్‌ను, ప్రజాస్వామ్యాన్ని కించపరుస్తున్న రాహుల్

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ భారతదేశాన్ని, దాని ప్రజాస్వామ్యాన్ని కించపరిచేలా వ్యవహరిస్తున్నారని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ఆరోపించారు. ఇటీవలె దిల్లీలో జరిగిన ఏఐ ఇంపాక్ట్ సదస్సు వద్ద కాంగ్రెస్ యువజన విభాగం నేతలు చొక్కాలు లేకుండా నిరసనకు దిగిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. అది వ్యక్తిగత రాజకీయాలు చేసుకునే ప్రదేశం కాదని హితవు పలికారు. విపక్షాలకు నిరసన తెలిపే హక్కు తప్పకుండా ఉంటుందని, కానీ ఏఐ సదస్సులాంటి చోట నిరసన తెలపడం సరికాదన్నారు. బీజేపీ, ప్రధానమంత్రి నరేంద్రమోదీలను వ్యతిరేకించే క్రమంలో, చివరకు భారతదేశాన్ని కూడా వ్యతిరేకించడాన్ని రాహుల్ గాంధీ మొదలుపెట్టారని అమిత్‌షా విమర్శించారు.

ఆదివారం అసోంలోని గువహటిలో జరిగిన బహిరంగ సభ వేదికగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు."భారతదేశాన్ని ఏఐ విభాగంలో బలోపేతం చేసే లక్ష్యంతో ఏఐ ఇంపాక్ట్ సదస్సును దిల్లీలో నిర్వహించాం. కానీ కాంగ్రెస్ నేతలు అక్కడికి వెళ్లిపోయి, అర్ధనగ్నంగా నిరసన తెలిపారు. వాళ్లలాగే మేం కూడా రాజకీయాల్లో ఉన్నాం. గతంలో ప్రతిపక్షంగా పనిచేసిన అనుభవం సైతం మాకుంది. కానీ ఇలాంటి నిరసన కార్యక్రమాలను మేం నిర్వహించలేదు. ఏఐ సదస్సు అనేది వ్యక్తిగత రాజకీయాలు చేసుకునే ప్రదేశం కాదు. యావత్ ప్రపంచం భారతదేశ ఏఐ టెక్నాలజీని, ఆవిష్కరణలను చూడటానికి, పెట్టుబడులు పెట్టడానికి ఆ సదస్సుకు వచ్చింది. దేశానికి ముఖ్యమైన ఆ సదస్సు దగ్గర కాంగ్రెస్ యువజన విభాగం నేతలు అర్ధనగ్నంగా నిరసన తెలిపినందుకు రాహుల్ గాంధీ క్షమాపణ చెప్పకపోగా, ఆ నిరసనలో పాల్గొన్నవాళ్లను ధైర్యవంతులని పొగిడారు. దేశాన్ని అప్రతిష్టపాలు చేసేందుకే కాంగ్రెస్ ఆ నిరసన కార్యక్రమాన్ని నిర్వహించింది.ఏ బాధ్యతాయుత రాజకీయ పార్టీ కూడా అలా వ్యవహరించదని నేను భావిస్తున్నాను" అని అమిత్‌షా పేర్కొన్నారు.నిజంగా సత్తాయే ఉంటే నేరుగా ప్రజాక్షేత్రంలో బీజేపీని ఢీకొనాలని కాంగ్రెస్ పార్టీకి అమిత్‌షా సవాల్ విసిరారు. ఏఐ సదస్సు లాంటి అంతర్జాతీయ స్థాయి కార్యక్రమాల వద్ద నిరసనలకు దిగుతూ భారతీయ యువతకు అవకాశాలను కాంగ్రెస్ తగ్గిస్తోందన్నారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967